# నేటిధాత్రి

నిష్పక్షపాత వార్తల నిజదర్పణం

వసంతాల అక్షరోద్యమం

20 YEARS ANNIVERSARY

TELUGU DAILY








ఆదివారం 4-08-2024 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 20 సంచిక : 106 రూ॥ 6.00




# హద్దులు దాటుతున్న మాటలు!




చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888


## ప్రజా క్షేత్రం వేరు..చట్ట సభ వేరు!

- ఆరోపణలు రాజకీయ ఆధిపత్యానికి నిదర్శనం.
- పాలక పక్షాన్ని నిలదీయడం ప్రతిపక్షాల హక్కు.
- ప్రతిపక్షాన్ని నిందించడం పాలక పక్షం పై ఎత్తు.
- వ్యూహాలు రచించడం అవసరం.
- వ్యక్తిగత విమర్శలు అనర్థదాయకం.
- భవిష్యత్తు తరాలకు ఇబ్బంది కరం.
- ఉమ్మడి రాష్ట్రంలో ఎప్పుడూ ఏ నాయకుడు కట్టు దాటలేదు.
- స్పీకర్‌ను అమ్మా! అంటేనే తప్పు పట్టారు.
- సవాళ్లు, ప్రతి సవాళ్లు సహజం.
- గతంలో ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి నోరు జారారు.
- జానారెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు.
- కేసిఆర్ సభకు క్షమాపణ చెప్పారు.
- కొత్త సభ్యుడికి అవగాహన లేక నోరు జారాడని చెప్పారు.
- భవిష్యత్తులో ఎవరూ నోరు జారొద్దని సూచనలు చేశారు.
- తాజాగా దానం నాగేందర్ అసహనానికి లోనయ్యారు.
- బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై విరుచుకుపడ్డారు.
- దానం వ్యాఖ్యలను సిఎం తప్పు పట్టలేదు.
- బీఆర్ఎస్ ఎమ్మెల్యేల సభ్యత్వం రద్దు చేస్తామని హెచ్చరించారు.
- అక్బరుద్దీన్ అభ్యంతరం వ్యక్తం చేశారు.
- దానం వ్యాఖ్యలను స్పీకర్ రికార్డులనుంచి తొలగించారు.
- తెలంగాణ రాజకీయాలు ఆరోగ్య కరంగా వున్నాయి.
- కలుషితం చేసి చరిత్ర హీనులు కావొద్దు.
- ప్రతిపక్షాలు అతి చేయొద్దు.-పాలక పక్షం తొందరపడొద్దు.
- ప్రజల ముందు రెండు పార్టీలు చులకన కావొద్దు.

**హైదరాబాద్,నేటిధాత్రి:** తెలంగాణ అసెంబ్లీలో మాటలు హద్దులు దాటుతున్నాయి. ఎమ్మెల్యేలు కట్టు దాటి మాట్లాడుతున్నారు. తెలంగాణకే తల వంపులు తెచ్చిపెడుతున్నారు. తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలను కించపర్చుతున్నారు. తమ అవగాహనా లోపాన్ని తెలంగాణ మీద రుద్దుతున్నారు. వారి అసహనాన్ని తెలియజేసే క్రమంలో బూతుల పంచాంగం వల్లెవేస్తూ, అదే తెలంగాణలో సహజం అంటూ సమర్ధించుకుంటున్నారు. అలాంటి ఘటన తెలంగాణ అసెంబ్లీలో చోటు చేసుకున్నది. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం ఆవేశంతో ఊగిపోయారు. సహనం కోల్పోయారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యేల మీద విరుచుకుపడ్డారు. తనను తాను మర్చిపోయి బిఆర్ఎస్ ఎమ్మెల్యేలను నోటికొచ్చినట్టు తిట్లదండకం అందుకున్నారు. ఇలాంటి సన్నివేషంలో తెలంగాణ ఏర్పాటైన తర్వాతే కాదు, అంతకుముందు ఉమ్మడి రాష్ట్రంలో ఎప్పుడూ వినలేదు. ఎవరూ అలాంటి బూతుల పంచాంగం చదవలేదు. ఏపి అసెంబ్లీ సమావేశాలలో జరుగుతున్న తీరును తెచ్చి తెలంగాణలో వున్న ఆహ్లాదకరమైన, ఆరోగ్యకరమైన రాజకీయాలను కలుషితం చేయాలనుకుంటున్నారా? అన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. తెలుగు భాషలో తెలంగాణ యాస చాల గొప్పది. తెలంగాణ యాసలో ఎక్కడా బూతు పదాలకు తావులేదు. వ్యవహారిక బాషలోకూడా తప్పులకు చోటు లేదు. సంస్కృతాన్ని మించిన అందమైన యాస తెలంగాణలో వుంది. అలాంటి యాసలో తెలంగాణ ప్రాంతంలో వ్యవహారిక నామంతో తిట్టులను ఆనవాయితీ అంటూ చట్ట సభలు ఎంపికైన వ్యక్తులు మాట్లాడడం ప్రాంతాన్ని కించపర్చడమే. కుటుంబ వ్యవస్దను నిందించడమే అవుతుంది. ఒకప్పుడు సినిమాల్లో తెలంగాణ యాసను విలన్ల నోటి నుంచి వల్లిస్తేనే తెలంగాణ సమాజం అంగీకరించలేదు. సిని పరిశ్రమ మీద యుద్ధం ప్రకటించినంత పనిచేసింది. తెలంగాణ వచ్చిన తర్వాత తెలంగాణ యాసను సినీ రంగం కూడా నెత్తిన పెట్టుకొని పూజిస్తున్న దశలో ఎమ్మెల్యే దానం నాగేందర్ నిండు అసెంబ్లీలో చేసిన వ్యాఖ్యలను సభ్య సమాజం ఖండిస్తోంది. దానం నాగేందర్ మాట్లాడిన మాటలు తెలంగాణకే అవమాన కరం. పైగా బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు రెచ్చగొట్టడం వల్లనే తాన అదుపు తప్పి మాట్లాడినట్లు దానం సమర్ధించుకోవడం సరైంది కాదు. తల్లిదండ్రులను గౌరవించడం మన సంప్రదాయం. వారిని అగౌరపర్చేవిధంగా వ్యాఖ్యలు

## చట్ట సభ పవిత్రమైనది.

చేయడం ఎవరూ సహించలేనిది. సహజంగా సమాజంలో కోపం వచ్చినప్పుడు మాట్లాడే మాటలకు, పవిత్రమైన చట్ట సభల్లో వ్యాఖ్యలకు చాలా తేడా వుంటుంది. చట్ట సభ సభ్యులు ఎంత బాధ్యతతో వ్యవహరించాల్సిన అవసరం వుంటుంది. ఒక వ్యక్తికి కోపమొచ్చిన ప్రతీసారి అమ్మను జోడిస్తూ మాట్లాడడాన్ని ఎవరూ స్వాగతించరు. సమాజంలోనే ఎవరైనా అలాంటి వ్యాఖ్యలు చేస్తేనే పెద్ద వివాదమౌతుంది. అలాంటిది శాసన సభ్యుడు దానం నాగేందర్ మాట్లాడాడం సమర్ధనీయం కాదు. పైగా దానం నాగేందర్ తెలంగాణలో అలా మాట్లాడడం ఆనవాయితీ అనడం ఆయన తన తప్పును సమర్ధించుకోవడమే అవుతుంది. మన సంస్కృతీ సంప్రదాయాలను ప్రతిబించేదే మన భాష. అలాంటి బాషలో బూతులు జత చేసి, అవే మన సంస్కృతి అని చెప్పుకోడం సరైంది కాదు.

సరిగ్గా పదేళ్ల క్రితం బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జరుగుతున్న తొలి బడ్జెట్ సమావేశాల్లో కొత్తగా అసెంబ్లీలో అడుగుపెట్టి, మంత్రి కూడా అయిన సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి సమాధానం చెబుతున్న సందర్భంలో అప్పటి కాంగ్రెస్ ఎమ్మెల్యేలు సభ నుంచి వాకౌట్ చేశారు. అప్పటి ప్రదాన ప్రతిపక్ష నాయకుడు జానారెడ్డి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలతో కలిసి వెళ్తున్న క్రమంలో సమాధానం కూడా వినే ఓపిక కూడా వాళ్లకు లేదు. అంటూ ఓ పదం వాడారు. అయితే అప్పుడు మైక్ ఆన్‌లో లేదు. రికార్డుల్లోకి కూడా వెళ్లలేదు. ఆ మాట విన్న జానారెడ్డి వాకౌట్ అనంతరం సభలోకి వచ్చిన వెంటనే ఈ విషయం సభ దృష్టికి తీసుకెళ్లారు. ఒక బాధ్యత కల్గిన మంత్రి నీ అవ్వ..అనడం ఏమిటని ప్రశ్నించారు. ఇది సభ్య సమాజానికి సిగ్గు చేటన్నారు. అసెంబ్లీలో ఇలాంటి వ్యాఖ్యలు చేయడం తప్పని జానారెడ్డి నిరసించారు. వెంటనే అప్పటి ముఖ్యమంత్రి కేసిఆర్ లేచి జగదీశ్‌రెడ్డి తరుపున సారీ చెప్పారు. సభ్యుడు తొలిసారి ఎన్నికై సభకు వచ్చారు. తెలిసి జరిగిన తప్పిదం కాదు. ఏది ఏమైనా జగదీశ్‌రెడ్డి అలాంటి వ్యాఖ్య చేయడం తప్పని భేషరుతుగా క్షమాపణ చెబుతున్నామని కేసిఆర్ ప్రకటించారు. తర్వాత కొత్త సభ్యులతోపాటు, అందరు ఎమ్మెల్యేలకు సభలో ఎలా మాట్లాడాలి? రూల్స్ మీద అవగాహన కల్పిందుకు క్లాసులు తీసుకోవాలని నిర్ణయం ప్రకటించారు. జగదీష్‌రెడ్డి చేత కూడా క్షమాపణ చెప్పారు. ఆ తర్వాత ఏనాడు తెలంగాణ అసెంబ్లీలో ఎవరూ ఎలాంటి తప్పుడు వ్యాఖ్య చేయలేదు. నోరు అదుపు తప్పలేదు. సభలో కోప తాపాలకు తావివ్వలేదు. కాని దానం నాగేందర్ వ్యవహార శైలిని ఎంఐఎం. సభా పక్ష నేత తీవ్రంగా వ్యతిరేకించారు. సీనియర్ సభ్యుడు దానం నాగేందర్ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం క్షమించరానిదని కూడా అన్నారు.

ఉమ్మడి రాష్ట్రంలో తొమ్మిదేళ్ల ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు లాంటి వారు కూడా తప్పు చేసిన వారిని ఎవరినీ వదిలిపెట్టే ప్రసక్తి లేదనే వారు..కాని ఏనాడు ఆయన కూడా అదుపు తప్పి మాట్లాడింది లేదు. కాకపోతే తెలంగాణ విడిపోయిన తర్వాత ఏపి రాజకీయాల్లో ఇలాంటి బాషకు చోటు పెరిగింది. అక్కడ విచ్చలవిడిగా అసెంబ్లీలో ఇలాంటి పదాలు వాడుతూ వస్తున్నారు. అందుకు తెలుగుదేశం పార్టీయే బీజం వేసిందని చెప్పాలి. విజయవాడ ఎమ్మెల్యే బోండా ఉమ, అప్పటి ప్రతిపక్ష వైసిసి గుడివాడ ఎమ్మెల్యే నానిని అసెంబ్లీలో తీవ్ర పదజాలంతో దూషించాడు. అసెంబ్లీలో ఉపయోగించని పదాలను

## సద్విమర్శలు సాహేతుకం.

వాడాడు. ఏకంగా అసెంబ్లీలోనే పాతిపెడతాను..నా కొడకా! అంటూ హెచ్చరించారు. అది అసెంబ్లీలో పెద్ద దుమారం రేపింది. తెలుగు రాష్ట్రాలలో సంచలనం రేపింది. ఆ తర్వాత అక్కడ కూడా అలాంటి సన్నివేషాలు కనిపించలేదు. తర్వాత వైసిపి 2019లో అధికారంలోకి వచ్చిన తర్వాత బైట క్షేత్ర స్థాయిలో తెలుగుదేశం నాయకులను విపరీతంగా తిట్టేవారు. కాని అసెంబ్లీలో మాత్రం అలాంటి పదాలు ఎవరూ వాడలేదు. కాని తెలంగాణ అసెంబ్లీలో ఎన్నడూ లేని విధంగా దానం నాగేందర్ వ్యాఖ్యానించడాన్ని అందరూ తప్పు పడుతున్నారు. గతంలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలో వున్నప్పుడు అప్పటి నాయకులు కొంత కట్టు దాటారు. 2004 ఎన్నికల తర్వాత అప్పటి ఆర్ధిక మంత్రిగా, శాసనసభ వ్యవహారా శాఖను నిర్వహించిన మాజీ ముఖ్యమంత్రి రోశయ్య ఒక దశలో సహనం కోల్పోయారు. చంద్రబాబు చేయి తీసేస్తానంటూ అదుపు తప్పి మాట్లాడారు. అయితే తాను కోపంతో కాకుండా కావాలనే సరదాగానే అన్నాననంటూ సమర్ధించుకున్నారు. పదే పదే చంద్రబాబు వేలు చూపిస్తూ తనను బెదిరిస్తున్నారని అందుకే చేయి తీసేస్తాను అన్నట్లు చెప్పారు. అయితే అది కూడా తప్పని ఆయన తర్వాత అప్పాలజీ చెప్పారు. ఇక 2009 ఎన్నికల ముందు ఫిబ్రవరిలో జరిగిన ఆఖరు అసెంబ్లీ సమావేశాల్లో చంద్రబాబునుద్దేశించి వైఎస్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారాన్ని రేపాయి. వైఎస్ రాజకీయ జీవితంలో ఆ మాటలు మచ్చగా మిగిలిపోయాయి. సభలో సహనం కోల్పోయిన వైఎస్. రాజశేఖరరెడ్డి ఒక దశలో చంద్రబాబునుద్దేశించి, తన తల్లి కడుపున ఎందుకు పుట్టానా? అని ఏడ్చే రోజు తీసుకొస్తానంటూ హెచ్చరించారు. అది అప్పట్లో రాజకీయంగా పెద్ద దుమారం రేపింది. వైఎస్. రాజశేఖరెరెడ్డి వ్యాఖ్యలను పార్టీలకు అతీతంగా ఖండించారు. ప్రజా సంఘాలు కూడా తప్పని చెప్పాయి. ముఖ్యమంత్రి స్థానంలో వున్న వాళ్లు అలా సహనం కోల్పోవడం వల్ల ప్రజాస్వామ్యం పరిహాసమైతుందన్నారు. ఆ మాటల ప్రభావం 2009 ఎన్నికల్లో చూపిందని చాల మంది అనేవారు. ఎందుకంటే 2004 ఎన్నికల్లో 45 సీట్లు వున్న తెలుగుదేశం పార్టీ 2009 ఎన్నికల్లో 99 సీట్లు పొంది బలమైన ప్రతిపక్షంగా అవతరించింది. పవిత్రమైన అసెంబ్లీలో నాయకులు చేసే వ్యాఖ్యలు కూడా ప్రజలను ఎంతో ప్రభావితం చేస్తాయి. అందువల్ల నాయకులు నోటిని అదుపులో పెట్టుకొని మాట్లాడడం ఎంతో అవసరం. పార్టీలకు గౌరవం.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

నిష్పక్షపాత వార్తల నిజరూపం
20 YEARS ANNIVERSARY
నేటిధాత్రి ®
వసంతాల అక్షరోద్యమం
TELUGU DAILY




Sunday 4-8-2024 Pages :12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES Vol: 20 Issue: 106 Rs 6.00



Chief Editor
Katta Raghavendra Rao
9063524196, 9908658888






# Chandrababu Is Like Light Ray For Andhra Pradesh

## As a friend he is like Karna and like Krishana in breach of friendship

- He can play any role
- For the sake of people he can do anything
- He never care anybody
- He has the capacity to move with those who oppose him
- He can make them to follow him
- Every time win he can raise the strength of alliance group
- If differences arise he can pull down the strength gained
- He is as strong as Vali in politics
- He can turn the strength of other parties towards him
- With his strategy he can give life to other parties
- He can share his political strength to others
- He created number of leaders under his leadership
- He brought total changes in education system
- He facilitated to raise the financial base of Telugu people
- Lakhs of Telugu people became famous business personalities in foreign countries
- They are now able to command IT sector
- Chandrababu remain in the hearts of crores of Telugu people
- With the construction of Amaravathi he is creating new history
- He gained the reputation that will be remembered even by future generation
- He is expert in planning Padmavyuhams

**Hyderabad, Netidhatri :**

The leadership strength of AP Chief Minister Chandrababu Naidu is really great. Politically he always like a wave when ever fallen automatically rises to normal level within a short period. This shows his ability to sustain the up and downs and leadership retaining capability. Not only during NTR period but also under his leadership he made the party very strong. Especially when faced defeat he successfully made the foundations of the party much more strong. He always stood in support of party cadre and whenever they have faced problems he helped them to come out such plights. He always treated party cadre as his family members. He never got fear when party was facing trouble. At the same time when party won the elections he never thought about defeat. He treated win and loss both in same manner. He remained an example of political warrior and always stood in support of Telugu people as well as for his cadre. Even when party faced defeat he remained with the people. Festivals, feasts...in all such occasions he shared the joy with the people. Really speaking no other party in the country ever faced such up and downs like Telugudesam. Under the strong leadership of Chandrababu, party sustained all types of hazards and remain in the hearts of the people. In friendship Chandrababu acts like Karna and in case of breaching of friendship he acts like Krishna. These two characters gave him the recognition as statesman. Always he stood in the side of Dharma. This is the main reason for Telugu people extend their support to him.

### He took strong decision in 1984

If Chandrababu had not taken a strong step in the year 1984, otherwise today we may be remember TDP as once survived party. So it is reliable to say that without Chandrababu TDP is not there. Really speaking When NTR launched TDP in the year 1982 Chandrababu was in Congress and continued as minister. In 1983 elections TDP won with thumping majority and came to power. Then Chandrababu resigned for Congress and joined Telugudesam. From then onwards he continue to protect the party and with his statesmanship and uphold it at every time whenever it faced up and downs. Six months after becoming Chief Minister NTR went to America for this heart surgery. Then Nadendla Bhaskar Rao revolted and formed the government and continued for one month as Chief Minister. At that time Chadrababu entered into the field and played a key role in protecting the MLAs who were under his control. Chandrababu had shown his ability as strategist in foiling the attempt of Nadendla Bhaskar Rao. After arriving from America, NTR had continued as Chief Minister. This is the best example for the excellent political planning of Chandrababu Naidu. Then NTR expressed his willing to go for re-elections in the state. He didn't want to continue as Chief Minister that achieved with political play. Chandrababu supported NTR's idea and in 1984 they went into polls. In these elections TDP again got sufficient majority and ruled the state. In 1989 elections party faced defeat and sat in opposition. At that time Chandrababu with his political ability had made the party very strong which facilitated the party to revive its power in next elections.

### Key role of Chandrababu in 1994

In 1994 elections with the political strategy implemented by Chandrababu made TDP to won the elections. Again NTR became Chief Minister. In the course of time Lakshmi Parvathi who got married NTR as his second wife, began to play politics and behaving like shadow Chief Minister. Gradually she tried to take the party into her grip. At that time as convenor of party, Chandrababu entered and played his own style of politics and he took the total control of the party with Viceroy Hotel episode. From then onwards he became defacto leader of the party and continued as Chief Minister. If Chandrababu kept in silence in 1995, today we get remember that TDP as once survived one. After became as Chief Minister, Chandrababu also played a key role in National Politics. At one stage he became Convenor of NDA and moved his pawns to keep NDA government in power under the leadership of Atal Bihari Vajpayee. Since then without bothering the win and loss he continued to work for the party and always concentrated on protecting the party cadre. This is the main reason even after the bifurcation of the state; people strongly wanted him as Chief Minister for the newly formed Andhra Pradesh.

### Record majority in 2024

Chandrababu proved himself as self styled politician who fought for the welfare of the people of Andhra Pradesh. He proved himself as a leader can able to take any step in favour of people. For this purpose he never hesitates to oppose any leader how much he may strong. When Chandrababu was Chief Minister of United Andhra Pradesh, present Prime Minister Narendramodi was Chief Minister of Gujarat. During his tenure, Godra clashes took place which rocked the country. All the parties used to make allegations against Narendra Modi for not able to control them. At that time Chandrababu made an announcement that if Modi comes to Hyderabad, he will be getting arrested. This statement created flutter in Indian politics at that time. Now he stands in favour of BJP Government in the centre as one of the member party of NDA. In 2014 elections TDP won the Assembly elections under the leadership of Chandrababu. During that tenure he strongly opposed Central Government which was under the leadership of Narendra Modi for not fulfilling its promises given. Then he came out of NDA alliance and fought in 2019 elections ultimately lost the election. Again in 2024 he made alliance with BJP and came to power. Now his party remain pillar for NDA government at centre. Imme diately after coming to power he began his efforts to revive Amaravathi. Now he deter mined to finish the works of Amaravathi as early as pos sible. Those who distanced Chandrababu once now have been waiting for him. During 1983, 1985, 1999, 2014 and 2024 Chandrababu gave support to BJP and caused for mutual benefit. For the sake of people once Chandrababu opposed left parties and sometimes favoured them. Finally we can say that what ever politics played by Chan drababu, they mainly conc entrated for the sake people. This is the style of his politics.

Scan QR to hear and read this news in our Netidhatri

నిష్పక్షపాతమైన వార్తల సమాహారం
నేటిధాత్రి ®
20 YEARS ANNIVERSARY
వసంతాల అక్షరోద్యమం
TELUGU DAILY

నేటిధాత్రి TELUGU DAILY
రిపోర్టర్లు కావలెను
గత"20 సంవత్సరముల"నుండి అత్యంత ప్రజాధరణ పొందుతున్న "నేటిధాత్రి" దినపత్రికలో పనిచేయుటకు
"ఆంధ్రప్రదేశ్ "లోని అన్ని జిల్లాలకు
"స్టాఫ్ రిపోర్టర్లు"మరియు"మండల రిపోర్టర్లు" కావలెను
ఆసక్తి కలిగిన వారు సంప్రదించవలసిన నెంబర్లు 9908658888 8297779999

ఆదివారం 4-08-2024 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 20 సంచిక : 106 రూ॥ 6.00



## అమెరికా పర్యటనకు సీఎం రేవంత్

- మంత్రి శ్రీధర్ బాబుతో పాటు అధికారుల బృందం
- పదిరోజుల పాటు పలు దిగ్గజ కంపెనీలతో చర్చలు

12 లో



## రాహుల్.. అశోక్‌నగర్ రా

మీ హామీని ఎలా నిలబెట్టుకుంటారో యువతకు చెప్పండి: కేటీఆర్

12 లో

# పేదల సంక్షేమం లక్ష్యంగా కాంగ్రెస్ పాలన

ఈ నెల చివరి వరకు 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను యుద్ధ ప్రాతిపదికన ప్రతి గ్రామానికి ఇస్తాం



- రైతులను రాజులను చేయాలన్నదే సంకల్పం
- రుణమాఫీ, రైతుభరోసాతో వారికి అండగా నిలిచాం
- కాంగ్రెస్ పాలనను చూసి తట్టుకోలేక పోతున్న బీఆర్ఎస్
- కాళేశ్వరం కుంగినా కించిత్ పశ్చాత్తాపం లేని నేతలు
- భూపాలపల్లి జిల్లాలో ఎకరాకు కూడా నీరివ్వని నేతలు
- భూపాలపల్లి జిల్లాలో ఇండస్ట్రియల్ పార్క్‌కు మంత్రుల శంకుస్థాపన

**జయశంకర్ భూపాలపల్లి,నేటిధాత్రి:**
పేదోడి ఆలోచనకు అనుగుణంగా గాంధీనగర్ ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు చేస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ప్రజల దీవెనలతో రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని చెప్పారు. అభివృద్ధి, సంక్షేమం తమ ప్రభుత్వానికి రెండు రెండు కళ్లు, జోడెడ్ల లాగా సాగుతున్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పిన మాట ప్రకారం రైతు రుణమాఫీ, రైతు భరోసా, పంటకు ఇన్స్‌రెన్సు, విత్తనాలకు సబ్సిడీ ఇస్తూ రైతులను రాజులుగా చేస్తున్నామని వెల్లడించారు. శనివారం నాడు భూపాలపల్లి జిల్లాలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శ్రీధర్‌బాబు, సీతక్క పర్యటించారు. గాంధీనగర్ ఇండస్ట్రియల్ పార్క్‌కు శంకుస్థాపన చేశారు. వనమహోత్సవం కార్యక్రమంలో మంత్రులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మీడియాతో మాట్లాడుతూ.. ఎమ్మెల్యేలు కోరిన విధంగా భూములు సాగు చేసుకుంటున్న వారికి పట్టాలు ఇస్తామని తెలిపారు. ఈ నెల చివరి వరకు 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను యుద్ధ ప్రాతిపదికన ప్రతి గ్రామానికి ఇస్తామని ఉద్ఘాటించారు. కేసీఆర్ ప్రభుత్వంలో డబుల్ బెడ్ రూమ్

12 లో

# 3 నెలల్లోగా ఎల్ఆర్ఎస్ ప్రక్రియ పూర్తి



- నిబంధనలకు లోబడి దరఖాస్తుల క్రమబద్ధీకరణ
- నాలుగేళ్లేగా దరఖాస్తుదారులు ఎదురుచూపులు
- కలెక్టర్లను ఆదేశించిన రెవెన్యూమంత్రి పొంగులేటి

**జయశంకర్ భూపాలపల్లి,నేటిధాత్రి:**
తెలంగాణ రాష్ట్రంలో నాలుగేళ్లుగా పెండింగ్‌లో ఉన్న లే అవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ (ఎల్ఆర్ఎస్) ప్రక్రియను 3 నెలల్లో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్లను రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆదేశించారు.

12 లో



## నివేదిక సిద్ధం చేయండి

అమెరికా వెళ్లొచ్చేలోగా.. బీఆర్ఎస్ ఆఫీసు కూల్చేయండి.. అధికారులకు మంత్రి కోమటిరెడ్డి హుకుం

**నల్లగొండ జిల్లా,నేటిధాత్రి:**
నల్లగొండ జిల్లా కేంద్రంలో అనుమతి లేకుండా నిర్మించిన బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని వెంటనే కూల్చేయాలని

12 లో

## అడుగంటుతున్న ప్రాజెక్టులు



- మిడ్ మానేరు నుంచి నీటిని పంపింగ్ చేయండి
- మంత్రి ఉత్తమ్‌కుమార్‌కు హరీష్ రావు లేఖ

**హైదరాబాద్,నేటిధాత్రి:**
సిద్దిపేట జిల్లాలోని ప్రాజెక్టులు అడుగంటిపోతున్నాయని, జలాశయాల్లో నీళ్లు లేక, వర్షాలు రాక రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని హరీశ్‌రావు అన్నారు. పంటలు వేయాలా? వద్దా అనే అయోమయంలో రైతులు ఉన్నారని చెప్పారు. మిడ్‌మానేరు నుంచి నీటిని పంపింగ్ చేసేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలంటూ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి లేఖ రాశారు. గతేడాది ఆగస్టులో ఆయా జలాశయాల్లో నీరు నిల్వ

6 లో

## అసెంబ్లీలో బీఆర్ఎస్ గొంతు నొక్కారు



- చర్చలకు అవకాశం లేకుండా చేశారు
- కేసీఆర్‌ను తిట్టేందుకు సభను నడిపారు
- మాజీమంత్రి వేముల ప్రశాంతరెడ్డి విమర్శలు

**హైదరాబాద్,నేటిధాత్రి:**
అసెంబ్లీలో బీఆర్ఎస్ గొంతు నొక్కారని మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. కేసీఆర్‌ను తిట్టుడు.. గత ప్రభుత్వంపై ఆరోపణలతోనే సభ నడిచిందని అన్నారు. అసెంబ్లీని కౌరవ సభలా నడిపించారని వేముల ప్రశాంత్ రెడ్డి మండిపడ్డారు. కళ్లున్న కబోధి రేవంత్

6 లో

## ఉద్యమాన్ని దెబ్బతీసే కుట్రలు జరిగాయి

మాజీ సీజేఐ ఎన్వీ రమణతో మందకృష్ణ మాదిగ భేటీ



- ఎస్సీ వర్గీకరణ కేసును సుప్రీంకోర్టులో అనుమతించినందుకు మాజీ సీజేఐను కలిసి కృతజ్ఞతలు తెలిపిన మందకృష్ణ మాదిగ
- ఎస్సీ వర్గీకరణ కోసం ఉద్యమించిన మంద కృష్ణ మాదిగ బృందాన్ని అభినందించిన మాజీ సీజేఐ ఎన్వీ రమణ

**న్యూఢిల్లీ,నేటిధాత్రి:**
మాజీ సీజేఐ ఎన్వీ రమణతో ఎమ్మార్పీఎస్ చీఫ్ మందకృష్ణ మాదిగ శనివారం భేటీ అయ్యారు. ఎన్వీ రమణ సీజేఐగా ఉన్నప్పుడు సుప్రీంలో ఎస్సీ వర్గీకరణ కేసు విచారణ జరిగింది.

12 లో



## సహాయం చేయండి..

బండి సంజయ్‌కు తెలుగు యాత్రికుల మెసేజ్

**న్యూఢిల్లీ,నేటిధాత్రి:**
ఉత్తరాఖండ్‌లో భారీ వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నారు. కేదార్‌నాథ్ ప్రాంతంలో అయితే కుండపోతగా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో కేదార్‌నాథ్‌కు వెళ్లిన అనేక మంది యాత్రికులు వర్షాలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్న పరిస్థితి. అలాగే పలువురు తెలుగు యాత్రికులు కూడా కేదార్‌నాథ్ వద్ద వరదల్లో చిక్కుకున్నట్లు తెలుస్తోంది. క్లౌడ్ బరస్ట్, భారీ వర్షాల కారణంగా నడక మార్గం దెబ్బతిన్నది. గౌరీకుండ్ –

12 లో



## అసెంబ్లీలో కావాలనే రెచ్చగొట్టారు

ఎమ్మెల్యే దానం నాగేందర్ వెల్లడి

**హైదరాబాద్,నేటిధాత్రి:**
అసెంబ్లీలో తనను కావాలని భారాస ఎమ్మెల్యేలు టార్గెట్ చేశారని.. ఖైరతాబాద్

6 లో




8 లో

## ఒకే రోజు ఏకంగా 300 డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్

అనుమానంతో ఏసిబి దాడులు

## తిట్టడం తప్ప రేవంత్ ఏం చేశారు

రేవంత్ రెడ్డి నేర్చుకోవాల్సిన అంశాలు చాలా ఉన్నాయి : వెంకటరమణరెడ్డి



**హైదరాబాద్,నేటిధాత్రి:**
బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని తిట్టడం తప్ప ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఏం చేస్తారో చెప్పటం లేదని బీజేపీ ఎమ్మెల్యే వెంకటరమణరెడ్డి విమర్శించారు. రేవంత్ రెడ్డి నేర్చుకోవాల్సిన అంశాలు చాలా ఉన్నాయని అన్నారు. బ్లాక్ టికెట్లు అమ్మే వారు కూడా మంచిగా మాట్లాడుతారని.. శాసనసభలో ఎమ్మెల్యేలు అసభ్యంగా మాట్లాడటం బాధాకరమని అన్నారు. తమ ప్రభుత్వంపై చాలా అప్పులున్నాయని ముఖ్యమంత్రి, మంత్రులు అన్నారని.. లక్షన్నర కోట్లతో మూసీని ఎలా ప్రక్షాళన చేస్తారని ప్రశ్నించారు. మంత్రుల పేషీలో 20మందిని ఎందుకు నియమించు కుంటున్నారని నిలదీశారు. అసెంబ్లీలో సీఎం, మంత్రులు ఎవరికి తోచినట్లు వారు మాట్లాడు తుంటే ప్రధాన అంశాలపై స్పష్టత వస్తుందని అడిగారు. రిటైర్మెంట్ అయిన ప్రధాన

12 లో

## తెలంగాణలో 8 మంది ఐఏఎస్‌ల బదిలీ

**హైదరాబాద్,నేటిధాత్రి:**
తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పట్నుంచి చిన్నస్థాయి అధికారుల నుంచి ఉన్నతాధికారులు వరకూ

12 లో

నేటిధాత్రి
# జిల్లాల అనుబంధం
04-08-2024 ఆదివారం

## ఎస్సీ కార్పొరేషన్ ఈడీని కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**తంగళ్ళపల్లి నేటిధాత్రి :**
తంగళ్ళపల్లి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు నూతనంగానియమింపబడిన ఎస్సీ కార్పొరేషన్ ఈడీగా బాధ్యతలు స్వీకరించిన స్వప్న ను మర్యాదపూర్వకలు కలిసి ఆమెను శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ముందాటి తిరుపతి యాదవ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎగుర్ల.ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం



**తంగళ్ళపల్లి, నేటిధాత్రి :** తంగళ్ళపల్లి మండలం గోపాలరావుపల్లి గ్రామంలో మహనేత మందకృష్ణ మాదిగకు పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి బొల్లారం చంద్రమౌళి ఆధ్వర్యంలో పాలభిషేకం చేయడం జరిగింది సందర్భంగా వారు మాట్లాడుతూ సుప్రీంకోర్టులో ఏబిసిడి వర్గీకరణకు అనుకూల తీర్పు ఇవ్వడం హర్షనీయమని విజయం కేవలం మాదిగలకు కాకుండా ఉప కులాలకుమరియు అన్ని సంఘాల మరియు కార్యకర్తల గెలుపు అని ఏ బి సి డి వర్గీకరణతో మాదిగ ఉప కులాలు ముందు తరాలు చాలా లబ్ధి పొందుతాయి అని ఇది చాలా అర్హనీయమని గత 30 సంవత్సరాల మందకృష్ణ మరియు మాదిగ కులాల నేతల పోరాట ఫలితమే విజయమని ఈ సందర్భంగా తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో జిల్లా కో కన్వీనర్ పసుల కమలాకర్ మునిగే దుర్గ ప్రసాద్ నాగరాజు బాబు దేవయ్య మరియు మాదిగ కులాల బంధువులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నం తింటే వాసన..

- శరణ్ ఫాస్ట్ ఫుడ్, చికెన్ బిర్యాని సెంటర్
- ఎనగండ్ల గ్రామానికి చెందిన రైతుల ఆవేదన








**కొల్చారం (మెదక్), నేటిధాత్రి :**
మెదక్ జిల్లా కొల్చారం మండలం రంగంపేటలో మెదక్ - సంగారెడ్డి ప్రధాన రహదారి పక్కన ఉన్న చరణ్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ / చికెన్ బిర్యాని రెస్టారెంట్స్ హోటల్లో రాత్రి అన్నంతో చికెన్ బిర్యాని చేసి తినడానికి వచ్చిన కస్టమర్లకు పెడుతున్న దుస్థితి. సంఘటన శనివారం మధ్యాహ్నం రెస్టారెంట్లో కొల్చారం మండలం ఏనగండ్ల గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు పొలం పనులు ముగించుకొని ఆకలి అయితుందని హోటల్కు వచ్చి తిని పోదామని వచ్చామని ఇద్దరు వ్యక్తులు తెలిపారు. అన్నం తిందాం అంటే అన్నంలో వాసన వస్తుందని వారు అన్నం వాసన వచ్చేసరికి రెస్టారెంట్ యజమానికి డబ్బులు ఇచ్చి అన్నం విడిచిపెట్టి వెళ్ళిపోయారు. ఈ సందర్భంగా ఎనిగండ్ల గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు మాట్లాడుతూ ఇప్పటివరకు పొలం పనులు చేసాము ఆకలి అవుతుందని తిందామని హొటల్ కి వచ్చామని, అన్నం తినబోతే వాసన వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు, ఫుడ్ ఇన్ఫెక్షన్ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని , ఫుడ్ ఇన్ఫెక్షన్ కాకుండా రెస్టారెంట్ యజమానులకు సూచనలు ఇవ్వాలని వారు తెలిపారు. తక్షణమే అధికారులు స్పందించి శరన్ ఫాస్ట్ ఫుడ్, బిర్యాని సెంటర్ పై అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## బాలసుబ్రమణ్యం లెజెండరి అవార్డుకు ఎంపిక



**మొగుళ్లపల్లి, నేటిధాత్రి:**
ఆగస్టు 2- ప్రముఖ సేవా సంస్థ అయినా అభిలాష హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ వారు భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ,స్వాతంత్ర సమరయోధుడు అల్లూరి సీత రామరాజు స్మారక దినాన్ని పురస్కరించుకొని పలు రంగాలలో సేవలంధించిన ప్రతిభ వంతులకు ఈ నెల 10 వ తారీఖున లెజెండరి అవార్డు లు ప్రధానం చేయనున్నారు ఇందులో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం పాత ఇస్సిపేట గ్రామానికి చెందిన ఫోక్ సింగర్ గడ్డం రాజశేఖర్ ని గాన గాంధర్వ ఎస్ పి బాలసుబ్రమణ్యం లెజెండరి అవార్డుకు ఎంపిక చేసినట్టు ఆ సంస్థ వ్యవస్థపాక అధ్యక్షురాలు డాక్టర్ ఎస్ సరోజనమ్మ తెలిపారు. ఈ నెల 10 వ తారీకు రోజున హైదరాబాద్ రవీంద్రభారతి లో ప్రముఖులు విశిష్ఠ అతిధుల చేతుల మీదుగా ఈ అవార్డు ను అందుకోనున్నారు ఈ అవార్డు కి ఎంపిక అయినందుకు గ్రామ ప్రజలు రాజశేఖర్ ను అభినందించారు. రాజశేఖర్ మాట్లాడుతూ.. ఈ అవార్డుకి ఎంపిక చేసినందుకు డాక్టర్ ఎస్ సరోజనమ్మ కి కృతజ్ఞతలు తెలిపారు.

## తెలంగాణ అనగానే గుర్తొచ్చేది బోనాల పండుగ

### తవక్కల్ విద్యాసంస్థల అధినేత అబ్దుల్ అజీజ్



**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:**
రామకృష్ణాపూర్ పట్టణంలోని తవక్కల్ పాఠశాలలో శనివారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తవక్కల్ విద్యాసంస్థల అధినేత అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ.... తెలంగాణ అనగానే అందరికీ గుర్తుకు వచ్చేది బోనాల పండుగ అని, ఈ పండుగకు చాలా ప్రాముఖ్యత ఉన్నదని పేర్కొన్నారు. పాఠశాలలో నిర్వహించిన తవక్కల్ బంగారు బోనం ఉత్సవాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. దుర్గా మాత చిత్రపటానికి పూల మాల వేసి పూజలు చేశారు. బోనాల ఉత్సవాలు పల్లెల్లోనే కాకుండా, విదేశాల్లో సైతం వైభవంగా నిర్వహిస్తున్నారన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు రాష్ట్ర చరిత్రను తెలియపరిచేందుకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. అనంతరం విద్యార్థులు చేసిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. సంస్కృతిక కార్యక్రమాలలో ఉపాధ్యాయులు సైతం పాల్గొని విద్యార్థులను ఉత్సాహపరిచారు.
ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రామకృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## తల్లి పాలు బిడ్డకు మేలు



**మానకొండూర్ (కరీంనగర్), నేటిధాత్రి:**
మానకొండూరు మండలం వేగురుపల్లి గ్రామంలో బాలింతలకు అవగాహన కల్పిస్తూ పుట్టిన బిడ్డకు తల్లి పాలు కనీసం గంటలోపు పాలు పట్టిస్తే దివ్య ఔషధంగా పనిచేస్తాయి. బిడ్డ ఎదుగుదలకు దోహద పడతాయి. రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. కొందరికి తల్లుల నుంచి పాలు సరిగా అందక పిల్లలు వ్యాధుల బారిన పడుతున్నారు. ప్రతి పిల్లవాడికి కనీసం ఆరు నెలల నుంచి రెండేళ్ల వరకు పాలు పట్టించాలి. తల్లిపాల ప్రాధాన్యం తెలిపేందుకు ప్రభుత్వం ఆగస్టు 1 నుంచి వారోత్సవాలు నిర్వహిస్తుంది. శుక్రవారం వేగురుపల్లి అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల సందర్భంగా తల్లికి బిడ్డకి మధ్య సత్సంబంధం నెలకొంటుంది. తల్లికి రొమ్ము క్యాన్సర్ నుండి ప్రమాదం తప్పుతుందని బిడ్డ ఎదుగుదల బాగుంటుందని పేర్కొన్నారు .గర్భిణీ స్త్రీలు,బాలింతలకు వారి కుటుంబ సభ్యులకు తప్పకుండా తల్లిపాల ఆవశ్యకత గురించి అంగన్వాడీ టీచర్స్ తెలియజేయాలని సూచించారు . గర్భిణీ స్త్రీ పౌష్టిక ఆహారం తీసుకోవడం ద్వారా భవిష్యత్తులో తల్లిగా మారినప్పుడు ఎలాంటి రక్తహీనత లేకుండా ఆరోగ్యంగా ఉండగలుగుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి -2 టీచర్ ఏం.మంజుల, ఏఎన్ఎం, ఆశ వర్కర్లు, సిఏ, పిల్లతల్లులు, పాల్గొన్నారు.

## నూతన సబ్ ఇన్స్పెక్టర్‌ని కలిసిన కాంగ్రెస్ నాయకులు



**కొత్తగూడ, నేటిధాత్రి :** మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలోని గుంజేడు కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు పెద్దకాసు మల్లేష్ ఆధ్వర్యంలో శనివారంరోజు ఇటీవల బదిలీపై కొత్తగూడకు నూతన ఎస్సైగా కుశకుమార్ రావడంతో ఎస్సైని కలిసి శాలవతో సత్కరించి స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తోలేం అనంతరావు బుర్కా పుష్పలత నరేందర్.మాజీ ఎంపీటీసీ.మాజీ వార్డ్ నెంబర్ సిరబోయిన కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీలు



**తతంగళ్ళపల్లి నేటిధాత్రి :**
తంగళ్ళపల్లి మండల కేంద్రంలో గల తాడూరు చౌరస్తాలో పోలీసుల ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీ చేయడం జరిగింది తంగళ్ళపల్లి ఎస్సై సుధాకర్ ఆదేశలా మేరకు హెడ్ కానిస్టేబుల్. కే. సుధాకర్ ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీ చేయడం జరిగింది ఈ సందర్భంగా రోడ్లపై ప్రయాణిస్తున్న వాహనాలు తప్పకుండా ఓవర్ లోడు తగ్గించాలని డ్రైవర్ కు తప్పనిసరిగా యూనిఫామ్ ఉండాలని వాహనాల కాగితాలు వాహనాల ఫిట్నెస్ వాహనాలకు సంబంధించిన అన్ని కాగితాలు అందుబాటులో ఉంచుకోవాలని ముఖ్యంగా స్కూలు పిల్లల బస్సులను ఆటోలను ఆపి స్కూలు పిల్లలకు ఎ టువంటి ప్రమాదం జరగకుండా తగిన జాగ్రత్తలు చేపట్టాలని ఈ సందర్భంగా తెలియజేస్తూ రోడ్లపై వెళ్తున్న వాహనాలు ఆపి తనిఖీ చేశారు.

## కుందారం మల్లికార్జున స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

### ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి



**జైపూర్, నేటిధాత్రి:**
మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం కుందారంలోని శ్రీ కొమురవెల్లి మల్లన్న స్వామి ఆలయంలో చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాడి విరివిగా పెరిగి పంటలు సమృద్ధిగా పండి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే కోరుకున్నామని తెలిపారు. అలాగే కుందారంలోని ఆరోగ్య కేంద్రం నూతన భవనాన్ని పరిశీలించారు. అక్కడున్న వైద్య సిబ్బంది నూతన హాస్పిటల్ కి సిసి రోడ్లు, కాంపౌండ్ వాల్ కి కావలసిన ఆర్థిక సాయాన్ని అందేలా చూడాలనీ ఎమ్మెల్యేకి విన్నవించారు. ఎమ్మెల్యే కూడా సానుకూలంగా స్పందించి అధికారులతో మాట్లాడతానని ఆసుపత్రి పనులన్నీ పూర్తి అయ్యేలా చూస్తామని హామీ ఇచ్చారు. కుందారం, కిష్టాపూర్ గ్రామాలలోని పలు వీధుల్లో పర్యటిస్తూ గ్రామంలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని గ్రామస్తులకి కి చెప్పారు. కుందారం, కిష్టాపూర్ గ్రామాల మధ్య పెద్దవాగుపై హై లెవెల్ వంతెన బ్రిడ్జి నిర్మించాలని గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. అవసరమైన అభివృద్ధి పనులు, ప్రణాళికలు తయారు చేయాలని అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు.

## నేషనల్ హ్యూమన్ రైట్స్ చిల్డ్రన్స్ ఆండ్ ఉమెన్ ఎంపవర్‌మెంట్ ఆర్గనైజేషన్ ఇల్లందు నియోజకవర్గం నూతన కమిటీ ఎన్నిక

### జాతీయ చైర్మన్ మొహినుద్దీన్ రాష్ట్ర కార్యదర్శి ఆదేర్ల రాధా గోవిందు



**కారేపల్లి, నేటిధాత్రి :**
ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇల్లందు నియోజకవర్గంలో నేషనల్ జాతీయ చైర్మన్ ఎండీ మోహినుద్దీన్ ఆదేశాల మేరకు రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ కాకటి భార్గవ్ సెక్రటరీ ఎండీ జాఫర్ ఆధ్వర్యంలో ఇల్లందు నియోజకవర్గం అధ్యక్షులుగా దారావత్ శేఖర్ ఇల్లందు టౌన్ అధ్యక్షులు జీడీ సురేష్ ఇల్లందు టౌన్ సెక్రటరీగా ఉల్లంగి సతీష్ ఇల్లందు టౌన్ మహిళా విభాగం అధ్యక్షురాలుగా రచ్చ సుజాతలను ఏకగ్రీవంగా నియమిచడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగ నేషనల్ హ్యూమన్ రైట్స్ చిల్డ్రన్స్ ఆండ్ ఉమెన్ ఎంపవర్ మెంట్ ఆర్గనైజేషన్ జాతీయ చైర్మన్ మొహినుద్దీన్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ఆదేర్ల రాధా గోవిందు.కార్యక్రమంలో పాల్గొని ఇల్లందు నీయోజకవర్గంలో నూతన కమిటీని ఎకగ్రివంగా ఎన్నిక చేయబడినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జాతీయ చైర్మన్ మొహినుద్దీన్ మాట్లాడుతూ మానవ హక్కులకు ఎలాంటి భంగం జరుగకుండా కమిటీ సభ్యులు నిరంతరం ప్రతి సమస్యల పైన ప్రజల పక్షంలో ఉంటు స్పందించి వారి సమస్యలను పరిష్కరించాలని తెలిపారు.

## ఏఎస్పీని కలిసిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు



**భద్రాచలం, నేటిధాత్రి :**
భద్రాచలం ఏఎస్పీ అంకిత్ కుమార్ ని భద్రాచల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బలుసు నాగ సతీష్ మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యదర్శి దొడ్డిపట్ల కోటేష్ %చీూఖ×% నియోజకవర్గ అధ్యక్షులు సరెళ్ళ వెంకటేష్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు ధనకొండ ప్రసన్న RG సోషల్ మీడియా నియోజకవర్గ అధ్యక్షులు కొత్త శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కురిసేటి శ్రీనివాస్ తదితరులు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

## ఏసీబీకి చిక్కిన కాల్వ శ్రీరాంపూర్ తహసిల్దార్



**పెద్దపల్లి జిల్లా, నేటిధాత్రి :**
కాల్వ శ్రీరాంపూర్ మండలంలో అవినీతి రెవెన్యూ అధికారులను ఏసీబీ అధికారులు వల పన్ని పట్టుకున్నారు. శనివారం పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని తహసి ల్దార్ కార్యాల యంలో మందమర్రికి చెందిన కాదం తిరుపతి, అనే రైతు నుండి కాల్వ శ్రీరాంపూర్ తాహసిల్దార్ జాహిద్ పాషా, వీఆర్ఏ మల్లేశం కుమారుడు దాసరి విష్ణు, డ్రైవర్ అంజాద్‌లు పదివేల రూపాయల లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఏసీబీ అధికారులు. కాల్వ శ్రీరాంపూర్ మండలం లోని పందిళ్ళ గ్రామ శివారులోని సర్వే నంబర్ 645/అలో 28 గుంటల భూమి కాదం మల్లయ్య పేరిట అన్ని ధ్రువపత్రాలు ఉన్నా కొందరు వ్యక్తులు కబ్జాకు పాల్పడడంతో వివాదం నెలకొంది. పెండింగ్ మోటేషన్ కోసం ఎన్నోసార్లు తహసిల్దార్ కార్యాలయం చుట్టూ మల్లయ్య కుమారుడు తిరుపతి తిరిగిన రెవెన్యూ అధికారులు స్పందించక పోవడంతో జిల్లా అధికారు లను కలవగా గత నెల 23న మోటేషన్ పూర్తయింది. గతంలో పలుమార్లు వీఆర్ ఏ మల్లేశం కుమారుడు విష్ణు కు ఫోన్ పే ద్వారా 15 వేల రూపాయలను తీసుకున్నారని, మరికొంత నగదు కావాలని తిరుపతిని రెవెన్యూ అధికారులు ఇబ్బందులకు గురి చేయగా ఏసీబీ అధికారులను సంప్రదించారని తెలిపారు. ఈ మేరకు ఈరోజు శనివారం తిరుపతి నుండి నగదు తీసుకుంటుండగా తాసిల్దార్ పాషా, వీఆర్ఏ మల్లేశం కుమారుడు విష్ణు, డ్రైవర్ అంజాద్‌లను ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. తనిఖీల్లో ఏసీబీ డీఎస్పి రమణమూర్తి, సిఐ కృష్ణకుమార్‌తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## మన్యం అభివృద్ధి కోసం రాజయ్య పోరాటాలు అమరం



**భద్రాచలం, నేటిధాత్రి :**
విప్లవమే లక్ష్యంగా పోరాటమే మార్గంగా చివరి క్షణం వరకు ప్రజా సంక్షేమం కోసమే నిలబడిన విప్లవ వీరుడు సున్నం రాజయ్య అని సిపిఐఎం అఖిలభారత నాయకులు ఎం సాయిబాబా స్పష్టం చేశారు. స్థానిక చంద్రరావు భవనంలో సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి అధ్యక్షతన జరిగిన మాజీ శాసనసభ్యులు సున్నం రాజయ్య నాలుగో వర్ధంతి సభకి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సాయిబాబు మాట్లాడుతూ పిన్నవయసులోనే ఎర్రజెండా పట్టిన రాజయ్య కడవరకు జెండాని వీడలేదని నరహంతకు నక్సలైట్లు ప్రాణాలను తీస్తామని బెదిరించిన బూర్జువ రాజకీయ నాయకులు కోట్ల రూపాయలు పదవులను ఆశ చూపిన నమ్ముకున్న సిద్ధాంతానికి కట్టుబడి కడవరకు ఎర్రజెండాను మోసిన కమ్యూనిస్టు యోధుడు సున్నం రాజయ్య అని అన్నారు. దేశంలో రోజురోజుకీ పెరిగిపోతున్న మతోన్మాదం ఇప్పుడు అన్యం పుణ్యం ఎరగని ఆదివాసుల ఇలాకైన మన్యంలో కూడా విస్తరిస్తుందని మతోన్మాద విష సర్పాలు ఏజెన్సీలో విస్తరించకుండా పోరాటమే రాజయ్యకి ఇచ్చే నివ్వాలని సాయిబాబు స్పష్టం చేశారు. నిస్వార్థ రాజకీయ నాయకుడు సున్నం రాజయ్య సిపిఐఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య సర్పంచి నుండి ఎమ్మెల్యే దాకా సుదీర్ఘకాలం పాటు ప్రజాప్రతినిధిగా పనిచేసిన సున్నం రాజయ్య ఏనాడు తన వ్యక్తిగత స్వార్థం కోసం ఆలోచించలేదని తన జీవితం మొత్తం భద్రాచల నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేశారని సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య అన్నారు. నియోజవర్గ అభివృద్ధి కోసం సైకిల్ యాత్రలు చేసిన పోలవరం ముంపు నుండి భద్రాచలం నియోజకవర్గం కాపాడాలని సుదీర్ఘ దూరం పాదయాత్ర చేసిన నియోజవర్గాని ముక్కలుగా విభజించవద్దని ఆమరణ నిరాహార దీక్ష చేసిన అది ఒక్క సున్నం రాజయ్యకే సాధ్యమని కనకయ్య అభిప్రాయపడ్డారు. కరోనాకాలంలో తన ప్రాణాలకి ప్రమాదం తెలిసిన ప్రజాసేవకే ప్రాధాన్యతీస్తూ కరోనా కాటు కి బలి అయ్యారని కనకయ్య ఆవేదన వ్యక్తం చేశారు. గెలుపోటములు కమ్యూనిస్టు పార్టీకి సహజమేనని ఓట్లు వచ్చినా రాకపోయినా ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడటమే సున్నం రాజకీ మనం ఇచ్చే నిజమైన నివాళి అని రాజయ్య ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని కనకయ్య కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రాజయ్య కృషితోనే భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధి మచ్చ వెంకటేశ్వర్లు సిపిఐఎం నియోజకవర్గ కన్వీనర్ 9 మండలాలతో కూడిన అతిపెద్ద నియోజకవర్గంలో ఉన్న భద్రాచలం సమగ్ర అభివృద్ధి చేసిన ఘనత సున్నం రాజయ్యకే దక్కుతుందని సిపిఐ ఎం భద్రాచలం నియోజకవర్గం అన్నారు. సున్నం రాజయ్య 15 సంవత్సరాలపాటు ఎమ్మెల్యేగా ఉన్న కాలంలోనే నియోజకవర్గ వ్యాప్తంగా అనేక చెక్ డ్యాములతో పాటు ఆదివాసి గిరిజన గ్రామాలకు రోడ్లు విద్యుత్తు విద్యా వైద్యం వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని గుర్తు చేశారు. భద్రాచలం పట్టణాన్ని వరదల నుండి కాపాడేందుకు అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వద్ద అనేకసార్లు ప్రస్తావించి పట్టణానికి కరకట్టను సాధించిన ఘనత సున్నం రాజకీయ దక్కుతుందని భద్రాచలంలో 100 పడకల ఆసుపత్రిని 200 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయించి భద్రాచల నియోజకవర్గానికి ప్రభుత్వ వైద్యం అందరికీ అందరూ ఉండేలా కృషి చేశారని స్పష్టం చేశారు. జూలై ఆగస్టు నెలలో వచ్చే వరదల సందర్భంలో బాధితులకు 24 గంటల పాటు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తూ నిర్వాసితుల పక్షాన నిలబడ్డ సున్నం రాజయ్య లేని లోటు గత ఐదు సంవత్సరాల కాలంలో వరదల సందర్భంగా స్పష్టంగా కనబడుతుందని మచ్చ అన్నారు. కరోనాకాలంలో రాజకీయ నాయకులందరూ తమ వ్యక్తిగత ప్రాణాలను కాపాడుకునే పనిలో ఉంటే రాజయ్య మాత్రం ప్రాణాలను తెగించి ప్రజాసేవ చేస్తూ కరోనాతో మృతి చెంది ఈ ప్రాంత ప్రజల మదిలో అమరజీవిగా నిలిచారని అటువంటి మహనీయుడు బాటలో పయనించడం నేటితరం యువత పయనించాలని పిలుపునిచ్చారు. అనంతరం పట్టణంలో ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ సెంటర్లోని రాజయ్య స్తూపం వద్ద నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో సిపిఐఎం సీనియర్ నాయకులు ఎలమంచిలి రవికుమార్ జీఎస్ శంకర్రావు ప్రసంగించగా పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు సున్నం గంగా బండారు శరత్ బాబు ఎర్రం శెట్టి వెంకట రామారావు పారేల్లి సంతోష్ కుమార్ నాదెండ్ల లీలావతి సీనియర్ నాయకులు బిబిజి తిలక్ పట్టణ కమిటీ సభ్యులు డి సీతాలక్ష్మి చుక్కా మాధవరావు యు జ్యోతి జీవనజ్యోతి లక్ష్మీకాంత్ భూపేందర్ నాగరాజు కుంజా శ్రీనివాస్ కొరడా శ్రీనివాస్ ఎం వి ప్రసాద్ రావు ఎం వి ఎస్ నారాయణ తదితరులు పాల్గొన్నారు

# సిద్దిపేట జిల్లాలో అడుగంటుతున్న ప్రాజెక్టులు



**హైదరాబాద్,నేటిధాత్రి:**
సిద్దిపేట జిల్లాలోని ప్రాజెక్టులు అడుగంటిపోతున్నాయని, జలాశయాల్లో నీళ్లు లేక, వర్షాలు రాక రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని హరీశ్‌రావు అన్నారు. పంటలు వేయాలా? వద్దా అనే అయోమయంలో రైతులు ఉన్నారని చెప్పారు. మిడ్‌మానేరు నుంచి నీటిని పంపింగ్ చేసేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలంటూ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి లేఖ రాశారు. గతేడాది ఆగస్టులో ఆయా జలాశయాల్లో నీరు నిల్వ ఉన్నదని పేర్కొన్నారు. 'సిద్దిపేట జిల్లాలోని అన్నపూర్ణ (అంతగిరి) రిజర్వాయర్, రంగనాయక సాగర్, మల్లన్న సాగర్, కొండ పోచమ్మ సాగర్‌లు పూర్తిగా నీళ్లు లేక రిజర్వాయర్లు అడుగంటి పోయే పరిస్థితికి చేరుకున్నాయి. గత సంవత్సరం ఇదే ఆగస్టు నెలలో అనంతగిరి రిజర్వాయర్‌లో 3.32 టీఎంసీల నీళ్లు ఉంటే ప్రస్తుతం 0.75 టీఎంసీలు, రంగనాయక సాగర్‌లో 2.38 టీఎంసీలకుగాను ప్రస్తుతం 0.67 టీఎంసీలు, మల్లన్నసాగర్‌లో 18 టీఎంసీలకుగాను ప్రస్తుతం 8.5 టీఎంసీలు, కొండ పోచమ్మ సాగర్‌లో 10 టీఎంసీలకుగాను ప్రస్తుతం 4.5 టీఎంసీలు మాత్రమే ఉన్నాయి. ఒకవైపు రిజర్వాయర్లలో నీళ్లు లేక, మరోవైపు వర్షాలు కురవక రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. పంటలు వేయాలా వద్దా అనే అయోమయంతో రైతులు ఆవేదన చెందుతున్నారు. గత సంవత్సరం ఇదే సమయంతో పోలిస్తే జిల్లాల పంటల సాగు విస్తీర్ణం కూడా తగ్గి పోయింది. కాబట్టి రాజకీయాలు పక్కనబెట్టి మిడ్ మానేర్ నుండి అన్నపూర్ణ రిజర్వాయర్, రంగనాయక సాగర్, మల్లన్న సాగర్, కొండ పోచమ్మ సాగర్‌లకు నీటిని పంపింగ్ చేసేలా ఇరిగేషన్ అధికారులకు వెంటనే ఆదేశాలు జారీ చేయాలని, అదేవిధంగా కాలువల ద్వారా నీటిని విడుదల చేసి ఆయకట్టుకు నీళ్లందించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా రైతాంగం పక్షాన కోరుతున్నానని లేఖలో పేర్కొన్నారు.

# అసెంబ్లీలో కావాలనే రెచ్చగొట్టారు



**హైదరాబాద్,నేటిధాత్రి:**
అసెంబ్లీలో తనను కావాలని భారాస ఎమ్మెల్యేలు టార్గెట్ చేశారని.. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ విమర్శించారు. హైదరాబాద్ ఆదర్శనగర్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. శాసనసభలో హైదరాబాద్ అభివృద్ధిపై తనకు మాట్లాడే అవకాశం వచ్చినప్పుడు... భారాస ఎమ్మెల్యేలు ఆటంకం కలిగించారన్నారు. బయటకు చెప్పలేని పదాలతో దూషించారని ఆరోపించారు. వారు మాట్లాడింది మైక్‌లో రికార్డు కాలేదని పేర్కొన్నారు. సీఎంను, తనను కించపరిచే విధంగా మాట్లాడటం వల్లే సహనం కోల్పోయి ఆ వ్యాఖ్యలు చేశానని తెలిపారు. 'నేను చేసిన వ్యాఖ్యలు హైదరాబాద్ వాడుక భాషలోవే... అవి ఎవరికైనా బాధ కలిగిస్తే క్షమాపణ చెబుతున్నా. అధికారం కోల్పోవడం వల్ల భారాస నేతలు ఆవేదనతో రెచ్చగొట్టే వాఖ్యలు చేస్తున్నారు. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమైనప్పటి నుంచి వారు సభను సజావుగా జరగకుండా అడ్డంకులు సృష్టించారు. గత పదేళ్లుగా ఏనాడూ నా లాంటి వారికి అసెంబ్లీలో మాట్లాడే అవకాశం రాలేదు. భారాస ఎమ్మెల్యేలు అభివృద్ధికి సహకరించి తమ పద్ధతిని మార్చుకోవాలి' దానం నాగేందర్ తెలిపారు.

# శ్రీశైలంలో పర్యాటకుల సందడి

- ప్రాజెక్ట్ అందాలు వీక్షించేందుకు భారీగా రాక
- వాహనాలతో పదికిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్



**శ్రీశైలం,నేటిధాత్రి:**
శ్రీశైలం జలాశయం పదిగేట్లను ఎత్తడంతో ఆనకట్టకు సందర్శకుల తాకిడి పెరిగింది. వారంతం కావడంతో శనివారం తెలుగు రాష్ట్రాలతో పాటు వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున పర్యాటకులు తరలివచ్చారు. ఆనకట్ట వద్దకు చేరుకుని శ్రీశైలం జలాశయం రేడియల్ క్రస్ట్‌గేట్ల నుంచి పరుగులు తీస్తున్న కృష్ణమ్మ పరవళ్లను చూస్తూ ఉత్సాహంగా గడిపారు. దీంతో జలాశయం పరిసర మార్గాల్లో వాహనాలు బారులు తీరాయి. తొలుత శ్రీభ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లను దర్శించుకున్న భక్తులు, సందర్శకులు ఆ తర్వాత జలాశయం వద్దకు చేరుకుని కృష్ణమ్మ అందాలను వీక్షించారు. దీంతో ఆనకట్టకు ఇరువైపులా వాహనాలు భారీగా రావడంతో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. లింగాల గట్టు ప్రాంతంలో చేపల విక్రయాలు చేస్తుండటంతో ట్రాఫిక్ మరింతగా పెరిగింది. ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో చేపలు పట్టడంపై నిషేధం ఉన్నా.. లింగాల గట్టు ప్రాంతంలో అధికారులు పట్టించుకోకుండా చోద్యం చూస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. చేపల విక్రయాలు నిషేధిస్తే ట్రాఫిక్ రద్దీ తగ్గుతుందని వాహనదారులు, ప్రయాణికులు చెబుతున్నారు. ఎగువ ప్రాంతాల నుంచి శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతోంది. దీంతో శ్రీశైలం జలాశయం 10 క్రస్ట్ గేట్ల ద్వారా 4,64,740 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. శ్రీశైలం కుడి, ఎడమ గట్టు విద్యుత్ కేంద్రాల్లో విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తూ 62,668 క్యూసెక్కుల నీటిని అదనంగా నాగార్జున సాగర్‌కు విడుదల చేస్తున్నారు. ఎగువ పరివాహక ప్రాంతాలైన జూరాల, సుంకేసుల జలాశయాల నుంచి 4,81,246 క్యూసెక్కుల వరద నీరు శ్రీశైలం జలాశయానికి వస్తోంది. శ్రీశైలం జలాశయం నీటి మట్టం శనివారం మధ్యాహ్నం సమయానికి 882.80 అడుగులు, నీటి నిల్వ 203.490 టీఎంసీలుగా నమోదైంది. సహజంగానే వీకెండ్ రోజుల్లో శ్రీశైలం మహా పుణ్య క్షేత్రానికి వచ్చే భక్తులు.. ఇలా రద్దీ విపరీతంగా పెరిగింది. డ్యాం దగ్గర గేట్లు ఎత్తటంతో.. నీటి ప్రవాహాన్ని చూసేందుకు జనం ఎక్కడపడితే అక్కడ తమ వాహనాలు ఆపేస్తుండటంతో.. శ్రీశైలం ఘాట్ రోడ్డుపై ట్రాఫిక్ జాం అయ్యింది. 10 కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. ట్రాఫిక్ పోలీసులు క్లియర్ చేస్తున్నా.. ఎప్పటికప్పుడు భారీగా వస్తున్న వాహనాలతో చాలా నిదానంగా ముందుకు కదిలాయి వాహనాలు. వ్యూ పాయింట్ నుంచి దోమల పెంట వరకు ఫుల్ ట్రాఫిక్ నెలకొంది. శ్రీశైలం ప్రాజెక్ట్ 10 గేట్లు ఎత్తడంతో డ్యామ్ చూసేందుకు పర్యటకుల తాగిడి పెరిగింది. రెయినీ సీజన్ లో నల్లమల్ల అందాలను వీక్షించడానికి టూరిస్టులు క్యూ కడుతున్నారు. మెయిన్ రోడ్డు పక్కనే వాహనాలు నిలిపడంతో ట్రాఫిక్ కు అంతరాయం కలుగుతుంది. ట్రాఫిక్ క్లియర్ చేసేందుకు శ్రీశైలం పోలీసులు అవస్థలు పడ్డారు.

# సమగ్ర వ్యవసాయ ప్రణాళికలు ముఖ్యం !

**నేటిధాత్రి డెస్క్:**
రుణమాఫీ యావత్తు ప్రక్రియ పంద్రాగస్ట్ నాటికి పూర్తవుతుందని తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. ఈ క్రమంలో ఇక రైతులకు ఏం చేస్తే మంచిదో ఆలోచన చేయాలి. అదేపనిగా రుణమాఫీలు లేకుండా వ్యవసాయాన్ని పరిశ్రమగా చేయగలగాలి. వ్యవసాయ అనుబంధ రంగాలను ప్రోత్సహించాలి. ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలకు ప్రోత్సాహం ఇవ్వాలి. పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలి. పెరుగుతున్న పప్పులు, బియ్యం, ఉల్లిగడ్డలు, అల్లం వెల్లుల్లి ధరలను దృష్టిలో పెట్టుకుని, ఆ పంటలను ప్రోత్సహించాలి. మార్కెట్లో డిమాండ్ ఉన్న పంటుల ఎక్కడెక్కడ పండుతాయో ప్రణాళికలు సిద్ధం చేసి, రైతులు ఆయా పంటలు పండిచేలా చేయాలి. భూసార పరీక్షలు జరిపించి, సేంద్రియ ఎరువులను సిద్దంచేసి రైతులకు అందుబాటులోకి తేవాలి. దీంతో వారు కూడా ఆయా పంటలు వేయడానికి సిద్ధం అవుతారు. అవసరమైతే రైతులకు పంటలపై అవగాహనా శిబిరాలు నిర్వహించాలి. ఇలా చేయడం వల్ల ఆహారా ధాన్యాల కొరతను అధిగమిస్తాం. రైతులకు కూడా పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు దక్కుతాయన్న భరోసా కలుగుతుంది. నిజానికి దేశవ్యాప్తంగా ఇలాంటి ప్రణాళిక రావాలి. కనీసం తెలుగు రాష్ట్రాల్లో అయినా ఇలాంటి ప్రణాళికలు వస్తే దేశానికి ఆదర్శంగా ఉంటుంది. వ్యవసాయం బాగుపడాలంటే కొంతవరకు రైతులను ఆదుకోవాల్సిందే. వారికి అండగా నిలవాల్సిందే. అన్నింటికి మించి వ్యవసాయ పరంగా అన్ని రకాల సాయం అందించాల్సిందే. ఇదే సందర్భంలో వారు స్వయం సమృద్ది సాధించేలా ప్రణాళికలు సిద్దం చేయాలి. ప్రధానంగా వారు ఏ పంటలు వేయాలో ప్రభుత్వమే సూచించాలి. అలాగే పండించిన పంటలకు మద్దతు ధరలను ఇచ్చి కొనుగోలు చేయడంవల్ల సగం సమస్యలు తీరుతాయి. ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచడం, వరదలు, అకాల వర్షాల వంటి సమయాల్లో బీమా వర్తించేలా సమగ్ర బీమా పథకం ప్రవేశపెట్టి ఆదుకోవాల్సి ఉంది. మార్కెట్లో దోపిడీని ఆరికట్టాలి. ఇవన్నీ సమయా నుకూలంగా జరిగితే రైతులకు అంతకుమించిన సాయం అక్కర్లేదు. కానీ ఇవన్నీ పక్క పెట్టి రైతులకు ఏం చేయాలో అది చేయకుండా ప్రకటనలతో మభ్య పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. వీలైతే వడ్డీలేని రుణాలకు అవకాశం ఇవ్వాలి. సహకార వ్యవస్థను బలోపేతం చేయడం ద్వారా వారికి అండగా నిలవాలి. ఇవన్నీ పక్కన పెట్టి ఎన్నికల సమయంలో తాయిలాలు ప్రకటించడం జరుగుతోంది. నిజానికి రుణమాఫీ అవసరం లేని విధంగా రైతులు ఆర్థికంగా ఎదిగేందుకు దోహదపడాలి. ఉచిత విద్యుత్ పాటు, రుణమాఫీలు లేని విధానాలు రావాలి. ఈ క్రమంలో ఉచిత విద్యుత్ అన్నది కూడా సమీక్షించాలి. ఎలాంటి రైతులకు ఇవ్వాలి...ఎంతవరకు ఇవ్వాలన్నది కూడా ముఖ్యమే. దీంతో విద్యుత్ ఆడిటింగ్ జరగాలి. వ్యవసాయం పంపుసెట్లకు ఇస్తున్న విద్యుత్‌లో ఎలాంటి పంటలు వేస్తున్నారో చూడాలి. దానికి లెక్కాపత్రం ఉండాలి. లేకుంటే దుర్వినియోగం అయ్యే



ప్రమాదం ఉంది. ఇదే సందర్భంలో వ్యవసాయ పంపు సెట్లకు విద్యుత్ మీటర్లు బిగింపు ద్వారా విద్యుత్ ఆడిటింగ్ ప్రక్రియను చేపట్టాలి. ఉచిత విద్యుత్ పొందుతున్న రైతు..ఏ పంపట పండిస్తున్నాడో లెక్కలు వేయాలి. విద్యుత్ ఉచితమే అయినా ఆడిట్ జరగాల్సిందే. ఏ రైతు ఎంత విద్యుత్ వాడుతున్నాడో తెలియాలి. అలాగే ఎంత విద్యుత్ ఖర్చవుతుందో తెలుసుకోవాల్సిన అవసరం కూడా ఉంది. విద్యుత్ పేరుతో ఇతరత్రా పనులకు విద్యుత్ వినియోగిస్తున్నారా అన్నది కూడా తెలుసు కోవాలి. విద్యుత్ అక్రమాలు జరగకుండా చూసుకోవాల్సిందే. ఉచిత విద్యుత్‌ను కేవలం వ్యవసాయానికే వాడాలి. ఇందులో కూడా పారదర్శకత రావాలి. దీంతో పాటు ఒక్కో రైతుకు ఎంత భూమి ఉంది..ఏయే పంటలు వేస్తున్నారన్నది ఆరా తీయాలి. నిజంగానే ఉచిత విద్యుత్ సద్వినియోగం అవుతుందా లేదా అన్నది కూడా క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలి. ఏ పథకం కూడా దుబారా కారాదు. ఇలా కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిది. ఈ ఉచిత విద్యుత్ ఖర్చులో ప్రజల భాగస్వామ్యం ఉంది. మీటర్ల విషయంలో రైతుల ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఎందుకంటే మీటర్లు బిగించినా ఉచిత విద్యుత్ కొనసాగుతుందనిప్రభుత్వం భరోసా ఇవ్వాలి. ఒకవేళ దీనిని నిలిపివేస్తే అప్పుడు ఆందోళనలు చేయాలి. నిజానికి మీటర్లు బిగించి రైతులకు అకౌంటబులిటీ విధించాల్సిందే. వ్యవసాయ పంపు సెట్లకు విద్యుత్ మీటర్లు బిగిస్తే జరిగే ప్రయోజనాలపై రైతులకు అవగాహన కల్పించాలి. ఏ రాష్ట్రం అయినా పారదర్శక విధానాలు అవలంబిం చాలి. రాష్ట్రంలో ప్రాజెక్టుల నిర్మాణాలు, వాటికి అవసరమయ్యే విద్యుత్ వంటి విషయాల్లో నిజాయితీ ఉండాలి. ఓ అవగాహన ఉండాలి. ప్రాజెక్టుల పనులు వేగంగా సాగుతున్న నేపథ్యం లో విద్యుత్ ప్లాంట్ల పనులు అదేస్థాయిలో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఇరు తెలుగు రాష్ట్రాలపై ఉంది. రాష్ట్రంలో ఉన్న విద్యుత్ అవసరాల దృష్ట్యా నిర్మాణ పనుల్లో వేగం పెంచాల్సి ఉంది. రైతులకు ఏంకావాలో వారినే అడగాలి. ఎలాంటి సాయం కవాలో వారినుంచే సమాచారం తీసుకోవాలి. వ్యవసాయరంగం బలోపేతానికి ఇలాంటి చర్యలు దోహదపడతాయి. వాటినే అమలు చేస్తే వారు ఆనందిస్తారు. విత్తనాలు మొదలు, ఎరువులు, నీటి లభ్యత, పంటలు తదితర అంశాల సమచారమంతా ఎప్పటికప్పుడు రైతులకు చేరవేయాలి. అన్‌ఇనంటికి మించి అవసరమైన పంటలు వేసేలా రైతులను సిద్ధం చేయాలి. అలాగే వేసిన పంటలను కొనుగోలు చేసేలా మార్కెటింగ్ వ్యవస్థను బలోపేతం చేయాలి. ఇలా సమగ్ర వ్యవసాయ విధానాలను రాష్ట్రాలు అమలు చేస్తే వ్యవసాయ సంక్షోభాలు రావు.

# అసెంబ్లీలో బీఆర్ఎస్ గొంతు నొక్కారు



**హైదరాబాద్,నేటిధాత్రి:**
అసెంబ్లీలో బీర్ఎస్ గొంతు నొక్కారని మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. కేసీఆర్‌ను తిట్టుడు.. గత ప్రభుత్వంపై ఆరోపణలతోనే సభ నడిపించిందని అన్నారు. అసెంబ్లీని కౌరవ సభలా నడిపించారని వేముల ప్రశాంత్ రెడ్డి మండిపడ్డారు. కళ్లున్న కబోధి రేవంత్ రెడ్డి అని విమర్శించారు.జీరో అవర్ మొత్తం ఎత్తివేశారని, ప్రశ్నోత్తరాలు లేకుండా చేశారని విమర్శించారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. సభలో చర్చలకు అవకాశం ఇవ్వలేదని.. ప్రజా సమస్యలపై మాట్లాడదామంటే మైకులు కట్టేశారని.. ఇదేంటని అడిగితే మార్షల్స్‌తో బయటకు తరలించారని మండిపడ్డారు. కేసీఆర్‌ను, బీఆర్ఎస్‌ను తిట్టడానికే అసెంబ్లీని వినియోగించు కున్నారని వేముల ప్రశాంత్ రెడ్డి మండిపడ్డారు. ఏడు నెలల్లోనే రేవంత్ రెడ్డి వికృతరూపం బయటపడిందని విమర్శించారు. రేవంత్ రెడ్డిది ప్రజాపాలన కాదు.. నియంతృత్వ పాలన అని ఎద్దేవా చేశారు. ఇంత అధ్వాన్నంగా సభ ఎప్పుడూ జరగలేదని అక్బరుద్దీన్ కూడా అన్న విషయాన్ని ఆయన గుర్తుచేశారు. కాంగ్రెస్ మిత్రపక్షమని చెబుతున్న ఎంఐఎం కూడా కాంగ్రెస్ తీరును తప్పుబట్టిందని తెలిపారు. రేవంత్ సభా నాయకుడిగా కాకుండా అటవిక రాజులా వ్యవహరించారని అన్నారు. సీఎం ఇష్టారాజ్యంగా సభను తప్పుడు దోవ పట్టించారని విమర్శించారు. ఏ చర్చపై కూడా పూర్తిగా మాట్లాడనివ్వలేదని అన్నారు. హామీలను అమలు చేయడమే లక్ష్యంగా తాము మాట్లాడామని తెలిపారు. రాష్ట్ర బ్జడెట్‌లో ఆరు గ్యారంటీలు, 420 హామీల గురించి ఎక్కడా ప్రస్తావించలేదని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 8 నెలలైనా వంద రోజుల్లో అమలుచేస్తామన్న హామీలు నెరవేర్చలేదని విమర్శించారు. అసెంబ్లీ సాక్షిగా మహిళా ఎమ్మెల్యేలను అవమానించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి అబద్దాలు చెప్పారని అన్నారు.తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత 30 వేల ఉద్యోగాలు ఇచ్చామని సీఎం రేవంత్ రెడ్డి చెబుతున్నారని వేముల ప్రశాంత్ రెడ్డి తెలిపారు. నోటిఫికేషన్ ఇవ్వకుండా
ఎక్కడైనా ఉద్యోగాలు భర్తీ చేస్తారా అని ప్రశ్నించారు. కేసీఆర్ ప్రభుత్వం ఉద్యోగులను ఎంపిక చేస్తే.. ఈ ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు. ఒప్పందంలో వ్యవసాయ మోటార్లకు మినహాయింపు ఉందని అన్నారు. ఆ విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి తొక్కిపెట్టి తప్పుదోవ పట్టించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.అబద్దాల్లో రేవంత్ రెడ్డికి గిన్నిస్ బుక్ రికార్డు ఇవ్వాలని ఎద్దేవా చేశారు.

# పీజీ డెంటల్ సీట్ల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసిన కాళోజీ వర్సిటీ




**హైదరాబాద్,నేటిధాత్రి:**
రాష్ట్రంలోని పీజీ డెంటల్ సీట్ల భర్తీకి కాళోజీ నారాయణరావు ఆరోగ్య విజ్ఞాన విశ్వ విద్యాలయం శనివారం నోటిఫికేషన్ విడుదల చేసింది. నీట్ ఎండీఎస్-2024లో అర్హత సాధించిన వారు దరఖాస్తుకు అర్హులని పేర్కొంది. ఎండీఎస్ కోర్సులో కన్వీనర్ కోటా సీట్లను ఈ నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేయనున్నారు. అర్హులైన అభ్యర్థుల నుంచి ఆన్‌లైన్‌లో ఈ నెల 4న ఉదయం 8 గంటల నుంచి 8న సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు ఒక ప్రకటనలో పేర్కొంది. పూర్తి సమాచారం కోసం యూనివర్సిటీ వెబ్‌సైట్ http://www.knruhs.telangana.gov.in సంప్రదించాలని కోరింది.

# వయనాడు సహాయకచర్యల్లో అద్భుతం

- కొండలో చిక్కుకున్న గిరిజన కుటుంబం గుర్తింపు
- అతి కష్టం మీద కిందకు తీసుకుని వచ్చిన అటవీ బృందం
- బృందాన్ని అభినందించిన కేరళ సీఎం విజయ్





**వయనాడ్,నేటిధాత్రి:**
కేరళలోని వయనాడ్‌లో కొండచరియలు విరిగిపడిన ఘటనలో ఓ వైపు మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. అదే సమయంలో సహాయకచర్యల్లో సిబ్బంది నిరంతరాయంగా శ్రమిస్తోంది. ఈ రక్రమంలో గిరిజన కుటుంబాన్ని కాపాడిన తీరు ఇప్పుడు సర్వత్రా ప్రశంసలు అందుకుంటోంది. విపత్తులో కొండ చరియలు విరిగిపడటంతో గ్రామాల ఆనవాళ్లు లేకుండా పోయాయి. వందల ఇళ్లు నేలమట్టమయ్యాయి. వందల మంది బురద మట్టిలో కూరుకుపోయారు. విపత్తు నిర్వహణ బృందాలు, సైనికులు నేటికీ సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు. కాగా కల్పేట ఫారెస్ట్ ఆఫీసర్ కె.హాషిస్ నేతృత్వంలోని రెస్క్యూ బృందం తమ ప్రాణాలకు తెగించి ఓ గిరిజన కుటుంబాన్ని రక్షించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అధికారులు తెలిపిన వివరాల మేరకు... ఇంకా అక్కడక్కడ కొండ చరియలు విరిగిపడుతున్నా సహాయక బృందం సహాయక చర్యలు కొనసాగిస్తోంది. ఈ సమయంలో అటవీ ప్రాంతంలో ఉన్న లోయకు ఎదురుగా ఉన్న కొండపై ఓ గిరిజన కుటుంబం చిక్కుకొని ఉండడాన్ని బృందం గమనించింది. వారిని ఎలాగైనా కాపాడాలనే ఉద్దేశంతో నాలుగున్నర గంటల పాటు శ్రమించి తాళ్ల సహాయంతో కొండపైకి చేరుకున్నారు. అక్కడ పనియా తెగకు చెందిన ఓ గిరిజన కుటుంబం గుహలో చిక్కుకొని ఉండగా వారిని రక్షించారు. కాగా వారు కొద్దిరోజులుగా ఆహారం తీసుకోకపోవడంతో నలుగురు చిన్నారులు, వారి తల్లిదండ్రులు నీరసించి పోయి ఉన్నారని రెస్క్యూ అధికారి తెలిపారు. దీంతో తమ వద్ద ఉన్న ఆహారాన్ని వారికి తినిపించామన్నారు. తమతో రావాల్సిందిగా వారిని కోరగా ఆ కుటుంబం నిరాకరించిందని, సురక్షిత ప్రాంతానికి తరలిస్తామని ఎంతో బతిమాలగా వారి తండ్రి ఒప్పుకున్నారని తెలిపారు. పిల్లలు ఇద్దరినీ తమ శరీరాలకు కట్టుకొని తాళ్ల సహాయంతో గిరిజన కుటుంబాన్ని కొండపై నుంచి సురక్షితంగా కిందకు తీసుకువచ్చామని ఆయన వెల్లడించారు. అనంతరం వారిని అత్తమాల యాంటీ-పోచింగ్ కార్యాలయానికి తరలించినట్లుగా పేర్కొన్నారు. ప్రస్తుతం వారు అక్కడ సురక్షితంగా ఉన్నారన్నారు. వర్షాలు తీవ్రరూపం దాల్చడంతో అటవీశాఖ వాయనాడ్‌లోని అటవీ ప్రాంతాల్లో ఉన్న గిరిజన తెగలకు చెందిన చాలామందిని సురక్షిత ప్రాంతాలకు తరలించింది. సహాయక చర్యలు ఇంకా కొనసాగు తున్నాయని అధికారులు వెల్లడించారు. రెస్క్యూ బృందం తమ ప్రాణాలకు తెగించి ఓ కుటుంబాన్ని కాపాడిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారడంతో కేరళ సీఎం పినరయి విజయన్ స్పందించారు. సహాయక బృందాన్ని కొనియాడారు. వయనాడ్‌లో నెలకొన్న బీభత్సంలో అటవీ అధికారులు, రెస్క్యూ బృందాలు తీవ్రంగా శ్రమిస్తున్నాయి. రెస్క్యూ బృందం 8 గంటలపాటు శ్రమించి, ప్రాణాలకు తెగించి ఓ మారుమూల గిరిజన కుటుంబంలోని ఆరుగురి ప్రాణాలను కాపాడింది. ఈ విషాద సమయంలో సహాయక బృందాలు అందిస్తున్న తోడ్పాటు వారిలోని గొప్పతనాన్ని తెలియజేస్తోంది. మనం ఇలా ఐక్యంగా ఉంటూ ధైర్యంగా కష్టాలను ఎదుర్కొందాం.. పునర్నిర్మించుకుందాం అని ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

# హిమాచల్ లో కుంభవృష్టి విలయం

ఒక్క ఇల్లును మిగిల్చి...గ్రామాన్ని తుడిచిపెట్టిన వరద

**సిమ్లా,నేటిధాత్రి:**
హిమాచల్ ప్రదేశ్‌లో కుంభ వృష్టి కారణంగా మెరుపు వరదలు పోటెత్తడంతో.. సిమ్లా జిల్లా రాంపూర్ ప్రాంతంలోని సమేజ్ ఖాడ్ తీవ్ర విషాదంలో మునిగిపోయింది. గ్రామంలో ఒక్క ఇల్లు తప్ప అంతా ధ్వంసమైంది. ఆ దుర్ఘటన నుంచి బయటపడిన అనితాదేవీ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఓ జాతీయ మీడియాతో మాట్లాడుతూ తమ భయానక అనుభవాన్ని పంచుకున్నారు. ఆ విలయం సంభవించినప్పుడు మేమంతా నిద్రలో ఉన్నాం. ఒక్కసారిగా వినిపించిన పెద్దశబ్దంతో మా ఇల్లు దద్దరిల్లింది. ఏం జరిగిందో చూసేందుకు మేం బయటకువచ్చాం. తర్వాత చూస్తే అంతా నీరే. ఊరంతా కొట్టుకు పోయింది. అది చూసి మేం వణికిపోయాం. భయంతో మేమంతా భగవతి కాళీమాతా ఆలయం వద్దకు పారిపోయి, తల దాచుకున్నాం. ఈ వినాశనంలో మా ఇల్లు ఒక్కటే మిగిలింది. నా కళ్ల ముందే అంతా కొట్టుకుపోయింది. ఇప్పుడు ఇక్కడ ఎలా, ఎవరితో ఉండాలో తెలియదని అనిత తీవ్ర ఉద్వేగానికి గురయ్యారు. అదే



గ్రామానికి చెందిన బఖ్షి రామ్‌కు ఈ విలయం తీరనినష్టాన్ని మిగిల్చింది. ఆమె 14 మంది కుటుంబసభ్యులను కోల్పోయింది. వారంతా ఈ వరదల్లో కొట్టుకుపోయారు. తెల్లవారుజామున నాకు ఈ విషయం తెలిసింది. నేనప్పుడు రాంపూర్‌లో ఉండటంతో ప్రాణాలతో ఉన్నాను. వెంటనే నేను ఇంటికి వచ్చి చూస్తే ఏమీ మిగల్లేదని చెప్పారు. తనవాళ్లు ఎవరైనా సజీవంగా ఉంటారేమోనని, ఆమె వెతుకుతున్న తీరుతో అక్కడున్నవారి కళ్లు చెమర్చుతున్నాయి.
గల్లంతైన వారికోసం ముమ్మర గాలింపుచర్యలు
చేపడుతున్నట్లు అధికారులు వెల్లడించారు. వారి జాడను కనిపెట్టేందుకు డ్రోన్లను సైతం మోహరించినట్లు చెప్పారు. ఇప్పటివరకు 8 మృతదేహాలను స్వాధీనం చేసుకోగా.. 50 మందికి పైగా గ్రామస్థుల ఆచూకీ తెలియాల్సిఉంది. డిస్ట్రిక్ట్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ ఉన్నతాధికారి డీసీ రాణా మాట్లాడుతూ.. 60కి పైగా ఇళ్లు కొట్టుకుపోయాయని తెలిపారు. సమేజ్ ఖాడ్ నుంచి రాకపోకలు సాగించే రోడ్డు మొత్తం
ధ్వంసమైందని, పునరుద్ధరణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ఇదిలాఉంటే.. ఉత్తరాదిని వరుణుడు వణికిస్తున్నాడు. ఉత్తరాఖండ్‌లోని కేదార్‌నాథ్‌కు



చేరుకొనే మార్గంలో యాత్రికులు చిక్కుకుపోవడంతో వారిని ఆదుకొనే చర్యల్లో భారత వాయుసేన హెలికాప్టర్లు కూడా పాల్గొంటున్నాయి. ప్రస్తుతానికి యాత్రను తాత్కాలికంగా నిలిపివేశారు. దెబ్బతిన్న మార్గాన్ని పునరుద్ధరించేవరకు యాత్రికులు నిరీక్షించాలని జిల్లా యంత్రాంగం సూచించింది.




# స్నేహం కోసం

**కొల్చారం (మెదక్), నేటిధాత్రి :**
మనిషి కన్న మనసు మిన్న
నువ్వు పక్కన లేకపోతే నేనే లేనన్న
కష్ట కాలంలో వెన్నుతట్టి నేనున్న అన్నవ్
నీకన్న ఏది ఎక్కువ కాదన్నావ్
చెడ్డీలు వేసుకునే వయసునుండి
నా పక్కనే వున్న నీ స్నేహం
ఎన్ని యుగాలైన నిన్ను వీడను అంటుంది
ప్రపంచంలో ప్రతీకకు నిదర్శనం మన స్నేహం
కల్మషం లేని మన చెలిమి చెదిరిపోదు
కలకాలం కేరింతలు వేస్తూ గడిపేస్తూ
కాల గర్భంలో కలిసిపోకుండ
చెదరని మచ్చలాగ
చెదలు పట్టని అగ్గి కనికలలాగా
కేరింతలు కొడుతూ తులతూగుతూ
త్రివేణి సంగమం లాగ
మన నెయ్యము కలిసుండాలి
ఎనలేని మన మిత్రత్వానికి
మిద్దెలు కడుతూ ఇతరులకు ఆదర్శం అవ్వాలి
మతాలకు అతీతంగా మెలిగిన మన స్నేహం
పేద ధనిక అని తేడా లేని మన బంధం
భుజం మీద చెయ్యి వేసి
అందనంత ఎత్తులో వుండాలని కోరింది
నీవు
ఇలలో వెలకట్టలేనిది మన స్నేహం
మరణించినా మన స్నేహం మరువనిది
నీ అనురాగం ఆప్యాయతను పెంచి%శీ%ది
పరిపరి విధాల
పరిఢవిల్లింది మన పెర్మి
ప్రేమకు ప్రతిరూపం
నమ్మకం అనే పేరుకు మరో రూపం
మన స్నేహం
స్నేహంలో స్వార్థానికి స్థానమే లేదు
మన స్నేహం ఎలాంటిదంటే
శ్రీకృష్ణుడు కుచేలుడితో చేసినంత
ఎల్లప్పుడూ మన మంచి కోరుతూ
మన అండే వుండి
మరచిపోకుండా మైమరచిపోయే
మన చెలిమి
చెదిరిపోని కలలను
చెంతకు చేర్చే గొప్ప త్యాగశీలి
తరతరాలకు ఆదర్శ ప్రాయం మన స్నేహం
ఎప్పుడు వీడనంటుంది మన స్నేహం
ఎప్పటికీ మరణం లేనిది మన చెలిమి...

(హ్యాపీ ఫ్రెండ్షిప్ డే)
- స్వామి (ఎఏబిఈఓడి)..

# ప్రభుత్వ పాఠశాలలో బోరు డ్రిల్లింగ్ మిషన్‌కు పూజా కార్యక్రమం

## కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు, కూన సత్యం గౌడ్

**కూకట్పల్లి, నేటిధాత్రి :**
ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల హైదర్ నగర్ తెలుగు మీడియం కూకట్పల్లి మండలంలో నూతన పాఠశాల భవన నిర్మాణం పనుల యందు బోరు డ్రిల్లింగ్ మిషన్ కు పూజా కార్యక్రమాలు చేస్తున్న కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు కూన సత్యం గౌడ్ శేర్లింగంపల్లి కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్, స్థానిక నాయకులు ఎండి ఖదీర్ భాయ్,సిందం శ్రీకాంత్, సాథ మాధవి, పర్వీన్ బి,విష్ణు,సాదా దానయ్య, మహాదేవ్ వర్క్ ఇన్స్పెక్టర్ జిహెచ్ఎంసి కూకట్పల్లి కాలనీ పెద్దలు తదితరులు కార్యక్రమం లో పాల్గొన్నారు.



# తల్లిపాలు బిడ్డకు అమృతంలాంటివి

## అంగన్వాడి టీచర్ బండ సుజాత

**చేర్యాల, నేటిధాత్రి :**
తల్లి పాలలో వ్యాధి నిరోధక శక్తి, కాల్షియం అధికంగా ఉంటుందని, అలాగే తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానమని, పుట్టిన అరగంటలోపు బిడ్డకు తల్లిపాలు తాగించాలని అంగన్వాడి టీచర్ బండ సుజాత అన్నారు. తల్లిపాల వారోత్సవాల సందర్భంగా శనివారం మండలంలోని రాంపూర్ గ్రామంలోని అంగన్వాడి సెంటర్లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ సుజాత మాట్లాడుతూ..9 నెలల గర్భవతులకు, బాలింతలకు, రెండు సంవత్సరాల లోపు పిల్లల తల్లులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా పుట్టిన పాపకు ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే తాగించాలని, ఎలాంటి ద్రవపదార్థాలు తాగించ వద్దని ,బిడ్డకు అవసరమైన విటమిన్స్, మినరల్స్ తల్లిపాలలో లభిస్తాయన్నారు. కొందరు తల్లులు



సౌదర్యం తగ్గుతుందని, ఉద్యోగ రీత్యా మరికొందరు, పాశ్చాత్య సంస్కృతితో మరికొంతమంది పుట్టిన బిడ్డలకు పాలు ఇవ్వకుండా పోతపాలు అలవాటు చేయడం సరికాదన్నారు.
ఈ కార్యక్రమంలో, ఏఎన్ఎం సుహాసిని, రమ్య, ఉపాధ్యాయుడు వేణు, ఆశ వర్కర్ భారతి, ఆయా విజయ,గర్భిణీలు,బాలింతలు, పాల్గొన్నారు.

# రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ రాసిన చట్టాలు, శాసనాలే నేడు దేశాన్ని నడిపిస్తున్నాయి

## జిల్లా సీనియర్ సివిల్ జడ్జి న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి జయరాం రెడ్డి

**భూపాలపల్లి, నేటిధాత్రి :**
భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ పద్నాలుగు చెప్పినట్టుగా చట్టం ముందు అందరూ సమానమే అని అసమానతలు లేని జీవితాలను అలవాటు చేసుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా సీనియర్ సివిల్ జడ్జి న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి జయరాం రెడ్డి అన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జంగేడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య తిథిగా హాజరయిన జడ్జి మాట్లాడుతూ విద్యార్థి దశలో ఉన్నటువంటి కాలం చాల విలువైనదని దాన్ని సక్రమంగా వాడుకొని చదువుకోవాలని, వ్యసనాలకు దూరంగా వుండాలని అన్నారు. రేపటి పని ఈరోజు చేయి ఈరోజు పని ఇప్పుడే చేయి అన్న సామెతను మనస్సులో నాటుకొని కాలాన్ని సద్వినియోగం




చేసుకోవాలన్నారు. జులై ఒకటి నుండి కొత్త చట్టాలు అమలులోకి వచ్చాయని జడ్జి తెలిపారు. పిల్లలంటే ఎదుగుతున్న మొక్కల్లాంటి వారని, వారు చట్టాలపై అవగాహన కలిగివుండాలనే ఉద్దేశంతో న్యాయ అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం అని జడ్జి అన్నారు.
ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఎన్. చిన్నయ్య పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిలువేరు అశోక్ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ మెరుగు రవీందర్ డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కంప అక్షయ అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ జి. ప్రియాంక జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు కే. దామోదర్ సఖి సెంటర్ అడ్మినిస్ట్రేటర్ గాయత్రి చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ వెంకటస్వామి జిల్లా మిషన్ కోఆర్డినేటర్ అనూష చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ జి. తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# లక్కీడ్రాలో గెలుపొందిన మహిళలకు బహుమతులను అందజేసిన ఏఎస్పి

**వేములవాడ, నేటిధాత్రి :**
వేములవాడ బస్సు డిపో ఆధ్వర్యంలో డీలక్స్ బస్సులలో ప్రయాణం చేసే మహిళలకు గిఫ్ట్ స్కీం ప్రవేశపెట్టగా, లక్కీ డ్రా ద్వారా పేర్లు తీసి, మహిళ ప్రయాణికులకు బహుమతులను ఏఎస్పి శేషాద్రిని రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టీసీ బస్సులో ప్రయాణం సురక్షితమని ఏఎస్పి శేషాద్రిని రెడ్డి అన్నారు.మరియు మహాలక్ష్మి స్కీం వర్తించే బస్సులలో ప్రయాణించే ప్రయాణికులకు గిఫ్ట్ స్కీం వర్తిస్తుందని దీనిని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో



డిపో మేనేజర్ శ్రీనివాస్ ట్రాఫిక్ సూపర్వైజర్ సత్యనారాయణ ఆఫీస్ సూపర్డెంట్ సత్యనారాయణ పిఆర్ఓ శ్రీనివాస్ యాదవ్ బస్సు పాస్ శ్రీనివాస్ మల్లేశం మరియు డ్రైవర్లు కండక్టర్లు తోపాటు ఆర్టీసీ సిబ్బంది ఉన్నారు

# గాంధీ నగర్‌లో ఇండస్ట్రియల్ పార్కు శంకుస్థాపన

## మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి, సీతక్క

**భూపాలపల్లి, నేటిధాత్రి :**
గణపురం మండలం గాంధీనగర్ లో ఇండస్ట్రియల్ పార్క్ నకు శంకుస్థాపన చేసిన రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దిద్దుళ్ల శ్రీధర్ బాబు, దనసరి అనసూయ సీతక్క, వరంగల్ పార్లమెంట్ సభ్యులు కడియం కావ్య, వర్ధన్నపేట ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, కే ఆర్ నాగరాజు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే. పాల్గొని ఇండస్ట్రియల్ పార్కు శంకుస్థాపన చేసినారు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆధ్వర్యంలో బహిరంగ సభ ఏర్పాటు చేయగా ఈ సభకు మంత్రులు హాజరైనారు అనంతరం ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ మా బాధ్యతల్లో భాగంగా ఎక్కడ కూడా విస్మరించకుండా 7 నెలల నుండి ఒక్క అడుగు తరువాత ఒక్క అడుగు వేస్తూ అభివృద్ధి చేస్తున్నాం. భూపాలపల్లి జిల్లాలో నీటి వనరులు,ఖనిజ సంపద ఉంది.. భూపాల పల్లి జిల్లా లో రెండు బ్యారేజీల ఉన్నాయి,గత ప్రభుత్వం లో వాటి ద్వారా భూపాలపల్లి ,మంథని నియోజక వర్గానికి ఒక్క ఎకరమైన నీరందించారా అశాస్త్రీయ బద్ధంగా బ్యారేజి కడితే కుంగిపోవడం మీరందరూ చూశారు. కాంగ్రెస్ పార్టీ ఏదో కుట్ర చేశారు అని మాట్లాడుతున్నారు. డిసెంబర్ 7 తేదీన ప్రమాణ స్వీకారం చేసి అధికారులను ప్రజల వద్దకు తీసుకెళ్లడం కోసం క్యాబినెట్ ముందుకు సాగింది. 9వ తేదీన మహిళలకు ఉచిత బసు ఏర్పాటు చేశాం 63 కోట్ల ప్రయాణాలు మహిళా సోదరి మణులు చేశారు. మంత్రి సీతక్క ,సీఎం రేవంత్ రెడ్డి మహిళలను లక్షలాది కారులను చేస్తా అంటే ప్రతి పక్షాలు నవ్వారు.కోటి మందిని స్వశక్తి మహిళా గ్రూపు సభులు గా చేర్చి మహిళాను లక్షయధికారులు చేయడానికి ప్రణాళికలు రూపొందించారు మీ శాసన సభ్యులు ఇక్కడ పారిశ్రామికంగా అభివృద్ధి చెందడానికి ఎంతో కష్టపడ్డాడు. కలక్టర్ తో మాట్లాడి భూమి ఏర్పాటు చేసి నన్ను సంప్రదించారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సంకల్పంతో మేము శంకుస్థాపన చేసినాము నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన జరుగుతుంది. 200 పరిశ్రమలను ఏర్పాటుకు చేస్తాం మొట్టమొదటి పరిశ్రమ శంకుస్థాపన చేస్తాం. ఐటీ రంగ ఉద్యోగులు కూడా సాఫ్ట్ వేరే కంపెనీలు కావాలని కోరుతున్నారు. ఐటీ నిపుణులతో సంపార్దించి కార్య కారణ చేస్తాం సీతక్కసత్తన్న నా నియోజకవర్గంల వెనుక బడిన ప్రాంతం ఈ ప్రాంతాల అభివృద్ధికి కలిసికట్టుగా పనిచేస్తాం. మేము 6 గ్యారేంటీలు చెప్పినం మేం ముందుకు పోతున్నాం. ప్రతి నియోజక వర్గంలో ఇందిరమ్మ ఇల్లు త్వరలో ఇవ్వబోతున్నం.. రైతులకు 31 వేల కోట్ల రూపాయలు రెండు విడతలలో ఋణ మాఫీ చేసి లక్ష,లక్ష యాభై వేల రూపాయల ఋణ మాఫీ చేశాం ప్రజలు ఇచ్చిన వాగ్దానాలను కట్టుబడి ఈ ప్రభుత్వం ఉంది గత ప్రభుత్వం పది సంవత్సరాల లో ఎలాంటి కార్యక్రమాలు చేపట్ట లేదు ధరణి నీ ప్రక్షాళన చేస్తామని చెప్పం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నాయకత్వములో ప్రక్షాళన చేస్తున్నాం. నాయకుల చుట్టూ ,అధికారుల చుట్టూ రైతులు తిరగకుండా చూస్తాం ప్రతి నియో



జకవర్గ కేంద్రంలో మినీ పారిశ్రామిక పార్కు ను ఏర్పాటు చేయాలని మంత్రి సీతక్క కార్యచరణ చేపట్టబోతున్న మహిళల పేరిట , ఈ రాష్ట్రం పేరిట బ్రాండింగ్ ను సైతం ఏర్పాటు చేస్తబోతున్నం. ములుగు ,భూపాలపల్లి ప్రాంతానికి సాగు నీటి అవసరాలు తీర్చడానికి ప్రణాళికలు రూపొందిస్తాం. అతి త్వరలో ఇరిగేషన్ మంత్రితో మాట్లాడి డి పి ఆర్ తయారు చేస్తాం. 35 వేల ఎకరాలకు, గ్యాప్ ఆయకట్టు కు సంబంధించి ఆలోచన చేస్తాం. రాష్ట్ర యువతకు నైపుణ్యం పెంచడానికి ఒక గొప్ప ఆలోచనలో భాగ్నెగ్ యంగ్ ఇండియా స్కిల్ ఇండస్ట్రీని హైదరాబాదులో ఏర్పాటు చేయబోతున్నాం. మెరుగైన నైపుణ్యాన్ని కల్పించడానికి పనిచేస్తాం.. సింగరేణి, జెన్ కో,పారిశ్రామికంగా ఉన్నది ఒక మాస్టర్ ప్లాన్ ద్వారా నియోజక వర్గాన్ని అభివృద్ధి చేస్తాం జిల్లాను ,నియోజక వర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతం. పోడు భూముల సమస్యలు రాకుండా చూడాలని అటవీ అధికారులకు ,పోలీసులకు న్యాయ పరణగా వ్యవహరించాలని ఆదేశాలు ఇచ్చాం. ఈ కార్యక్రమంలో ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాశ్ రెడ్డి పిసిసి మెంబర్ చల్లూరు మధు కాంగ్రెస్ పార్టీ నాయకులు అప్పం కిషన్ బుర్ర కొమురయ్య గండ్ర సత్యనారాయణ రావు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తెలంగాణ గ్రామీణ బ్యాంకులో సరైన సౌకర్యాలు కల్పించాలని కోరుతున్న ఖాతాదారులు

**జైపూర్, నేటిధాత్రి:**
జైపూర్ మండలంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంకులో ఖాతాదారులకు సరైన సౌకర్యాలు లేక బ్యాంకు పని మీద వచ్చిన వారు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. బ్యాంకు సేవలు వినియోగించుకోవడానికి వచ్చిన వయోవృద్ధులు, రైతులు,మహిళలు, పురుషులు కనీసం కూర్చోవడానికి సరిపోయినన్ని కుర్చీలు లేక నిలబడడానికి చోటు లేక ఉదయం బ్యాంకుకు వచ్చిన సమయం నుండి గంటల తరబడి ఫ్యాన్స్ కూడా పనిచేయక పరిస్థితిలో ఉక్కపోతలో నిల్చోని నిల్చోని నిరాశకు లోనవుతున్నారు. బ్యాంకులు నడవడానికి ముఖ్యకారణం అయిన ఖాతాదారుల పట్ల, వారి కనీస సదుపాయాల పట్ల ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించటం చాలా దురదృష్టకరమని వినియోగదారులు వాపోతున్నారు. బ్యాంకు సేవల కొరకు వచ్చే వారి పట్ల మర్యాదగా




నడుచుకుంటూ వారికి అందించవలసిన కనీస సౌకర్యాలు కూర్చోవడానికి కుర్చీలు, త్రాగునీరు, సేదతీర్చు గాలి, లావాదేవీల ప్రక్రియ తెలియని వారికి ఓపికగా తెలియజెప్పి వారి పని అయ్యేలా చూసుకునే విధానం, ఇలాంటి విషయాలతో పాటు ఇతర సమస్యలు ఏమైనా ఉన్నాయా అని తెలుసుకుని, సదరు తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ ఖాతాదారుల సదుపాయాల పట్ల శ్రద్ధ చూపించి రైతులకు,ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని ఖాతాదారులు కోరుతున్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించాలి

## మంత్రులు శ్రీనివాస్ రెడ్డి ,శ్రీధర్ బాబు, సీతక్క

**భూపాలపల్లి, నేటిధాత్రి :**
ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందించాలని రాష్ట్ర రెవిన్యూ, సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర పరిశ్రమలు, ఐటి శాఖ మంత్రి దుదిళ్ల శ్రీధర్ బాబు, రాష్ట్ర పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి ధనసరి అనసూయ సీతక్క తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో 3 కోట్ల 60 లక్షల రూపాయలతో నిర్మించిన ఔషధాలు భద్రపరచు గోదాం, 27 లక్షలతో నిర్మించిన వైద్యాధికారుల క్యాంటీన్ ను పార్లమెంట్ సభ్యులు డా కడియం కావ్య, శాసనసభ్యులు గండ్ర సత్య నారాయణ రావు తో కలిసి ప్రారంభించారు.
అనంతరం వైద్యాధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో పేదలకు కార్పోరేట్ వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి అభివృద్ధికి ప్రతిపాదనలు పంపాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. రోగనిర్ధారణకు సిటీ స్కాన్ ఎంఆర్ఐ, ప్రొఫెసర్లు నియామకనికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆసుపత్రి ప్రాంగణంలో నీళ్లు నిలువ లేకుండా ఆధునికరణ చేసి మొక్కలు పెంచి అహ్లాదకరంగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. వైద్య సేవలు కొరకు వరంగల్, హైదరాబాద్ వంటి పట్టణాలకు వెళ్లకుండా ఇక్కడే పూర్తిస్థాయిలో మెరుగైన నాణ్యమైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచించారు. ములుగు, మంథని



ప్రాంత ప్రజలు వైద్య సేవలకు వస్తుంటారని కార్పొరేట్ వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. సిబ్బంది ఖాళీల వివరాల నివేదిక అందజేయాలని ఆదేశించారు. పూర్తిస్థాయిలో సూపర్ స్పెషాలిటీ సేవలు అందించాలని అన్నారు. మహిళల వైద్య సేవలకు ప్రసూతి వైద్యులు నియమాకానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. నిరుపేదలకు ప్రభుత్వ వైద్యశాలలో మెరుగైన వైద్య సేవలు అందించడం లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని వారు పేర్కొన్నారు. ప్రభుత్వం విద్య వైద్యానికి పెద్దపీట వేస్తున్నదని మంత్రులు తెలిపారు. ఆసుపత్రికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పనకు అవసరమైన నిధులను తక్షణమే డిఎంఎఫ్టి నిధులను మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఆస్పత్రిలో పరిశుభ్రత లోపించిందని ఆసుపత్రి అభివృద్ధికి చర్యలు చేపట్టాలని, శాసన సభ్యులు, జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్, ఇతర అధికారులు నిరంతరం ఆసుపత్రులను తనిఖీ చేస్తూ వైద్య సేవలను పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాలు నిరుపేదలు అధికంగా నివసించే మన జిల్లాలో వైద్య సేవల్లో ప్రజలకు ఎలాంటి లోటుపాట్లు రావొద్దని వైద్యాధికారులను ఆదేశించారు. ప్రజలు ఎప్పుడూ మన సేవలను గుర్తించుకుంటారని ఇటీవల చేపట్టిన బదిలలో కొందరు టీచర్లు బదిలీ అయి వెళ్లిపోతుంటే విద్యార్థులు బాధపడటం గమనించామని, అదే రీతిలో వైద్య సిబ్బంది కూడా పనిచేసి ప్రజల మనలను పొందాలని సూచించారు. వైద్య వృత్తి చాలా పవిత్రమైనదని ప్రజలు మీ సేవలను ఎప్పుడు గుర్తుంచుకుంటారని, వారు మద్దతు, ఆశీర్వాదం మీకు ఉంటుందని తెలిపారు. వృత్తికి అర్థం, పరమార్థం తేవాలని పేర్కొన్నారు.
ఈ సమావేశంలో టిజిఐఎస్ ఎస్ చైర్మన్ శ్రీమతి నిర్మల జగ్గారెడ్డి, ట్రేడ్ యూనియన్ చైర్మన్ ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే, పర్యవేక్షకులు డాక్టర్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉన్న ఊరిలోనే ఉపాధి కల్పించండి

## కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసిన మాజీ ఎంపీటీసీ తునికి మల్లయ్య

**వేములవాడ (రూరల్), నేటిధాత్రి :**
వేములవాడ అర్బన్ మండలంలోని రుద్రారం గ్రామంలో ముంపు గ్రామాల నిర్వాసితుల కొరకు ఉన్న ఊరిలోనే పని కల్పించాలని కలెక్టర్ కు వినతి పత్రం శనివారం సమర్పించారని మాజీ ఎంపిటిసి తునికి మల్లయ్య ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం తో పాటు ముంపు గ్రామాల ప్రజలు ఉపాధి కోసం ఇతర గ్రామాలకు వెళ్లి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కొన్ని సందర్భాల్లో ప్రాణాలను సైతం కోల్పోయారని, ఉన్న ఊరిలో ముంపు గ్రామాల ప్రజలకు ఉపాధి చూపించాలని కోరుతూ గత కొద్ది రోజుల క్రితం కలెక్టర్ కు వినతి పత్రం



అందజేశామని తెలిపారు. ఈ విషయంపై కలెక్టర్ స్పందించి ముంపు గ్రామాల ప్రజలు తమ సొంత ఊరిలోనే ఉపాధి హామీ పనులు చేసుకునేలా అవకాశం కల్పించారు. దీనికి సంబంధించిన అధికారులకు ఆదేశించారు. కార్యక్రమంలో తునికి వెంకటి, తునికి మహేష్, రమేష్, గుండెల్లి హనుమాన్లు, ఊరగొండ వేణు, ఎన్ ప్రశాంత్ పాల్గొన్నారు.

# నిధులు మంజూరు చేయాలని మంత్రి శ్రీధర్ బాబుకు వినతి పత్రం

## పూసాల శశికాంత్

**కాటారం, నేటిధాత్రి :**
విలాసాగర్ గ్రామ అభివృద్ధి పనుల కు నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు పూసాల శశికాంత్ వినతి పత్రం అందజేశారు. గ్రామంలో సైడ్ డ్రైనేజీ, త్రాగునీరు లేక గ్రామ ప్రజలు



ఇబ్బందులు పడుతున్నారని, వీలసాగర్ గ్రామానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని మంత్రి శ్రీధర్ బాబును కోరినట్లు తెలిపారు. గ్రామ అభివృద్ధికి మంత్రి శ్రీధర్ బాబు సానుకూలంగా స్పందించినట్లు శశికాంత్ పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. శశికాంత్ వెంట గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు..

# వ్యవసాయ అధికారికి సమాచార హక్కు చట్టం దరఖాస్తు అందజేత



**నేటిదాత్రి, కథలాపూర్ :** చింతకుంట గ్రామానికి చెందిన వేముల కృష్ణ అనే యువకుడు మండల వ్యవసాయ అధికారి యోగితకు సమాచార హక్కు చట్టం దరఖాస్తు శనివారం అందించారు. కథలాపూర్ మండలంలో రైతు బీమా పథకం ఎంతమందికి ఇచ్చారో వివరాలు తెలపాలన్నారు. ఎన్ని దరఖాస్తులు వచ్చాయి...ఎంతమందికి పథకం ద్వారా ఎన్ని డబ్బులు ఇచ్చారు. అన్ని వివరాలు సమగ్రంగా ఇవ్వాలని సమాచారం హక్కు చట్టం దరఖాస్తు ద్వారా కోరారు.

# స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం విజయవంతం చేయాలి

## మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు

**పరకాల, నేటిధాత్రి :**
పరకాల మండలంలోని నాగారం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నాగారంలో విద్యార్థుల కు"స్వచ్ఛధనం పచ్చదనం "అంశం మీద వ్యాస రచన పోటీ నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో పరకాల మండల అభివృద్ధి అధికారి ఆంజనేయులు పాల్గొని విజేతలకు స్వంతంగా బహుమతులను అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఈ నెల 5వ తేదీ నుండి 9వ తేదీ వరకు స్వచ్ఛధనం పచ్ఛధనం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అందులో ప్రతి ఒక్కరూ బాగస్వాములై విజయవంతం చేయాలని కోరారు.పరిసరాలు పచ్చగా పరిశుభ్రంగా



చేయడం ద్వారా మనల్ని ఆరోగ్య వంతంగా పరిసరాలను అందంగా తయారు చేయడానికి వీలైనంత అవకాశం ఉన్నచోట చెట్లను నాటాలని ఉద్బోదించారు. ఈ కార్యక్రమలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నామాని సాంబయ్య,ప్రాధమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు దగ్గు తిరుపతిరావు,ఉపాధ్యాయులు బాసాని రాజు,రాజేందర్, రజిత, రోజారామని,మేనకా విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# యుద్ధ నౌకలను మోహరిస్తున్న అమెరికా

**న్యూఢిల్లీ, నేటిధాత్రి:**
హమాస్ రాజకీయవేత్త ఇస్మాయిల్ హనియా హత్య నేపథ్యంలో.. ఇజ్రాయిల్‌పై దాడికి ఇరాన్ సిద్ధమవుతున్నది. ఈ వారాంతంలో భారీ అటాక్ చేసే అవకాశాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో మధ్యప్రాశ్చ్య ప్రాంతంలో యుద్ధ నౌకలను అమెరికా(%ఖూ వీఅశ్రీఊఖతీఎ రాష్ట్రఅజూం%) మోహరిస్తున్నది. టెహ్రాన్ చేపట్టే దాడులను తిప్పికొట్టేందుకు అమెరికా ప్లాన్ వేస్తున్నట్లు తెలుస్తోంది. మిడిల్ ఈస్ట్‌లో యుద్ధనౌకలు, ఫైటర్ జెట్స్‌ను అమెరికా మోహరిస్తున్నది. అమెరికా సిబ్బందిని, ఇజ్రాయిల్‌ను డిఫెండ్ చేయాలన్న ఉద్దేశంతో పెంటగాన్ ఈ చర్యలకు దిగింది. బాలిస్టిక్ మిస్సైల్ డిఫెన్స్ క్రూయిజర్లు, డెస్ట్రాయర్లను కూడా అమెరికా మోహరిస్తున్నట్లు పెంటగాన్ అధికారులు చెప్పారు. టెల్ అవీవ్‌లో ఉన్న ఇండియన్ ఎంబసీ శుక్రవారం ఓ అడ్వైజరీ రిలీజ్ చేసింది. భారతీయులంతా అప్రమత్తంగా ఉండాలని సూచించింది. సేఫ్టీ ప్రోటోకాల్స్‌కు కట్టుబడి ఉండాలని పేర్కొన్నది. ఎంబసీకి చెందిన సోషల్ మీడియా ఎక్స్ అకౌంట్‌లో అడ్వైజరీ పోస్టు చేశారు. ఇజ్రాయిల్, ఇరాన్ మధ్య ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో ఈ ప్రకటన జారీ చేశారు. ఇద్దరు సీనియర్ హమాస్ నేతలతో పాటు హిజ్‌బుల్లా కమాండర్‌ను కూడా చంపిన ఘటన నేపథ్యంలో భారతీయ ఎంబసీ ఈ ప్రకటన ఇచ్చింది. టెలిఫోన్ నెంబర్లను కూడా రిలీజ్ చేశారు.

## అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు



**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:**
క్యాతనపల్లి మునిసిపాలిటీ పరిధిలోని 17వ వార్డు విద్యానగర్ ఏరియాలో గల అంగన్వాడి కేంద్రంలో స్థానిక వార్డు కౌన్సిలర్ రామిడి ఉమాదేవి -కుమార్ లు తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తల్లిపాల ప్రాముఖ్యత గురించి అంగన్వాడి కేంద్రానికి వచ్చిన పిల్లల తల్లులకు అవగాహన కల్పించినట్లు పేర్కొన్నారు. బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టాలని తెలిపారు. ఆరు నెలల పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమం చేపట్టడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ అనిత, ఏఎన్ఎం రాజేశ్వరి, ఆశా వర్కర్ కృష్ణకుమారి, గర్భిణీ స్త్రీలు, బాలింతలు పాల్గొన్నారు.

## నూతన అధ్యక్షుడు ప్రకాష్ గుప్తకు జయకుమార్ గుప్త శుభాకాంక్షలు



**కూకట్పల్లి, ఆగస్టు, నేటిధాత్రి:**
జగద్గిరిగుట్ట ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షుడిగా ఐదవ సారి ఎన్నికైన పార్శి ప్రకాష్ గుప్తకు అవోపా మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఎల్లకొండ జయకుమార్ గుప్త శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో సంఘం మాజీ ప్రధాన కార్యదర్శి తెరల శ్రీనివాస్ గువుతా, కన్యకా పరమేశ్వరి మాత ఆలయ అధ్యక్షుడు రమేష్ గుప్త సంఘం సభ్యులు చంద్రశేఖర్ గుప్త తదిత రులు పాల్గొన్నారు.

## పాలకవర్గం ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు



**నిజాంపేట , నేటిదాత్రి:**
మెదక్ జిల్లా నిజాంపేట మండలం పరిధిలోని నందిగామ గ్రామ పంచాయతీ కార్యదర్శి హుస్సేన్ కు పాలకవర్గ ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు సమావేశం జరిపారు ఈ సందర్భంగా పాలకవర్గ సభ్యులు మాట్లాడుతూ మాట్లాడుతూ కార్యదర్శి మా గ్రామానికి అన్ని విధాలుగా సేవలు అందించారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పాలకవర్గం, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## కమలా హారిస్‌తో డిబేట్‌కు ఓకే చెప్పిన ట్రంప్



**డేస్క్, నేటిధాత్రి:**
అమెరికా అధ్యక్ష ఎన్నికలు ఈ ఏడాది నవంబర్ 5న జరగనున్న విషయం తెలిసిందే. రిపబ్లికన్ పార్టీ తరఫున మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బరిలోకి దిగుతున్నారు. అదేవిధంగా డెమోక్రటిక్ అభ్యర్థిగా భారత సంతతి అమెరికన్ కమలా హారిస్ పేరు కూడా ఖరారైంది. ఈ నేపథ్యంలో కమలా హారిస్‌తో ముఖాముఖి చర్చకు ట్రంప్ ఓకే చెప్పారు. సెప్టెంబర్ 4న వైస్ ప్రెసిడెంట్ కమలా హారిస్‌తో ప్రెసిడెన్షియల్ డిబేట్ నిర్వహించాలని ఫాక్స్ న్యూస్ చేసిన ప్రతిపాదనకు ట్రంప్ అంగీకరించారు. ఈ విషయాన్ని ట్రంప్ స్వయంగా వెల్లడించారు. సెప్టెంబర్ 4 బుధవారం నాడు కమలా హారిస్‌తో డిబేట్ చేయడానికి ఫాక్స్ న్యూస్ చేసిన ప్రతిపాదనకు తాను అంగీకరించినట్లు ట్రంప్ తెలిపారు. గతంలో ఏబీసీలో బైడెన్‌తో చర్చ జరిగిందని గుర్తు చేశారు. అయితే, ఆ డిబేట్ అనంతరం బైడెన్ అధ్యక్ష రేసు నుంచి తప్పుకున్నట్లు పేర్కొన్నారు. కాగా, జూన్ 27న రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్, డెమోక్రాట్ల అభ్యర్థి జో బైడెన్ మధ్య డిబేట్ జరిగిన విషయం తెలిసిందే. ఈ చర్చలో ఇరువురు నేతలూ ఒకరిపై ఒకరు తీవ్ర స్థాయిలో విమర్శలు చేసుకున్నారు. ఇక ఈ డిబేట్‌లో ట్రంప్‌దే పైచేయిగా కనిపించింది. దీంతో బైడెన్‌కు సొంత పార్టీ నుంచే విమర్శలు వచ్చాయి. ఆ తర్వాత అధ్యక్ష రేసు నుంచి తాను వైదొలుగుతున్నట్లు బైడెన్ ప్రకటించారు. అదే సమయంలో డెమోక్రాట్ల అభ్యర్థిగా ట్రంప్‌ను ఎదుర్కొనేందుకు కమలా హారిస్ బరిలోకి వచ్చారు. ఈ క్రమంలో ట్రంప్‌తో ముఖాముఖి చర్చకు తాను సిద్ధమేనని కూడా ప్రకటించారు. కానీ ట్రంప్ మాత్రం అందుకు అంగీకరించలేదు. డెమోక్రాట్లు తమ అధ్యక్ష అభ్యర్థిని అధికారికంగా నిర్ణయించే వరకూ వేచి చూస్తానని వెల్లడించారు. ఈ క్రమంలో నిన్న కమలా హారిస్‌ను అధ్యక్ష అభ్యర్థిగా డెమోక్రాటిక్ పార్టీ ఖరారు చేసింది. దీంతో హారిస్‌తో డిబేట్‌కు ట్రంప్ సై అన్నారు.

## సోమాలియాలో ఆత్మాహుతి దాడి



**అబ్దియాజ్, నేటిధాత్రి:**
సోమాలియా రాజధానిలోని బీచ్ వద్ద ఉన్న హెూటల్‌లో ఆత్మాహుతి దాడి జరిగింది. ఆ దాడిలో 32 మంది మృతిచెందారు. అనేక మంది గాయపడ్డారు. సూసైడ్ బాంబర్, ఓ గన్‌మెన్.. బీచ్ లొకేషన్‌లో అలజడి సృష్టించారు. సుమారు 63 మంది గాయపడినట్లు పోలీసు ప్రతినిధి అదన్ హసన్ తెలిపారు. అబ్దియాజ్ జిల్లాలో జరిగిన అటాక్‌తో మృతదేహాలు చెల్లాచెదురుగా పడి ఉన్నాయి. అల్ షబాబ్ మిలిటెంట్లు ఈ దాడికి పాల్పడినట్లు తెలుస్తోంది. సోమాలియాలోని దక్షిణ, సెంట్రల్ ప్రదేశాల్లో అల్ షబాబ్ మిలిటెంట్ల ప్రాబల్యం ఎక్కువగా ఉంటుంది. ఆల్ ఖయిదాకు అనుబంధ సంస్థ అయిన అల్ షబాబ్ గత 20 ఏళ్ల నుంచి ఆ ప్రాంతంలో రక్తపాతం సృష్టిస్తోంది.

## యూత్ కాంగ్రెస్ ఎన్నికల బరిలో జిల్లెల్ల ఓదెల్ యాదవ్



**కాటారం, నేటిధాత్రి:**
యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో గంగారం గ్రామానికి చెందిన జిల్లెల్ల ఓదెల యాదవ్ కాటారం మండల అధ్యక్షుడిగా పోటీ చేస్తున్నారు. ఈనెల ఐదు నుండి సెప్టెంబర్ 5 వరకు ఆన్లైన్ పద్ధతిలో ఎన్నికలు జరగనున్నవి. ఈ సందర్భంగా ఓదెలు యాదవ్ మాట్లాడుతూ మండల అధ్యక్షులుగా ఆశీర్వదించి గెలిపించినట్లయితే అందరికీ అందుబాటులో ఉంది పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు . ఆన్లైన్ ప్రక్రియ ద్వారా ఎన్నుకోబడే ఈ అధ్యక్ష పోటీల్లో కార్యకర్తలు అందరూ తనకు మద్దతుగా యువకులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ప్రోత్సహించాలని, ఆన్లైన్ ద్వారా తనకు ఓటు వేయించి అత్యధిక మెజార్టీతో వచ్చేలా చూడాలని కోరారు...

## 5 వేల కిలోమీటర్ల దూరం నుంచి సర్జరీ!



**బీజింగ్, నేటిధాత్రి:**
సుమారు 5 వేల కిలోమీటర్ల దూరం నుంచి చైనాకు చెందిన ఓ వైద్యుడు ఓ రోగికి ఊపిరితిత్తుల కణతి తొలగింపు సర్జరీని విజయవంతంగా పూర్తిచేశారు. ఆపరేషన్ దాదాపు గంట సేపు సాగింది. టెలి మెడిసిన్, రోబోటిక్ సర్జరీలో ఇది కీలక ముందడుగుగా భావిస్తున్నారు. షాంఘైలోని హౌషాన్ దవాఖానకు చెందిన ప్రముఖ సర్జన్ డాక్టర్ లీవీ, టెలికమ్యూనికేషన్ టెక్నాలజీని ఉపయోగించి తన ఆఫీసు నుంచే రోబోటిక్ సర్జికల్ సిస్టమ్ ద్వారా ఈ ఆపరేషన్ నిర్వహించారు.

## రైతు బీమా దరఖాస్తు కు చివరి తేదీ ఆగస్టు 5

➤తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం

➤జిల్లా కార్యదర్శి కత్తుల భాస్కర్ రెడ్డి




**చేర్యాల నేటిధాత్రి:**
చేర్యాల మండల పరిధిలోని రైతులు 18 సంవత్సరాల నుంచి 59 సంవత్సరాలు లోపు ఉన్న రైతులు రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలని సిద్దిపేట జిల్లా రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి కత్తుల భాస్కర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు బీమా రైతుకు ఎంతో భరోసాని అన్నారు. ఒక రైతు అకాల మరణము లేదా సహజ మరణం చెందినప్పుడు రైతు యొక్క కుటుంబం విధిన పడుద్దని ఉద్దేశంతో సర్కారు ఈ పథకాన్ని తీసుకురావడం జరిగింది. ప్రభుత్వమే జీవిత బీమా ఎల్ఐసి కి ప్రీమియం చెల్లించి మృతి చెందిన రైతు కుటుంబాలకు ప్రమాద బీమా సొమ్మును అందజేస్తుంది. ప్రతి సంవత్సరం ప్రభుత్వమే రెన్యువల్ చేస్తుంది అందువల్ల ఒక్కసారి మనం రైతు బీమా కు దరఖాస్తు చేసుకుంటే మళ్లీ మళ్లీ చేయవలసిన అవసరం లేదు. ఎన్ని శివార్లలో భూమి ఉన్నప్పటికీ ఏదో ఒక శివారులో రైతు బీమాకు దరఖాస్తు చేస్తే సరిపోతుంది రైతు బీమా రైతుకెంతో ఆధారము. గతంలో రైతు బీమా కు దరఖాస్తు చేసుకున్న రైతులు తమ ఆధార్ కార్డులో మార్పులు బ్యాంకు ఖాతాలో మార్పులు లేదా నామిని చనిపోతే పేరు మార్పు కోసం దరఖాస్తు చేసుకోవచ్చన్నారు . రైతు బీమా ఫారంలో వివరాలు నింపి పట్టాదారు పాస్బుక్ జిరాక్స్, పట్టాదారు ఆధార్ కార్డు జిరాక్స్, నామిని ఆధార్ కార్డు జిరాక్స్ జత చేసి స్వయంగా రైతు వేదికకు వెళ్లి సంబంధించిన వ్యవసాయ విస్తరణ అధికారి కే అందజేసి రైతు బీమా నమోదు చేసుకోవాలని సూచించారు.

## రాత్రంతా ఏనుగుల మందే మా కుటుంబాన్ని కాపాడింది



**డేస్క్, నేటిధాత్రి:**
కేరళ లోని వయనాడ్ జిల్లాలో రెస్క్యూ ఆపరేషన్ ముమ్మరంగా కొనసాగుతోంది. ఇప్పటికే 350కి పైగా మృతదేహాలను రెస్క్యూ టీమ్స్ వెలికి తీశాయి. మరో 250 మంది ఆచూకీ ఇప్పటికీ లభ్యం కాలేదు. దాంతో వారి కోసం రెస్క్యూ ఆపరేషన్ నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ప్రమాదం నుంచి బయటపడిన సుజాత అనినంచిర అనే మహిళ తన కుటుంబాన్ని ఏనుగుల మంద కాపాడిన విషయాన్ని మీడియాతో పంచుకున్నారు. మాది చూరల్‌మాలా గ్రామం. ఆ రోజు రాత్రి అకస్మాత్తుగా వరద వచ్చింది. ఒకవైపు నుంచి కొండచరియలు దొర్లి వచ్చాయి. వరదలో మా ఇల్లు కొట్టుకుపోయింది. భయంతో మేం ప్రాణాలు కాపాడుకునేందుకు కొండపైకి వెళ్లాం. అక్కడ చిమ్మచీకటిగా ఉంది. ఏమీ కనిపించడం లేదు. కొద్ది నిమిషాలకు తేరిపార చూస్తే మా పక్కనే ఏనుగుల మంద ఉన్నది. వాటికి మాకు ఒక మీటర్ దూరం మాత్రమే ఉన్నది. ఒక్కసారిగా గుండె గుబేల్‌మన్నది. కిందకు వెళ్తే వరదలు. పైన ఉంటే ఏనుగులు.' అంటూ ఆమె తమ పరిస్థితిని వెల్లడించారు. ఇంకా ఆమె కొనసాగిస్తూ.. 'మాకు ఏం చేయాలో అర్థం కాలేదు. భయపడుతూనే ఏనుగులను వేడుకున్న. 'మమ్మల్ని ఏమి చేయవద్దు. ఈ రాత్రికి ఇక్కడే ఉండనివ్వండి.' అని చేతులెత్తి మొక్కుకున్నా. ఏనుగులు కూడా వరద ప్రవాహాన్ని చూసి భయంగానే కనిపించాయి. మమ్మల్ని అర్థం చేసుకున్నాయి. అందుకే తెల్లవారేదాకా మాకు కాపలాగా ఉన్నాయి. రాత్రంతా వాటి కాళ్ల దగ్గరే మేం ఉన్నాం. రెస్క్యూ టీమ్స్ వచ్చే వరకు అవి మా పక్కనే ఉన్నాయి' అని సుజాత చెప్పారు.

## చిల్కానగర్ మరియు ఉప్పల్ డివిజన్ ప్రజలకు ఆషాడ మాస బోనాల పండుగ శుభాకాంక్షలు



**ఉప్పల్, నేటిధాత్రి:**
చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ ఉప్పల్ మరియు చిల్కానగర్ డివిజన్ ప్రజలకు ఆషాడ మాస బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఆషాడ మాస బోనాల పండుగను పురస్కరించుకొని ప్రతి ఒక్కరూ తమ కుటుంబ సభ్యులతో కలిసి బోనాల పండుగ జరుపుకోవాలని, ఆ అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని అన్నారు.

## వివాహంపై చైనాలో డిగ్రీ కోర్సు!



**బీజింగ్, నేటిధాత్రి:**
చైనాలోని సివిల్ అఫైర్స్ విశ్వవిద్యాలయం సరికొత్త డిగ్రీ కోర్సును ప్రకటించింది. వివాహాలకు సంబంధించిన పరిశ్రమలు, సంస్కృతి గురించి ఈ కోర్సులో బోధించనున్నట్లు వెల్లడించింది. ఈ రంగంలో నిపుణులను తయారు చేయనున్నట్లు తెలిపింది. మ్యారేజ్ సర్వీసెస్ అండ్ మేనేజ్‌మెంట్ పేరుతో ఈ కోర్సు సెప్టెంబరు నుంచి ప్రారంభమవుతుందని వివరించింది. కుటుంబ సలహాలు, అత్యంత విలాసవంతమైన వివాహ వేడుకల ప్రణాళిక, సంబంధాలను కుదర్చడం వంటివాటి గురించి బోధించనున్నట్లు తెలిపింది. దేశంలోని 12 ప్రావిన్సుల నుంచి 70 మంది అండర్‌గ్రాడ్యుయేట్ విద్యార్థులకు ఈ కోర్సులో ప్రవేశం కల్పించనున్నట్లు ప్రకటించింది.

# ఉత్తరమా నీ వెక్కడ కనిపించని ఉత్తరం కనుమరుగైన పోస్ట్ కార్డ్







♦ అప్పట్లో పోస్ట్ మ్యాన్ కోసం ఎదురు చూపులు ఇప్పుడు స్మార్ట్ ఫోన్ పైనే అందరి చూపులు.

♦ అమ్మా పోస్ట్ అన్న పిలుపుకోసం ఎదురుచూసే మళ్ళీ ఆరోజులు వస్తాయా.

**కొల్చారం,( మెదక్), నేటిధాత్రి:**

ఒకప్పుడు మన గల్లిలోకి పోస్ట్ మ్యాన్, కాకి బట్టలు తొడుక్కుని సైకిల్ ను తోసుకుంటూ బుజానికో బట్టసంచి చేతిలో పేపర్స్ తో తయారు చేయబడిన ఉత్తరాలు పట్టుకుని వస్తుంటే తనకేసి చూసే వారం మనమంతా మాకు ఏదైనా ఉత్తరం వచ్చిందా అంటూ. కోటిరూపాయలు పెట్టినా దొరకని ఆనందం తను పోస్ట్ అంటూ పిలిచే పిలుపులో దొరికేది. మన ఇంటి ముంగిట నిలచి. మనకు ఒక ఉత్తరం ఇస్తే చాలు మనలో ఆ ఆనందం అంతా ఇంతా కాదు. ఎక్కడో కంటికి కనిపించని పిలిస్తే వినపించని దూరాన ఉన్న మన చుట్టాలు మనస్వంత వారు గౌరవమైన పదాలతో మొదులు పెడుతూ శ్రీయుత గౌరవనీయులైన పెద్దలకు పాదాలకు నమస్కరిస్తూ. మేము ఇక్కడ క్షేమము మీరు అక్కడ క్షేమమేనా అన్న చిన్న అక్షరపు ముక్క మనలో చెప్పలేనంత ఆనందం కలిగిస్తుంది. ఆ లెటర్ లో ఉన్న పదాలు చదివే వారి పెదాల నుండి తియ్యనైన ఆ అక్షరాలు వడివడిగా జాలువారుతుంటే అందరం తన చుట్టూ ముట్టి విని సంబరపడి పోయేవారము. ఒరే వెళ్ళారా అక్క బావకు లెటర్ వ్రాయాలి. మన చుట్టాలకు లెటర్ వ్రాయాలి పోస్ట్ ఆఫీసు కి వెళ్లి ఒక లెటర్ తెచ్చిపెట్టు. ఇదిగో అలాగే మిగిలిన పైసలతో నీవు ఏదైనా కొనుక్కో అంటూ మన పెద్దలు చిల్లర డబ్బులు మనజేబులో పెట్టేవారు అధికుడా ఒక పేపర్ లో గట్టిగా చుట్టి ఒకవేళ ఆ డబ్బులు ఎక్కడో పడి పోయావి అని మనం ఒక్కమాట చెప్తే. ఇంట్లో ఉన్న కట్టే స్తంభాలకు కట్టేసి కంట్లో కారం చల్లి ఒక పల్చటి కర్రతో బాధే వారు. అప్పట్లో డబ్బుకు అంత ఇబ్బంది మరి.. ఈ మాట పక్కన పెడితే. ఇంట్లో నాన్న ఇచ్చిన ధబ్బులు తీసుకుని. మనం పోస్ట్ ఆఫీసు కి వెళ్ళి ఒక ఉత్తరం కొనుగోలు చేసి నాన్నకు తెచ్చిఇస్తే. మనకు వచ్చిన ఉత్తరానికి బదులు ఉత్తరం వ్రాస్తూ. మేము కూడా క్షేమంగానే ఉన్నాము పెద్దలకు మరియు అక్కబావ పాద పద్మములకు నమస్కరిస్తూ అంటూ ఉత్తరం వ్రాయడం మొదులు పెట్టి. ఆ ఉత్తరానికి చింత చెట్ల నుండి సేకరించిన గమ్ము లేదా ఇంట్లో అన్నం మెతుకులు పూసి దాన్ని మూసేసి. పోస్ట్ ఆఫీస్ ముందు నోరు తెరుచుకుని నిల్చున్న ఒక ఎర్రటి డబ్బాలో ఉత్తరం వేసేవారము. అదీగాక సారు మేము ఇందులో ఉత్తరం వేసాము ఎప్పుడు ముడుతుంది అని అడిగే వారము. పోస్ట్ మ్యాన్ మాట్లాడుతూ ఒక వారం పట్టొచ్చు అనేసరికి. మనం మొఖం డళ్ళుగా పెట్టుకుని ఆ...వారమా అంటూ నిరాశ చెందే వారము. నిజంగా చెప్పాలంటే ఆరోజుల్లో మన చిన్న తనంలో కేవలం 25. పైసలు కార్డు ఒక్కరూపాయి ఇన్ల్యాండ్ లెటర్ కొనుగోలు చేసి ఇంకు కక్కే పెన్నుతో లెటర్ వ్రాస్తే వచ్చే ఆనందం అంతా ఇంతా కాదు. మరి ఇప్పుడు అంతా సెల్ ఫోన్ మహిమ వాట్సప్ మేసేజ్ లు మన కావల్సిన వారికి స్మార్ట్ ఫోన్ ద్వారా వీడియో కాల్స్ వారు ఏడు సముద్రాలు దాటిపోయినా మన ముందే ఉన్నట్టు ముచ్చట్లు మాటామంతీ గంటల కొద్దీ కబుర్లు. మళ్ళీ ఆరోజులు వస్తాయా. అందమైన అనుభూతుల్ని అనుభవాలను చిన్నప్పుడు ఆడుకునే ఆటపాటలు ఇలా అన్నిటినీ ఒక్కొక్కటిగా మింగేస్తున్న ఈ స్మార్ట్ ఫోన్ మాయలో పడ్డ మనం మేలుకునేదెప్పుడు.

# ఏసీబీ వలలో చిక్కిన అవినీతి రెవెన్యూ అధికారి



**ఎద్దపల్లి జిల్లా, నేటిధాత్రి:**
పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ తాసిల్దార్ కార్యాలయంలో ఓ రైతు నుండి 10.000 ల రూపాయలు లంచం తీసుకుంటుండగా బినామీ విఆర్ఏ విష్ణు, తాసిల్దార్ డ్రైవర్ అంజద్ తాసిల్దార్ జహేద్ పాషాను ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. గత కొన్ని రోజులుగా తమను లంచాలతో వేధిస్తున్నారని రైతు ఫిర్యాదు మేరకు ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించి పట్టుకోవడం జరిగిందని పలువురు తెలిపారు.

# మంత్రులను కలిసిన గ్రీన్ ఫీల్డ్ హైవే భూబాధిత రైతులు



**చిట్యాల, నేటిధాత్రి:**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం లోని నవాబుపేట గ్రామ రైతులు శనివారం రోజున భూపాలపల్లి నియోజక వర్గ పర్యటన నిమిత్తం వచ్చిన మంత్రులను గణపురంలో కలిసిన భూభాధిత రైతులు. నవాబుపేట గ్రామం గుండా పోతున్న గ్రీన్ ఫీల్డ్ హై లో భూమి కోల్పోతున్న రైతులు మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు, సీతక్క లను కలిసి భూమికి ఎకరా కోటి రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులు కసిరెడ్డి రత్నాకర్ రెడ్డి, బిల్ల సత్యనారాయణ రెడ్డి, భీముడి అమరేందర్, రాంచందర్, చెక్క నర్సయ్య మరియు నేరెళ్ల సమ్మయ్య పాల్గొన్నారు.

# విజృంభిస్తున్న విష జ్వరాలు

- ఆస్పత్రుల్లో పెరుగుతున్న రోగులు
- గ్రామాల్లో లోపించిన పారిశుద్ధ్యం
- నామమాత్రంగా పల్లెల్లో వైద్య శిబిరాలు
- జాగ్రత్తలు పాటించాలంటున్న వైద్యులు



**వేములవాడ రూరల్, నేటిధాత్రి:**
గత కొన్ని రోజులుగా ఎడతెరపి లేకుండా వర్షాలు కురిసి తగ్గడంతో వాతావరణంలో మార్పులు సంభవించి, గ్రామాలు, పట్టణాల్లో పారిశుధ్యం పేరుకుపోవడంతో సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్నాయి. డెంగీ, మలేరియా, జ్వరాలు విస్తరించడంతో ఆస్పత్రులన్నీ రోగులతో కిటకిటలాడుతున్నాయి. డెంగీ, మలేరియా జ్వరాలతో గ్రామీణ ప్రాంత ప్రజలు వణికిపోతున్నారు. దగ్గు, జలుబుతో పాటు ఇతర లక్షణాలు ఉండటంతో అనేక మంది ఆస్పత్రులను ఆశ్రయిస్తున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు.
వేములవాడ రూరల్ మండలంలో ని ఒక్క మర్రిపల్లి గ్రామంలో 12 మంది డెంగీ కేసులతో పలు ప్రైవేట్ ఆసుపత్రుల్లో అడ్మిట్ ఉన్నట్లు సమాచారం

### గ్రామాల్లో ఇదీ పరిస్థితి..

గ్రామాల్లో అసలే అంతంత మాత్రంగా ఉన్న పారిశుధ్యం వర్షాలకు మరింత దిగజారింది.
డ్రైనేజీలు లేవు. దీంతో వర్షపు నీరు రోడ్లపైకి వచ్చి వీధులు దుర్వాసన వెదజల్లుతున్నాయి. గుంతలమయమైన రోడ్లలో మురుగునీరు నిలిచి మడుగులను తలపిస్తున్నాయి. మరోపక్క ఎక్కడపడితే అక్కడ చెత్తాచెదారం నిండిపోయింది. వీటన్నిటి వల్ల దోమలు పెరిగిపోయి సీజనల్ వ్యాధులు వ్యాపిస్తున్నాయి. పరిస్థితి ఇలా ఉంటే సీజనల్ వ్యాధుల నియంత్రణకు పంచాయతీల్లో చేస్తున్న పనులు శూన్యమనే చెప్పాలి. దోమల నివారణ కోసం బ్లీచింగ్ చల్లడం, ఫాగింగ్ వంటివి కూడా చేయడం లేదన్న విమర్శలు వస్తున్నాయి. మేజర్ పంచాయతీల్లో సైతం ఇదే పరిస్థితి ఉంది. ఇప్పటికైనా అధికారులు గ్రామీణ ప్రాంతాలపై దృష్టి సారిస్తే సీజనల్ వ్యాధులు, విష జ్వరాలను తరిమికొట్టవచ్చు.

### గ్రామాల్లో నామమాత్రంగా వైద్య శిబిరాలు..

వేములవాడ రూరల్ గ్రామాల్లో విస్తారంగా వర్షాలు కురవడం, వాతావరణంలో మార్పులు చోటు చేసుకోవడంతో గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు సీజనల్ వ్యాధుల భారిన పడుతున్నారు. వర్షాకాలం ఆరంభంలోనే గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాల్సిన వైద్యాధికారులు నేటికి నామ్‌కే వాస్తేగా పల్లెల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు ఇప్పటికే మర్రిపల్లి గ్రామంలో మలేరియా, డెంగీ కేసులు నమోదయ్యాయి. ఇప్పటికైనా గ్రామాల్లో పూర్తిస్థాయిలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలను అప్రమత్తం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. దీనికి తోడు గ్రామపంచాయతీ పాలకమండలి పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టిసారించి వ్యాధుల నియంత్రణకు కృషి చేయాల్సిన అవసరం ఉంది.

# జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో

## కనగర్తి పాఠశాల క్రీడా కారుల విజయ కేతనం

▶▶ ఈ నెల 7 న జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక



**ఓదెల(పెద్దపల్లి జిల్లా), నేటిధాత్రి:**
శనివారం జరిగిన పెద్దపల్లి జిల్లా స్థాయి అథ్లేటిక్ క్రీడా పోటీల్లో ఓదెల మండలం కనగర్తి క్రీడా కారులు బంగారు పథకాలతో విజయ దుందుభి మోగించారు. 7 తేదీ న హైదారాబాద్ సరూర్ నగర్ స్టేడియం వేదిక గా జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనడానికి అర్హత సాధించారు. ఒకే గ్రామం నుండి ఇంత మంది క్రీడా కారులు బంగారు పతకాలు సాధించడం తో రానున్న రోజుల్లో కనగర్తి గ్రామం క్రీడా కారుల కర్మాగారం కనుంది అని అథ్లేటిక్ అసోసియేషన్ సెక్రటరీ కొమ్ము గట్టయ్య ప్రశంసించారు.
గోల్డ్ మెడల్స్
14
%అక్షయ్ కార్తీ ఓల్లె కిడ్స్ జావెలిన్ ,గోల్డ్ మెడల్
కొలిపాక అక్షర కిడ్స్ జావెలిన్ ,గోల్డ్ మెడల్
ముద్దమల్ల అజయ్ 400మీ రన్ ,గోల్డ్ మెడల్
16
పెండెం అభినయ శ్రీ 400మీ రన్ ,గోల్డ్ మెడల్
వేల్పుల అక్షయ జావెలిన్ త్రో ,గోల్డ్ మెడల్
సైండ్ల శివ మణి జావెలిన్ త్రో ,గోల్డ్ మెడల్
సిల్వర్ మెడల్స్
ముద్దమల్ల అజయ్ కుమార్ కిడ్స్ జావెలిన్ ,సిల్వర్
దామ రిషి చరని కిడ్స్ జావెలిన్,సిల్వర్
రాయిల్ల రామ్ చరణ్ జావెలిన్ ,సిల్వర్ మెడల్స్ సాధించారు. దాసరి పద్మ - హనుమయ్య జడ్ పి హెచ్ ఎస్ కనగర్తి పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయి లో 6 మెడల్స్ సాధించడం పాఠశాల కు గర్వకారణంగా ఉంది అన్న ప్రధానోపాధ్యాయులు వై. రమేష్ , క్రీడా కారులకు వ్యాయామ ఉపాధ్యాయుడు శ్రీ విష్ణు లకు శుభాకాంక్షలు తెలిపారు. మండలానికి పథకాలు సాధించిన విద్యార్థులకు మరియు వ్యాయామ ఉపాధ్యాయుడు శ్రీ విష్ణుకి మండల విద్యాధికారి రాజయ్య శుభాకాంక్షలు తెలిపారు. గ్రామం లో క్రీడల పట్ల విద్యార్థులు యువతరం కనబరుస్తున్న ఆసక్తి ని చూస్తే రానున్న రోజుల్లో జాతీయ స్థాయి క్రీడల్లో కూడా గ్రామం పేరు వినపడేలా సాధన చేసి గ్రామ కీర్తిని పెంచాలి అని అన్నారు.

# మండపల్లి లో బోనాల సంబరాలు



**తంగళ్ళపల్లి, నేటిధాత్రి:**
తంగళ్ళపల్లి మండలం మండపల్లి గ్రామంలో బోనాల పండుగ సందర్భంగా మండపల్లి సరస్వతి విద్యానికేతన్ హైస్కూల్లో బోనాల పండుగ చేయడం జరిగింది ఈ సందర్భంగా మన తెలంగాణ సాంస్కృతిక సంప్రదాయాలకు అనుగుణంగా ఈరోజు మన పాఠశాల విద్యార్థులు బోనాల పండుగ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కొక్కుల శ్రీనివాస్. పాఠశాల బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# డి ఆర్ డి ఓ ఆర్టికల్చర్ సందర్శించారు



**నిజాంపేట, నేటిధాత్రి:** మెదక్ జిల్లా నిజాంపేట మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో డి ఆర్ డి ఓ శ్రీనివాస్ రావు చల్మెడ హార్టికల్చర్ ను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూగర్భ జలాలు పెరిగేందుకు పంపాండ్స్ ఎంతో మేలు చేస్తాయని పేర్కొన్నారు. అనంతరం మామిడి తోటను పరిశీలించి తగు సలహాలు సూచనలు చేశారు. మామిడి తోటలలో ఎప్పటికప్పుడు లేత ఆకులను తొలగించాలని తెలిపారు.

# సమస్యలను పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు



**కూకట్పల్లి, నేటిధాత్రి:** సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శిస్తే సహించబోనని ఎమ్మె ల్యే మాధవరం కృష్ణారావు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసారు. కూకట్ పల్లి నియోజకవర్గంలోని అల్లా పూర్ డివి జన్లో స్థానిక కార్పొరేటర్ సబిహా గౌసు ద్దీన్ తో పాటు మున్సిపల్, జలమండలి, ఇరిగేషన్ విభాగాల అధికారులతో కలిసి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పాద యాత్ర నిర్వహించి సమస్యలు తెలుసు కున్నారు. ఇందులో భాగంగా డివిజన్లోని యూసఫ్ నగర్ , సబ్దర్ నగర్, రాజీవ్ గాంధీ నగర్లో పర్య టించి స్థానికులు, సంక్షేమ సంఘాల ప్రతినిధులను అడిగి ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ ప్రజలు సమ స్యలతో అల్లడిల్లిపోతున్నా అధికారులు మాత్రం పట్టించుకోవట్లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. యూసఫ్ నగర్ , సబ్దార్ నగర్లో డ్రైనేజీలు పొంగిపొర్లు పోవడం, రోడ్లు సరిగా లేకపోవడం, సమయా నికి త్రాగు నీరు రాకపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే అధికారులు సమస్యల పరిష్కారానికి చర్యలు తీసు కోవాలని ఆదేశాలు జారీ చేశారు. రాజీవ్ గాంధీ నగర్ లో వర్షాలు వచ్చిన పుడు డ్రైనేజీలు పొంగి పొర్లడం ఇళ్లలోకి మురు గునీరు వర్షపునీరు వచ్చి చేరడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడు తున్నార ని రాజీవ్ గాంధీ నగర్ నుండి మైసమ్మ చెరువుకు అనుసం ధానంగా పైప్ లైన్ ఏర్పాటు పనులు వేగవంతం చేయాలని అధికారులకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సూ చించారు. పైప్ లైన్ నిర్మాణంతో మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. అధికా రుల పనులకు స్థానికులు అడ్డు పడరాదని, లింక్ రోడ్ల నిర్మాణం కోసం స్థలం వదిలి పైప్ లైన్ నిర్మాణం పూర్తి చేయాలని రాజీవ్ గాంధీ నగర్, సబ్దార్ నగర్ లల్లో కరెంటు పోల్స్ ఏర్పాటు చేయాలనీ అధికారులకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సూచిం చారు. ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్ర మంలో వాటర్ వర్క్స్, జిహెచ్ ఎంసి ఎలక్ట్రికల్ అధికారులు లక్ష్మి నారా యణ, ప్రకాష్, రంజిత్, భాస్కర్ నాయకులు గౌసుద్దీన్, ఐలయ్య, వీరారెడ్డి, దుర్గ, రమేష్ , సంపత్ రెడ్డి ,రియాజ్, హమీద్, నాగరా జు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహాలను ధ్వంసం చేస్తున్న దుండగులను కఠినంగా శిక్షించాలి

♦ ఏవైఎస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య డిమాండ్.



**చిట్యాల, నేటిధాత్రి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని జిల్లా చిట్యాల మండల కేంద్రంలో శనివారం రోజున అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు సరిగొమ్ముల రాజేందర్ అధ్యక్షతన సంఘం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య మాట్లాడుతూ భారత రత్న బాబా సాహెబ్ అంబేద్కర్ కుల మతాలకు అతీతంగా అన్ని వర్గాలకు చెందిన ప్రజలను ఆలోచించి భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు రాకుండా భారత రాజ్యాంగాన్ని రచించిన ఆ మహనీయుడే బాబా సాహెబ్ అంబేద్కర్ గారని చెప్పారు. నాటి నుంచి నేటి వరకు ఆ మహనీయుడు రచించిన భారత రాజ్యాంగం ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొనసాగిస్తుంటే దేశ వ్యాప్తంగా ఆయన విగ్రహాలను ధ్వంసం చేయడం సిగ్గు చేటు అని తెలిపారు. గతంలో విగ్రహాలను ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించక పోవడం వల్ల ఇటీవల నిర్మల్ జిల్లా నర్సాపూర్ మండలంలో గల గొల్లమడ గ్రామంలి లో అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేశారని చెప్పారు . సంబంధించిన అధికారులు వారిని గుర్తించి తక్షణమే చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా దళిత సంఘాల ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి గుర్రపు రాజేందర్, జిల్లా సాంస్కృతిక కార్యాదర్శి జన్నే యుగేందర్ మండల నాయకులు పుల్ల ప్రతాప్ గుర్రం తిరుపతి గడ్డం సదానందం తదితరులు పాల్గొన్నారు.

# వసతి గృహాల్లో మెస్ చార్జీలు కాస్మోటిక్ చార్జీలు పెంచాలి

▶▶ ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రేణుకుంట్ల ప్రవీణ్



**చిట్యాల, నేటిధాత్రి:**
అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహమును ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రేణుకుంట్ల ప్రవీణ్, జిల్లా నాయకులు రత్న రమాకాంత్ సందర్శించడం జరిగింది. పెరిగిన నిత్యవసరాల ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు అలాగే కాస్మోటిక్ చార్జీలు పెంచాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రేణుకుంట్ల ప్రవీణ్ తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్సీ హాస్టల్ వసతి గృహము నుండి విద్యార్థులు చదివే పాఠశాలకు మూడు కిలోమీటర్ల దూరంలో పాఠశాల ఉన్నది కావున విద్యార్థులకు ఉచిత బస్సు పాస్ నీ ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వం విద్యారంగానికి పెద్ద ఎత్తున నిధులు కేటాయించాలని ప్రవీణ్ కోరారు. ఎన్నికల ముందు 15 నుండి 20% వరకు నిధులు కేటా ఇస్తామని చెప్పి కేవలం ఏడు శాతం మాత్రమే నిధులు కేటాయించడం జరిగిందన్నారు. రాష్ట్ర బడ్జెట్ ను సవరించి విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలని కోరారు. సంక్షేమ హాస్టల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

# ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు జై భీమ్./నమస్కారం

♦ మృతి చెందిన కుటుంబాలను పరామర్శించిన ధర్మ సమాజ్ పార్టీ నాయకులు




**చిట్యాల, నేటిధాత్రి:**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం నవాబుపేట గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మట్టేవాడ సమ్మయ్య మరియు మట్టేవాడ గట్టయ్య కుటుంబాలను పరామర్శించి, మనోధైర్యంగా ఉండాలి అని చెప్పడం జరిగింది. అదేవిధంగా ధర్మ సమాజ్ పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని అన్నారు. ధర్మ సమాజ్ పార్టీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు కొత్తూరి రవీందర్ గారి సూచన మేరకు మృతి చెందిన కుటుంబానికి 25 కిలోల చొప్పున బియ్యం అందజేసమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు శీలపాక నాగరాజు, చిట్యాల శ్రీనివాస్ మండల నాయకులు పుల్ల అశోక్, నెరెళ్ల రమేష్, మట్టేవాడ కుమార్, పర్లపల్లి కుమార్, జిల్లెల్ల కుమార్ జిడి సురేష్, బండారి దశరథం తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య ధాత్రి



## ఈ ఆహారంతో అల్జీమర్స్ రిస్క్‌కు చెక్..!

వయసు పెరిగే కొద్దీ జ్ఞాపక శక్తి తగ్గడం, అల్జీమర్స్ సహా పలు వ్యాధుల ముప్పు పెరగడం ఆందోళన రేకెత్తిస్తుంటుంది. అయితే ఆరోగ్యకర జీవనశైలి, సమతులాహారంతో అల్జీమర్స్ సహా పలు వ్యాధుల ముప్పును నివారించవచ్చు.

ఆరోగ్యకర ఆహారం మెదడు ఆరోగ్యాన్నీ పదిలంగా ఉంచుతుంది. కచ్చితంగా ఈ ఆహారంతో వ్యాధులను నియంత్రించవచ్చనే హామీ లేకునా నిర్ధిష్ట ఆహార పదార్ధాలతో అల్జీమర్స్ ముప్పును తగ్గించవచ్చని నిపుణులు పేర్కొంటున్నారు.

ఇక అల్జీమర్స్‌తో పాటు శారీరక ఆరోగ్యానికి ఈ ఆహార పదార్ధాలను దైనందిన జీవితంలో భాగంగా చేసుకుంటే వయసు మీద పడే సమస్యను జాప్యం చేయడంతో పాటు దీర్ఘాయువు సొంతమవుతుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఇక అల్జీమర్స్ ముప్పునకు చెక్ పెట్టాలంటే ఈ ఆహార పదార్ధాలను తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు..



**ఫ్యాటీ ఫిష్ ,...బెర్రీస్‌జి..ఆకుకూరలు, కూరగాయలు...తృణధాన్యాలు, జీడిపప్పు, బాదం, వాల్‌నట్ పసుపు...బీన్స్, చిక్కుడు ...ఆలివ్ ఆయిల్...డార్క్ చాక్లెట్**

## వర్కవుట్స్‌కు ముందు ఈ ఆహార పదార్ధాలు బెస్ట్..!

వ్యాయామానికి ముందు మీరు ఏం తీసుకున్నారనేది మీ వర్కవుట్ సామర్ధ్యం సహా పలు అంశాలపై ప్రభావం చూపుతుందని నిపుణులు చెబుతున్నారు. ఖాళీ కడుపుతో వర్కవుట్స్ చేయరాదని, ఫిట్‌నెస్ లక్ష్యాలను అందుకోవాలంటే వర్కవుట్స్ ముందు ఆరోగ్యకర ఆహారం తీసుకోవాలి. మంచి పోషకాహారం శరీరానికి ఉత్తేజం ఇవ్వడంతో పాటు వ్యాయామ సామర్ధ్యాన్ని కూడా పెంచుతుంది.

కండరాలు దెబ్బతినే ముప్పును కూడా ఇది నివారిస్తుంది. ప్రీ వర్కవుట్ స్నాక్స్‌లో ప్రొటీన్, కార్బోహైడ్రేట్లు, కొవ్వుల మధ్య సమతూకం పాటించాలి. వీటి మధ్య సరైన బ్యాలెన్స్ పాటిస్తే శరీరానికి శక్తి సమకూరడంతో పాటు కండరాలు వృద్ధి చెందుతాయి.

ప్రీ వర్కవుట్ స్నాక్స్ కోసం పీనట్ బటర్‌తో యాపిల్, దానిమ్మ ఇతర సీడ్స్‌తో కూడిన పెరుగు, సబ్జా గింజలతో కొబ్బరి నీళ్లు, బాయిల్డ్ ఎగ్స్, బ్లాక్ కాఫీ వంటివి తీసుకోవచ్చు. ఇక వ్యాయామానికి ముందు



షుగర్, షుగర్ అధికంగా ఉన్న ఫుడ్స్, నూనె పదార్ధాలు, ప్రొటీన్ షేక్స్ (వీటిని వర్కువట్స్ అనంతరం తీసుకోవచ్చు), డైరీ డ్రింక్స్, కార్బోహైడ్రేట్లు అధికంగా ఉన్న ఆహార పదార్ధాలకు దూరంగా ఉండాలి.

## అరటి..ఆరోగ్య ప్రయోజనాలు అందించడంలో మేటి..!

బరువు పెరగాలనుకునేవారికి, ఆకలి తీర్చుకునేందుకు ఏ సమయంలోనైనా, ఎక్కడైనా సులభంగా తీసుకోదగిన అరటి పండు ఆరోగ్య ప్రయోజనాలనూ అందిస్తుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. అరటి పండు ఆరోగ్యకరమే కాకుండా పోషకాల గనిగా శరీరానికి తక్షణ శక్తిని సమకూరుస్తుంది. ఇందులో శరీరానికి అవసరమైన విటమిన్లు, మినరల్స్ సహా రోగనిరోధక శక్తిని మెరుగుపరిచే విటమిన్ సీ, మెదడు పనితీరుకు అవసరమైన విటమిన్ బీ6 లభిస్తుంది. బీపీని నియంత్రించి, గుండె ఆరోగ్యానికి మేలు చేసే పొటాషియం ఉంటుంది. ఇక జీర్ణ సమస్యలతో ఇబ్బందులు పడే వారికి అరటి పండు దివ్యౌషధమని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. అరటిలో ఉండే ఫైబర్ జీర్ణక్రియ సాఫీగా సాగేలా చూడటంతో పాటు కడుపుబ్బరం, వికారాలను తగ్గిస్తుంది. అరటిలో ఉండే గ్లూకోజ్, ఫ్రక్టోజ్, సుక్రోజ్ వంటి సహజసిద్ధమైన చక్కెరలు తక్షణ శక్తిని సమకూర్చడంతో పాటు వర్కవుట్స్‌కు ముందు, పర్ఫెక్ట్ స్నాక్‌గానూ ఈ వండర్ ఫ్రూట్ పనికొస్తుంది.



## వ్యాయామంతో తగ్గనున్న స్ట్రోక్ ముప్పు

మెదడుకు అకస్మాత్తుగా రక్త సరఫరాలో అడ్డంకులు ఏర్పడినప్పుడు స్ట్రోక్ ముప్పు తలెత్తుతుంది. రక్తసరఫరాలో బ్లాకేజ్ (ఇస్కిమిక్ స్ట్రోక్), బ్లీడింగ్ (హమరేజిక్ స్ట్రోక్) వంటి సమస్యలతో స్ట్రోక్ ముంచుకొస్తుంది. ఈ సందర్భాల్లో మెదడుకు ఆక్సిజన్, పోషకాల సరఫరా నిలిచిపోవడంతో మెదడు దెబ్బతినడం, మెదడు కణాలు దెబ్బతినడం జరుగుతుంది. స్ట్రోక్స్ ప్రాణాంతకమే కాకుండా దాని ప్రభావం మెదడు, శరీర అవయవాలపై తీవ్రంగా ఉంటుంది. ఇది స్ట్రోక్ ఎక్కడ తలెత్తింది, బ్రైన్ డ్యామేజ్ ఏ మేరకు జరిగిందనే దానిపై అది చూపే ప్రభావ తీవ్రత ఆధారపడి ఉంటుంది.

అయితే నిత్యం వ్యాయామం చేసేవారిలో అనేక ఆరోగ్య ప్రయోజనాలతో పాటు స్ట్రోక్ ముప్పును కూడా నివారించే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. ప్రతిరోజూ వ్యాయామం చేయడం ద్వారా మెదడు సహా శరీర భాగాలన్నింటికీ రక్తసరఫరా మెరుగుపడుతుంది. నిత్య వ్యాయామంతో స్ట్రోక్ ముప్పును తగ్గించే కారకాలను పరిశీలిస్తే..



**వ్యాయామంతో గుండె ఆరోగ్యం మెరుగు**
**బరువు నియంత్రణ**
**బీపీ నియంత్రణ**
**అదుపులో మధుమేహం**
**కొలెస్ట్రాల్ బ్యాలెన్స్**
**రక్త సరఫరా మెరుగుదల**
**వాపు ప్రక్రియకు చెక్**
**ఒత్తిడి మటుమాయం**
**నూతన కణాలతో రక్తసరఫరా మెరుగుదల**

## తినరో భాగ్యము.. తర్బూజ!

ఈ వేసవిలో కూడా ఎండలు మండుతాయని వాతావరణ శాఖ అంచనాలు వేస్తున్నది. ఇంకేముంది.. వ్యాపారులు పందిళ్లు వేసుకుని మరీ షర్బత్‌లు, పండ్లరసాల అమ్మకాలు మొదలుపెడతారు. ఎన్నున్నా చల్లదనానికి తర్బూజకు సాటివచ్చే పండు లేదు అంటారు పోషకాహార నిపుణులు. మనం 'ఆహా' అంటూ ఆరగిస్తున్న ఎర్రెర్రటి, తియ్యతియ్యటి తర్బూజ శతాబ్దాలుగా ఎన్నో మార్పులకు లోనైంది.

అధ్యయనాల ప్రకారం తర్బూజ మూలాలు ఆఫ్రికా ఖండంలో ఉన్నాయి. అక్కడినుంచి మధ్యధరా దేశాలకు, ఇతర ఐరోపా ఖండ దేశాలకు చేరుకుంది. దక్షిణ ఆఫ్రికా దేశాల్లో పెరిగే సిట్రన్ మెలన్‌లను ఇప్పటి తర్బూజకు పూర్వీకులుగా భావిస్తున్నారు. పశ్చిమ ఆఫ్రికాలో దొరికే ఎగుసి మెలన్ మరో ప్రసిద్ధి తర్బూజ రకం. అయితే అక్కడి ప్రజలు పండు కోసం కాకుండా, విత్తనాల నిమిత్తం సాగుచేయడం ఆసక్తికరం. కాకపోతే తర్బూజ వన్య రకాలు కొంచెం చేదుగా ఉంటాయి. మళ్లీ తినబుద్ధికాదు. ఇంకొన్నేమో చప్పచప్పగా ఉంటాయి. అయినా సరే, ఆఫ్రికా ప్రజలు వీటి సాగును వదిలిపెట్టలేదు. నీళ్లు దొరకని సమయంలో భద్రంగా దాచుకున్న తర్బూజ రసాన్ని తాగి దాహార్తి తీర్చుకునేవారు. తర్వాత కాలంలో ఎంపికచేసిన కాయల విత్తనాలను సేకరించి.. ఇప్పుడు మనం తింటున్న తియ్యటి పండ్లుగా రూపాంతరం చెందించారు.

### వేల ఏండ్ల చరిత్ర..

ఈజిప్టు ప్రజలు తర్బూజను నాలుగువేల ఏండ్లకిందనే సాగు చేసినట్టు అక్కడి ప్రాచీన సమాధుల మీదున్న చిత్రాల్ని బట్టి తెలుస్తున్నాయి. అంతేకాదు సమాధుల్లో కూడా తర్బూజ ఆనవాళ్లు కనిపించాయి. మరణానంతర జీవిత ప్రయాణంలో తమ పూర్వీకులు దాహం తీర్చుకోడానికి పనికొస్తాయని అప్పటి ప్రజలు నమ్మేవాళ్లు. గ్రీకులు తర్బూజను 'పెపాన్' అని పిలుస్తారు. చిన్నపిల్లలకు గుండెపోటు వస్తే తర్బూజ తొక్కలను తల మీద ఉంచి చికిత్స చేసేవాళ్లు. గ్రీకులు తర్బూజను శరీరానికి చల్లదనాన్ని ఇచ్చే ఆహారంగా పరిగణించేవాళ్లు. ఈ విషయాన్ని ఇటలీకి చెందిన ప్లీని ది ఎల్డర్ తన 'హిస్టోరియా నేచురాలిస్' అనే పుస్తకంలో ప్రస్తావించాడు. తర్బూజ తెచ్చిన తగువు.. చల్లదనాన్ని ఇచ్చే తర్బూజ కేంద్రంగా రాజకీయాలు నడిచాయంటే మనం నమ్మలేం. 1856లో జరిగిన 'తర్బూజ దొమ్మీ' (వాటర్‌మెలన్ రాయట్) దీనికి మంచి ఉదాహరణగా నిలుస్తుంది. యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాలోని కాలిఫోర్నియా నుంచి బయల్దేరిన ఓ రైలు ఆ ఏడాది ఏప్రిల్ 15న మధ్య అమెరికా దేశం పనామా రాజధానికి చేరుకుంది. ఇక్కడ దిగిన ప్రయాణికుల్లో ఒకరు దగ్గర్లో ఉన్న పండ్ల దుకాణానికి వెళ్లారు. ఓ తర్బూజ ముక్క తీసుకున్నారు. కానీ, డబ్బులు చెల్లించడానికి ససేమిరా అన్నారు. వ్యాపారి డబ్బులు అడగటంతో.. ఆ అమెరికా ప్రయాణికుడు తుపాకీ తీశాడు. వ్యాపారి ఆవేశంగా తన దగ్గరున్న కత్తితో దాడికి వెళ్లాడు. ఈ సంఘటన చివరికి స్థానికులు, అమెరికన్ ప్రయాణికుల గొడవగా మారిపోయింది. ఈ ఘర్షణలో కొందరు మరణించారు, ఇంకొంతమంది గాయాలపాలయ్యారు.

### పాలస్తీనా పతాకంపైనా

%పాలస్తీనా ప్రజలకు తర్బూజ ఓ స్ఫూర్తినిచ్చే శక్తిమంతమైన చిహ్నం.



ఇజ్రాయెల్– హమాస్ యుద్ధాల్లో తర్బూజ ఓ రాజకీయ సాధనంగా మారింది. పశ్చిమ ఆసియా దేశం ఇజ్రాయెల్ 1967లో పాలస్తీనాకు చెందిన వెస్ట్‌బ్యాంక్, గాజా ప్రాంతాలను అదుపులోకి తెచ్చుకుంది. ఆ ప్రాంతాల్లో ప్రజలు పాలస్తీనా జెండా ఎగరేయకుండా నిషేధం విధించింది. దీంతో పాలస్తీనా ప్రజలు తమ జెండా రంగులైన ఎరుపు, నలుపు, తెలుపు, ఆకు పచ్చకు దగ్గరగా ఉండే తర్బూజ చిత్రాన్ని జెండాగా ఉపయోగించారు. ఇప్పుడు హమాస్–ఇజ్రాయెల్ దాడుల సందర్భంగా సోషల్ మీడియాలో 'తర్బూజ' పాలస్తీనాకు సంకేతంగా చక్కర్లు కొడుతున్నది. ఇలా, ఎన్నో పోషకాలతో నిండిన తర్బూజ చరిత్రపైనా తనదైన ముద్ర వేసింది.

### అనేక పోషకాలు

**తర్బూజలో 92 శాతం నీరే ఉంటుంది. పండుగా తిన్నా, జూస్ తాగినా తాజాదనాన్ని, ఉత్తేజాన్ని ఇస్తుంది.**
**విటమిన్–ఎ, సి పుష్కలంగా ఉంటాయి. రోగ నిరోధక శక్తిని, కంటిచూపును మెరుగుపరుస్తాయి. మంచి పోషణను అందిస్తాయి.**
**ఇందులో ఉండే లైకోపీన్ ఆరోగ్యకర కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది. రక్తపోటును అదుపులో ఉంచుతుంది.**
**తియ్యగా ఉన్నప్పటికీ తర్బూజలో క్యాలరీలు, కొవ్వులు తక్కువ. కాబట్టి బరువు, ఇతర సమస్యలను పట్టించుకోకుండా తినేయొచ్చు.**
**జీర్ణవ్యవస్థకు మేలుచేస్తుంది. మలబద్ధకాన్ని నివారిస్తుంది.**
**హైడ్రేటింగ్ గుణాలు ఉంటాయి కాబట్టి, తర్బూజ చర్మం ఆరోగ్యానికి ఎంతో మంచిది.**
**కొన్ని అధ్యయనాలు ఇది క్యాన్సర్‌ను నివారించగలదని పేర్కొన్నాయి. తర్బూజ శక్తి సామర్థ్యాలపై మరిన్ని అధ్యయనాలు జరుగుతున్నాయి.**

## ఈ ఆహారంతో ఫ్యాటీ లివర్ ముప్పునకు చెక్



ఆధునిక జీవనశైలితో మద్యం సేవించే వారితో పాటు మద్యం తీసుకోని వారిలోనూ (నాన్ ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్) ఫ్యాటీ లివర్ సమస్య పెరుగుతుండటం ఆందోళన రేకెత్తిస్తోంది. లివర్‌లో అధికంగా కొవ్వు పేరుకుపోవడం ద్వారా ఈ సమస్య ఉత్పన్నమవుతుంది. ఈ పరిస్థితి నివారించడం, నియంత్రించడంలో ఆహారం కీలక పాత్ర పోషిస్తుంది.

ఫ్యాటీ లివర్ వ్యాధి ముప్పును తగ్గించేందుకు ఆరోగ్యకర ఆహారాన్ని జీవనశైలిలో భాగం చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఈ ఆహారంలో ముఖ్యంగా పాలకూర వంటి యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సీ వంటి విటమిన్స్, మెగ్నీషియం వంటి మినరల్స్ అధికంగా ఉండే ఆకుకూరలు అధికంగా తీసుకోవాలి.

ఇవి లివర్‌లో ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గించడంతో పాటు శరీరంలో ఆక్సిడేటివ్ స్ట్రెస్‌ను నియంత్రిస్తాయి. ఇక ఒమేగా 3 ఫ్యాటీ ఆమ్లాలు అధికంగా ఉండే సాల్మన్, మాకెరెల్, సార్డినెస్ వంటి ఫ్యాటీ ఫిష్‌లు లివర్‌లో ఫ్యాట్ లెవెల్స్, ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గిస్తాయి. ఒమెగా 3 ఆమ్లాలు గుండె ఆరోగ్యానికి కూడా మేలు చేస్తాయి. ఇక ఒలెరుపిన్ వంటి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉండే ఎక్స్‌ట్రా వర్జిన్ ఆలివ్ ఆయిల్ కూడా లివర్ ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గిస్తాయి. ఇక ఈ పది ఆహారాలను డిన్నర్‌లో తీసుకోవడం ద్వారా ఫ్యాటీ లివర్‌ను నియంత్రించవచ్చు..

**ఆకుకూరలు ఫ్యాటీ ఫిష్ ఆలివ్ ఆయిల్ నట్స్, సీడ్స్ అవకాడో వెల్లుల్లి బెర్రీస్‌జి గ్రీన్ టీ పసుపు తృణధాన్యాలు**

## ఫోలేట్.. తీసుకుంటున్నారా?

ఫోలేట్‌ను విటమిన్ బి9 అని కూడా పిలుస్తారు. రోజువారీ పనులు, గర్భిణిగా ఉన్న సమయంలో పిండం అభివృద్ధిచెందడంలో, తల్లి రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయిలు తగినమోతాదులో ఉండటంలో ఫోలేట్ కీలకపాత్ర పోషిస్తుంది. ఇది తక్కువగా ఉంటే నాడులకు సంబంధించిన రుగ్మతలు వస్తాయి. మెదడు పనితీరు మందగిస్తుంది. ఫోలేట్ వివిధ ఆహార పదార్థాల నుంచి సహజంగానే లభిస్తుంది. ఇక విటమిన్ సప్లిమెంట్లు, ఫోర్టిఫైడ్ ఆహారాల్లో మాత్రం దీన్ని ఫోలిక్ యాసిడ్ రూపంలో జతచేస్తారు. అయితే, సహజమైన ఫోలేట్‌లా కృత్రిమ ఫోలిక్ యాసిడ్ శరీరంలో కలిసిపోదని కొందరి అభిప్రాయం.

కాబట్టి మనం తినే ఆహారంలోనే ఫోలేట్ ఎక్కువగా ఉన్నవాటిని ఎంచుకోవడం మంచిది. పాలకూర, తోటకూర, అవకాడో, పచ్చిబటాణీలు, బ్రసెల్స్ స్ప్రౌట్స్, బ్రకోలి, ఆవకూర, టమాటాలు, నారింజ, పల్లీలు, అంగూర్లు, పొప్పడి, అరటి పండ్లు, పచ్చసొనతో కూడిన గుడ్లు, జంతు మాంసంలో తినదగిన అవయవాలు (ఆర్గాన్ మీట్స్)



మొదలైన వాటిలో ఫోలేట్ దొరుకుతుంది. అయితే సేంద్రియమైనవి, హానికరమైన పురుగుమందుల అవశేషాలు లేని పదార్థాలు ఎంచుకోవాల్సి ఉంటుంది.

# పేదల సంక్షేమం లక్ష్యంగా కాంగ్రెస్ పాలన

**జయశంకర్ భూపాలపల్లి,నేటిధాత్రి:**
పేదోడి ఆలోచనకు అనుగుణంగా గాంధీనగర్ ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు చేస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ప్రజల దీవెనలతో రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని చెప్పారు. అభివృద్ధి, సంక్షేమం తమ ప్రభుత్వానికి రెండు రెండు కళ్లు, జోడెడ్ల లాగా సాగుతున్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పిన మాట ప్రకారం రైతు రుణమాఫీ, రైతు భరోసా, పంటకు ఇన్స్‌రెన్సు, విత్తనాలకు సబ్సిడీ ఇస్తూ రైతులను రాజులుగా చేస్తున్నామని వెల్లడించారు. శనివారం నాడు భూపాలపల్లి జిల్లాలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శ్రీధర్‌బాబు, సీతక్క పర్యటించారు. గాంధీనగర్ ఇండస్ట్రియల్ పార్క్‌కు శంకుస్థాపన చేశారు. వనమహోత్సవం కార్యక్రమంలో మంత్రులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మీడియాతో మాట్లాడుతూ.. ఎమ్మెల్యేలు కోరిన విధంగా భూములు సాగు చేసుకుంటున్న వారికి పట్టాలు ఇస్తామని తెలిపారు. ఈ నెల చివరి వరకు 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను యుద్ధ ప్రాతిపదికన ప్రతి గ్రామానికి ఇస్తామని ఉద్ఘాటించారు. కేసీఆర్ ప్రభుత్వంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ఇస్తామని ఇదిగో అదిగో అని మాయ మాటలు చెప్పి పదేళ్లలో కేవలం 1.50 లక్షల ఇళ్లను మాత్రమే కట్టిందని.. కానీ తమ ప్రభుత్వం మొదటి విడతలోనే 4.50 లక్షల ఇళ్లు కట్టిస్తుందని అన్నారు. కేంద్ర బ్జడెట్‌లో తెలంగాణ పేరు ఎత్తలేదని, రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేశారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ధరణి వల్లే బీఆర్ఎస్ కొంప మునిగిందన్నారు. ధరణితో అనేక కుటుంబాలు రోడ్డున పడ్డా.. ఇంకా బీఆర్ఎస్ నేతలకు సిగ్గు రాలేదని విమర్శించారు. అసెంబ్లీలో నిస్సిగ్గుగా ఇంకా ధరణిని సమర్థించు కుంటున్నారని విమర్శించారు. రైతును రాజు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షాన నిలబడుతుందన్నారు. ప్రభుత్వ భూముల్లో సాగుచేసే వారి వివరాలు సేకరించాలని కలెక్టర్‌కు మంత్రి ఆదేశించారు. త్వరలోనే సాగుచేసే అర్హులకు పట్టాదారు పాస్ పుస్తకాలు ఇస్తామన్నారు. రానున్న నెల రోజుల్లో 4.5 లక్షల ఇండ్లను మంజూరు చేస్తామన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఒక్క పథకాన్ని మీ గుమ్మానికి చేరుస్తామని చెప్పారు. భూపాలపల్లికి ఇండస్ట్రియల్ పార్క్ రావడం సంతోషకరమని మంత్రి సీతక్క తెలిపారు. ఉద్యోగాల వేటలో చాలా మంది ప్రజలు ఉపాధి కోసం పట్టణాలకు వెళ్తున్నారని చెప్పారు. మంత్రి శ్రీధర్ బాబు నాయకత్వంలో మారుమూల ప్రాంతాల్లో పరిశ్రమలు ఏర్పాటు చేస్తూ ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారని అన్నారు. వీటి వల్ల భూపాలపల్లి యువతకు ఉద్యోగావకాశాలు లభిస్తాయని వెల్లడించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ధరణిని తీసుకువచ్చి ఎందరినో ఇబ్బందులు పెట్టారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూమాతను తెచ్చి విజయవంతంగా ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. జాబ్ క్యాలెండర్ తెచ్చామని చెప్పారు. స్కిల్ ఇండియా ద్వారా యువతకు ఉద్యోగావకాశాలు
లభిస్తాయని అన్నారు. ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రుణమాఫీ జరిగిందని గుర్తుచేశారు. ఇప్పుడు రేవంత్‌డ్డి నాయకత్వంలో ఒకేసారి రూ. 2లక్షల రుణమాఫీ చేశామని మంత్రి సీతక్క పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలనను చూడలేకే బీఆర్ఎస్ నేతలు ధర్నాలు చేస్తున్నారని మంత్రి మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన మరుసటి రోజు నుండే బీఆర్ఎస్ నేతలు అక్కసు వెళ్లగక్కుతున్నారని విమర్శించారు. రుణమాఫీ చేస్తుంటే కూడా జీర్ణించుకోలేక పోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం బద్నాం చేయడమే లక్ష్యం గా పెట్టుకున్నారని చెప్పారు. బీఆర్ఎస్ నేతలు 7 లక్షల కోట్లు అప్పులు చేసి బయటపడ్డారని తెలిపారు. 10 ఏళ్లలో ఉద్యోగాలు ఇవ్వనీ బీఆర్ఎస్ ఇప్పుడు కొలువు కోసం కొట్లాడం సిగ్గుచేటన్నారు. ఉద్యోగాలు ఇవ్వకుండా ఇబ్బందులు పెట్టిన నాయకులే ఇప్పుడు ధర్నాలు చేయడం విడ్డూరమన్నారు. జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తే తట్టుకోలేక విమర్శలు చేస్తున్నారని విమర్శించారు. ధరణి వల్ల సామాన్యులు, పేద రైతులు చాలా ఇబ్బందులు పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ధరణిని భూమాతగా మారుస్తామంటే అడ్డుతగులుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భూపాలపల్లి జిల్లా ప్రజలకు ఈరోజు చాలా శుభపరిణామం అని అన్నారు. వర్షాలతో దెబ్బతిన్న రహదారుల నిర్మాణానికి 97 కోట్లు మంజూరు చేశామన్నారు.. త్వరలోనే ములుగులో స్థల సేకరణ చేసి ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేస్తామన్నారు. ఉద్యోగాలు కూడా పల్లెలలో ఎలా క్రియేట్ చెయ్యాగలమో మంత్రి శ్రీధర్ బాబు నేతృత్వంలో చేస్తామన్నారు. ప్రభుత్వ బాధ్యతలు విస్మరించకుండా అభివృద్ధి చేస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు వ్యాఖ్యానించారు. భూపాలపల్లి జిల్లాలో నీటి వనరులు, ఖనిజ సంపద ఉందని చెప్పారు. అశాస్త్రీయ బద్ధంగా మేడిగడ్డ బ్యారేజి కడితే కుంగిపోవడం ప్రజలంతా చూశారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఏదో కుట్ర చేసిందని బీఆర్ఎస్ నేతలు మాట్లాడటం సరికాదని చెప్పారు. అధికారు లను ప్రజల వద్దకు తీసుకెళ్లడం కోసం ప్రభుత్వం ముందుకు సాగుతుందని వివరించారు. అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ఏర్పాటు చేశామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. మంత్రి సీతక్క, సీఎం రేవంత్ రెడ్డి మహిళలను లక్షాధికారులను చేస్తామంటే ప్రతిపక్షాలు విమర్శలు చేశాయని మండిపడ్డారు. ఈ రోజు కోటి మందిని స్వశక్తి మహిళా గ్రూపు సభ్యులుగా చేర్చి మహిళలను లక్షాధికారులు చేయడానికి ప్రణాళికలు రూపొందిం చామని అన్నారు. ఎమ్మెల్యేలు ఇక్కడ పారిశ్రామికంగా అభివృద్ధి చెందడానికి ఎంతో కష్టపడ్డారని అన్నారు. 200 పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తామని అన్నారు. మొట్టమొదటి పరిశ్రమకు శంకుస్థాపన చేస్తామని చెప్పారు. ఐటీ రంగ ఉద్యోగులు కూడా జిల్లాల్లో సాఫ్ట్‌వేర్ కంపెనీలు కావాలని కోరుతున్నారని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. కాళేశ్వరం నిర్మించి భూపాలపల్లికి ఎకరాకు కూడ ఆనీరందించలేక పోయారని అన్నారు. ఈ జిల్లాలో ప్రాజెక్టులు ఉన్నా పనికిరాకుండా, ఈ ప్రాంత ప్రజలకు ఉపయోగ్ పడకుండా ఉన్నాయని అన్నారు. ఇంతకన్నా దౌర్భాగ్యం ఉంటుందా అని అన్నారు. పదేళ్ల పాటు చేయాల్సిన అరచకాలన్నీచేసి ఇప్పుడు కాంగ్రెస్ మంచి పనులు చేస్తుంటే విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు.

# 3 నెలల్లోగా ఎల్ఆర్ఎస్ ప్రక్రియ పూర్తి

**జయశంకర్ భూపాలపల్లి,నేటిధాత్రి:**
తెలంగాణ రాష్ట్రంలో నాలుగేళ్లుగా పెండింగ్‌లో ఉన్న లే అవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ (ఎల్ఆర్ఎస్) ప్రక్రియను 3 నెలల్లో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్లను రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆదేశించారు. శనివారం భూపాలపల్లి పర్యటనలో ఉన్న మంత్రి శ్రీనివాస్‌రెడ్డి అక్కడి కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నిబంధనలకు లోబడి ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను క్రమబద్ధీకరించాలని సూచించిన మంత్రి.. ప్రభుత్వ భూములను పరిరక్షించాల్సి ఉందని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం 2020 ఆగస్టు 31 నుంచి అక్టోబర్ 31 వరకు ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను తీసుకుంది. అప్పట్లో 25.70లక్షలు రాగా అందులో హెచ్ఎండీఏ పరిధిలో 3.58లక్షలు, జీహెచ్ఎంసీ పరిధిలో 1.06 లక్షలు, మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీల పరిధిలో 13.69 లక్షలు, గ్రామ పంచాయతీల్లో 6లక్షలు, అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ పరిధిలో 1.35లక్షలు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ దరఖాస్తుదారులు నాలుగేళ్లగా ఎదురు చూస్తున్నారని, వీటి పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్లను మంత్రి ఆదేశించారు. నిబంధనలను దృష్టిలో ఉంచుకుని భూముల క్రమబద్ధీకరణలో అక్రమాలకు తావులేకుండా ఎల్ఆర్ఎస్ ప్రక్రియను మూడు నెలల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ ప్రభుత్వంపై ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారన్న మంత్రి.. దళారుల ప్రమేయం లేకుండా సాధారణ ప్రజానీకానికి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. లక్షలాది కుటుంబాలకు లబ్ధి చేకూర్చే ఎల్ఆర్ఎస్‌ను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్‌లను ఆదేశించారు. నిబంధనల ప్రకారం మాత్రమే భూముల క్రమబద్ధీకరణ జరగాలని, ఎలాంటి అక్రమాలకు తావులేకుండా ఈ ప్రక్రియను మూడు నెలల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. తమ ప్రభుత్వం మీద ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని, మధ్య దళారుల ప్రమేయం లేకుండా సాధారణ ప్రజానీకానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ ప్రక్రియలో ముఖ్యంగా ప్రభుత్వ భూములు ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి పొంగులేటి ఆదేశించారు. ఇందుకోసం, జిల్లాల్లో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసుకోవాలని, సిబ్బంది కొరత ఉంటే ఇతర శాఖల నుంచి డిప్యూటేషన్‌పై తీసుకోవాలని, ప్రతిపాదనలు పంపిస్తే రెవెన్యూ శాఖ నుంచి సిబ్బందిని సర్దుబాటు చేస్తామని తెలిపారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలనకు రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్ అధికారులతో కూడిన మల్టీ డిసిప్లినరీ బృందాలను ఏర్పాటుచేయాలని ఆదేశించారు. క్రమబద్ధీకరణ దరఖాస్తులపై జారీచేసిన నోటీసులకు సంబంధించిన సమస్యలను నివృత్తి చేసేందుకు అన్ని జిల్లా కలెక్టరేట్‌లు, స్థానిక సంస్థల కార్యాలయాల్లో సహాయ కేంద్రాలు వెంటనే ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్మెంట్ అథారిటీ, మున్సిపాలిటీ లు మినహా మిగిలిన ప్రాంతాల దరఖాస్తులను జిల్లా కలెక్టర్లు పర్యవేక్షిస్తారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కార ప్రక్రియలో భాగస్వాములయ్యే అన్ని స్థాయిల సిబ్బంది, అధికారులకు తక్షణమే శిక్షణ చేపట్టాలని అన్నారు. ఎల్ఆర్ఎస్ విధివిధానాలను విడుదల చేసిన నేపథ్యంలో అమలుకు అవసరమైన కార్యాచరణను వెంటనే చేపట్టాలని, జిల్లా కలెక్టర్‌లు ఈ ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. హెచ్ఎండీఏ పరిధిలో ఉన్న ఏడు జిల్లాల్లో అత్యంత విలువైన భూములు ఉన్నాయని ఈ జిల్లాల్లో లే అవుట్ల క్రమబద్ధీకరణ విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.
తమ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం రాష్ట్రంలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రణాళికాబద్ధమైన స్థిరమైన అభివృద్ధిని ప్రోత్సహిస్తుందని తెలిపారు. వారి ఆస్తులకు చట్టపరమైన గుర్తింపుతో సహా ఆమోదించిన లే అవుట్ల ద్వారా అభివృద్ధిని ప్రోత్సహిస్తుందని చెప్పారు. ఆమోదించిన లేఅవుట్ యజమానులు, ఇంటి నిర్మాణాలకు భవన నిర్మాణ అనుమతులు పొందేందుకు, బ్యాంకు రుణాలు పొందేందుకు, కొనుగోలు చేయడానికి, విక్రయించడానికి సహాయపడుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

# అమెరికా పర్యటనకు సీఎం రేవంత్

**హైదరాబాద్,నేటిధాత్రి:**
తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అమెరికా ప్రయాణం ప్రారంభం కానుంది. శనివారం రాత్రి ఆయన శంషాబాద్ విమానాశ్రయం నుంచి బయల్దేరి వెళతారు. మధ్యాహ్నానికి ఆయన అమెరికా చేరుకుంటారు. దాదాపు పదిరోజుల పాటు అమెరికా, దక్షిణ కొరియా దేశాల్లో జరిగే ఈ టూర్‌లో వివిధ పారిశ్రామికవేత్తలతో సమావేశమవుతారు సీఎం రేవంత్ రెడ్డి. ఈ టూర్‌లో సీఎం రేవంత్‌రెడ్డితోపాటు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు కూడా ఉన్నారు. వేకువజామున 4.35 గంటలకు సీఎం రేవంత్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు కలిసి అధికారుల బృందంతో అమెరికా, దక్షిణ కొరియా టూర్‌కు వెళతారు. మధ్యాహ్నం మూడు గంటలకు ఈ బృందం న్యూయార్క్ చేరుకుంటుంది. ఆరోజు విశ్రాంతి తీసుకున్న తర్వాత నాల్గో తేదీ నుంచి అధికారిక కార్యక్రమాల్లో సీఎం బృందం పాల్గొంటుంది.
నాల్గో తేదీన మొదట న్యూజెర్సీలో ఉన్న ప్రవాస తెలంగాణ ప్రజలతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అవుతారు. వీలున్నంత వరకు రాష్ట్రాభివృద్ధి కోసం ప్రయత్నాలు చేయాలని వారిని కోరనున్నారు. అనంతరే ఐదారు తేదీల్లో వాణిజ్య, వ్యాపార ప్రతినిధులతో న్యూయార్క్‌లో రేవంత్ టీం సమావేశం కానుంది. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను వివరించనుంది. ఆరో తేదీ పెప్సికో, హెచ్‌సీఏ ప్రతినిధులతో చర్చలు జరుపుతారు. న్యూయార్క్ నుంచి వాషింగ్టన్ చేరుకొని అక్కడ వరల్డ్ బ్యాంకు ప్రతినిధులతో భేటీ అవుతారు. ఏడో తేదీన డల్లస్‌లో బిజినెస్ సంస్థల ప్రతినిధులతో మరో భేటీ ఉంటుంది. అక్కడ గాంధీ స్మృతి కేంద్రాన్ని సందర్శిస్తారు. తర్వాత రోజు శాన్‌ఫ్రాన్సిస్కోలో యాపిల్ ఉత్పాదక బృందం, ట్రైనెట్ సీఈవో, ఇతర వ్యాపర సంస్థల ప్రతినిధులు, 9న గూగుల్, అమెజాన్ సంస్థ ప్రతినిధులతో సమావేశమవుతారు. ఆ రోజు
సాయంత్రం తెలంంగాణ ఎన్ఆర్ఐలతో మాట్లాడనున్నారు. అక్కడి నుంచి సీఎం నేరుగా దక్షిణకొరియా చేరుకుంటారు. సియోల్‌లో 12,13 తేదీల్లో ఎల్జీ, శామ్‌సంగ్ సహా వివిధ వ్యాపార సంస్థల అధినేతలతో భేటీ అవుతారు. తెలంగాణలో పెట్టుబడులకు అవకాశం ఉన్న పరిస్థితులు వాళ్లకు వివరించనున్నారు. అనంతరం అక్కడ నుంచి బయల్దేరి హైదరాబాద్ చేరుకుంటారు. పద్నాలుగు రోజుల పాటు ముఖ్యమంత్రి అమెరికా, దక్షిణ కొరియా దేశాల పర్యటన చేయనున్నారు. ఆగస్టు 14 వరకూ సీఎం షెడ్యూల్ కొనసాగనుంది. సీఎం వెంట సీఎస్ శాంతి కుమారి, ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబులు సైతం విదేశాలకు వెళ్లనున్నారు. ఆగస్టు 5 వ తేదీన మరో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అమెరికా వెళ్లనున్నారు. నేటి నుంచి 9 వ తేదీ వరకూ న్యూయార్క్, వాషింగ్టన్, డల్లాస్ , శాన్ ఫ్రాన్సిస్కో, నగరాల్లో పర్యటించనున్నారు. అమెరికాలో పలువురు వ్యాపార వేత్తలతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందాలు చేసుకోనుంది. 5వ తేదీన న్యూయార్క్ కాగ్నిజెంట్ సీఈఓతో భేటీ కానున్నారు. 6న పెప్సికో, హెచ్‌సీఏ ఉన్నతాధికారులతో సమావేశంతో పాటు ఐటి సంస్థలతో భేటీ కానున్నారు. 7న చార్లెస్ స్కాబ్ హెడ్, మహాత్మా గాంధీ మెమోరియల్‌ను సందర్శించనున్నారు. 8వ తేదీన కాలిఫోర్నియాలో ట్రినెట్ సీఈఓ, ఆరమ్, ఆమ్ జెన్ సంస్థల ప్రతినిధులతో భేటీ కానున్నారు. 9న గూగుల్ సినియర్ ప్రతినిధులతో సమావేశం జరిగింది. 10న అమెరికా నుంచి బయలుదేరి 11న దక్షిణ కొరియాకు సీఎం బృందం వెళ్లనుంది. 12న సియోల్‌లో యుయూ పార్మ, కొరియన్ ఫెడరేషన్ ఆఫ్ టెక్స్‌టైల్ ఇండస్ట్రీ ప్రతినిధులతో సమావేశం కానుంది. 13న హాన్ రివర్ ప్రాజెక్టుపై డిప్యూటీ మేయర్ జూ యంగ్ టాయ్‌తో భేటీ కానుంది. 14న హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణం కానున్నారు. గడిచిన సారి విదేశాల పర్యటనతో నలభై వేల కోట్ల పెట్టుబడులను రేవంత్ తీసుకొచ్చారు. ఈ పది రోజుల పాటు పారిశ్రామిక దిగ్గజాలతో 52 సమావేశాల్లో పాల్గొననున్నారు. రూ.50 వేల కోట్ల పెట్టుబడులకు సంబంధించిన ఒప్పందాలు ఉంటాయని అధికార వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఐటీ, ఫార్మా, ఇతర పరిశ్రమల రంగంలో ఇప్పటికే రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టిన పలు అంతర్జాతీయ సంస్థల ప్రధాన కార్యాలయాల్లో కంపెనీల అధిపతులతో సీఎం నేతృత్వంలోని బృందం సమావేశం కానుంది.

# తిట్టడం తప్ప రేవంత్ ఏం చేశారు

**హైదరాబాద్,నేటిధాత్రి:**
బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని తిట్టడం తప్ప ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఏం చేస్తారో చెప్పటం లేదని బీజేపీ ఎమ్మెల్యే వెంకటరమణరెడ్డి విమర్శించారు. రేవంత్ రెడ్డి నేర్చుకోవాల్సిన అంశాలు చాలా ఉన్నాయని అన్నారు. బ్లాక్ టికెట్‌లు అమ్మే వారు కూడా మంచిగా మాట్లాడుతారని.. శాసనసభలో ఎమ్మెల్యేలు అసభ్యంగా మాట్లాడటం బాధాకరమని అన్నారు. తమ ప్రభుత్వంపై చాలా అప్పులున్నాయని ముఖ్యమంత్రి, మంత్రులు అన్నారని.. లక్షన్నర కోట్లతో మూసీని ఎలా ప్రక్షాళన చేస్తారని ప్రశ్నించారు. మంత్రుల పేషీలో 20మందిని ఎందుకు నియమించు కుంటున్నారని నిలదీశారు. అసెంబ్లీలో సీఎం, మంత్రులు ఎవరికి తోచినట్లు వారు మాట్లాడుతుంటే ప్రధాన అంశాలపై స్పష్టత వస్తుందని అడిగారు. రిటైర్మెంట్ అయిన ప్రధాన బాధ్యతల్లో నియమించుకుంటే వారికి వృత్తి పట్ల ఏం భయం ఉంటుందని ప్రశ్నించారు. ప్రజా సమస్యలపై సభలో ఏం చర్చించారో ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు.
తెలంగాణ విధ్వంసం, పునర్నిర్మాణం అంటూనే కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తుందని విమర్శించారు . జీహెచ్ఎంసీ పరిధిలో వచ్చే పైసలు హైదరాబాద్‌లోనే ఖర్చు చేస్తున్నారా అని ప్రశ్నించారు. ఎన్ఆర్ఈజీఎస్ కేంద్ర నిధులతోనే సీసీ రోడ్లు నిర్మిస్తున్నారని గుర్తుచేశారు. కేంద్ర ప్రాజెక్టులు కళ్ల ముందు కనిపిస్తుంటే నిధులు ఇవ్వలేదని ఎలా అంటారని ప్రశ్నించారు. ఆయా పార్టీల ఎమ్మెల్యేలను సభలో ముఖ్యనేతలే దారిలో పెట్టాలని అన్నారు. నిరుద్యోగం, పేపర్ లీకేజీ, రోడ్ల ధ్వంసం, అమరుల చావుకు వీటన్నింటికి కేసీఆర్ ప్రభుత్వమే కారణమని చెప్పారు. మాజీ మంత్రి కేటీఆర్ ప్రజా సమస్యలపై పోరాడాలని.. ఆయన భాషను మార్చుకోవాలని హితవు పలికారు. అమరుల శవాలపై పేలాలు ఏరుకోవడం మానుకోవాలని సూచించారు. అమరవీరుల పేరుతో కాలయాపన చేయడం తప్ప తెలంగాణకు బీఆర్ఎస్ నేతలు ఏం చేశారని నిలదీశారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని.. సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు కలవరని ప్రశ్నించారు. కిషన్ రెడ్డి వద్దకు వెళ్లి కలిస్తే కిరీటం పోతోందా అని బీజేపీ ఎమ్మెల్యే వెంకటరమణరెడ్డి నిలదీశారు.

# రాహూల్.. అశోక్‌నగర్ రా

**హైదరాబాద్,నేటిధాత్రి:**
కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి విమర్శనాస్త్రాలు సంధించారు. రాహుల్ గాంధీ జీ.. ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామన్న మీ మాటలు నమ్మి తెలంగాణ యువత కాంగ్రెస్‌కు ఓటేశారు. ప్రభుత్వం ఏర్పడి ఎనిమిది నెలలైనా ఇప్పటివరకు ఇచ్చిన ఉద్యోగాలు సున్నా. ఎన్ని ఉద్యోగాలో చెప్పకుండా జాబ్‌లెస్ క్యాలెండర్ ఇచ్చారు. మరోసారి హైదరాబాద్‌లోని అశోక్ నగర్‌కు వచ్చి యువతను కలిసి మీ హామీని ఎలా నిలబెట్టుకుంటారో చెప్పండి?.. అంటూ సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా నిలదీశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా రాహుల్ గాంధీ.. అశోక్‌నగర్‌కు వచ్చి యువతతో మాట్లాడుతున్న వీడియోను షేర్ చేశారు.
కాగా, శుక్రవారం రేవంత్ రెడ్డి సర్కార్ అసెంబ్లీలో జాబ్ క్యాలెండర్‌ను ప్రకటించిన విషయం తెలిసిందే. పోస్టుల సంఖ్య లేకుండా జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు గన్‌పార్క్ వద్ద నిరసనకు దిగిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. 'తొమ్మిది నెలల కిందట ఉద్యోగాల పేరిట ఎంత డ్రామా చేసింండ్రు..కేసీఆర్ అసలు ఉద్యోగాలే ఇవ్వలేదన్నట్టు తప్పుడు ప్రచారం చేసింండ్రు. అధికారంలోకి వస్తే రెండు లక్షల ఉద్యోగాలని పత్రికల్లో ఊదరగొట్టే విధంగా అక్రమ సంపాదనతో కాంగ్రెస్ నాయకులు ప్రకటనలిచ్చింండ్రు. రాహుల్ గాంధీని అడుగుతున్న, నువ్వు ప్రామిస్ చేసిన రెండు లక్షల ఉద్యోగాలేవీ?' అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు
క్యాలెండర్‌లో తేదీలు మారుతున్నాయని, మరి ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాలు ఏవని ఎద్దేవాచేశారు. కాంగ్రెస్ వాళ్లు బయట కనబడితే నిరుద్యోగులు తన్నితరిమేసే పరిస్థితి ఉన్నదని దుయ్యబట్టారు. అందుకే నాలుగు కాగితాల మీద ఏది పడితే అది రాసుకొచ్చారని, అది జాబ్ క్యాలెండర్ అని ప్రకటించారని ఆక్షేపించారు. జాబ్ క్యాలెండర్ నిజమైతే అందులో రెండు లక్షలు కాదు రెండు ఉద్యోగాలు కూడా ఎందుకు పెట్టలేదని నిలదీశారు. దమ్ముంటే రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి అశోక్‌నగర్‌కు రావాలని, తామంతా అక్కడికి వస్తామని కేటీఆర్ వారికి సవాల్ విసిరారు.

# తెలంగాణలో 8 మంది ఐఏఎస్‌ల బదిలీ

**హైదరాబాద్,నేటిధాత్రి:**
తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పట్నుంచి చిన్నస్థాయి అధికారుల నుంచి ఉన్నతాధికారులు వరకూ భారీగా బదిలీలు జరిగిపోతున్నాయి.. దీంతో పాటు ప్రమోషన్స్ కూడా గట్టిగానే ఉన్నాయి. ఇక ఐఏఎస్, ఐపీఎస్‌ల బదిలీలు కూడా ఉన్నాయి. తాజాగా ఎనిమిది మంది ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది.

-రవాణా, ఆర్ అండ్ బీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా వికాస్‌రాజ్
-ఎస్సీ అభివృద్ధి శాఖ కమిషనర్‌గా టి.కె.శ్రీదేవి
-కమర్షియల్ టాక్స్ కమిషనర్‌గా రిజ్వీ
కి అదనపు బాధ్యతలు
-రెవెన్యూ జాయింట్ సెక్రటరీగా హరీష్
-మార్కెటింగ్ శాఖ డైరెక్టర్‌గా ఉదయ్‌కుమార్‌కు అదనపు బాధ్యతలు
-పురపాలకశాఖ ఉపకార్యదర్శిగా ప్రియాంక
-హెచ్ఏసీఏ ఎండీగా చంద్రశేఖర్‌రెడ్డి
-మార్కెట్ ఫెడ్ ఎండీగా శ్రీనివాస్‌రెడ్డి బదిలీ అయ్యారు.

కాగా.. ఇటీవలే పలు జిల్లాల్లో కలెక్టర్ల బదిలీలు జరిగిన విషయం తెలిసిందే. 20 మంది ఐఏఎస్ లను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఖమ్మం, కరీంనగర్, నారాయణపేట, సూర్యాపేట జిల్లాలతో సహా 20 జిల్లాల్లో కలెక్టర్లు బదిలీ అయ్యారు. ఆ తరువాత, లోక్ సభ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి రావడంతో బదిలీలు నిలిచిపోయాయి. అయితే ఎన్నికలు ముగియడంతో ప్రభుత్వం పాలనాపరమైన ప్రక్షాళనలో భాగంగా పెద్దఎత్తున ఐఏఎస్ అధికారులను బదిలీ చేసింది.

# ఒకే రోజు ఏకంగా 300 డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్

**సంగారెడ్డి,నేటిధాత్రి:**
జిల్లా నుంచి ఇటీవల బదిలీ అయిన ఓ సబ్ రిజిస్ట్రార్ వెళ్తూ వెళ్తూ పెద్ద ఎత్తున అక్రమాలకు తెరలేపాడు. ఒకే రోజు ఏకంగా 300 డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్ చేశాడు. ఒకే రోజు అంత పెద్ద మొత్తంలో డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్ కావడంతో అనుమానం వచ్చిన ఏసీబీ అధికారులు దర్యాప్తు చేయడంతో ఆ సబ్ రిజిస్ట్రార్ నిర్వాకం బయటపడింది. సంగారెడ్డి జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయంలో ఒకే రోజు పెద్ద మొత్తంలో డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్ కావడంతో ఏసీబీ అధికారులు తాజాగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. గురువారం నుంచి శుక్రవారం ఉదయం వరకు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో జరిగిన డాక్యుమెంట్లు, రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. తనిఖీలు చేస్తున్న క్రమంలో కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఓ అధికారి కిటికీలో నుంచి రూ.96వేల నగదును బయటకు విసిరివేయడం




కలకలం సృష్టించింది. సంగారెడ్డి జిల్లా కార్యాలయంలో పనిచేస్తున్న ఇద్దరు అధికారులను ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. అలాగే అనుమానాస్పదంగా ఉన్న 64 డాక్యుమెంట్లను ఏసీబీ అధికారులు హైదరాబాద్‌కు తరలించినట్లు తెలుస్తోంది. అయితే జిల్లాలోని ఏసీబీ అధికారులకు తెలియకుండా హైదరాబాద్ రాష్ట్ర కార్యాలయం నుంచి వచ్చిన ఏసీబీ అధికారుల బృందం ఈ తనిఖీలు నిర్వహించినట్లు సమాచారం.

# నివేదిక సిద్ధం చేయండి

**నల్లగొండ జిల్లా,నేటిధాత్రి:**
నల్లగొండ జిల్లా కేంద్రంలో అనుమతి లేకుండా నిర్మించిన బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని వెంటనే కూల్చేయాలని మున్సిపల్ కమిషనర్‌ను రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశించారు. శనివారం నల్గొండ జిల్లా కేంద్రానికి వచ్చిన మంత్రి కోమటిరెడ్డి.. మున్సిపల్ కౌన్సిల్ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం కమిషనర్, అడిషనల్ కలెక్టర్‌ను పిలిచి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని కూల్చేయాలని ఆదేశాలు జారీ చేశారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రవీంద్రకుమార్‌కు ఇవాళ వ్యక్తిగతంగా నోటీసులు అందజేసి, తాను అమెరికా వెళ్లి వచ్చే లోగా అంటే ఈ నెల 11వ తేదీలోగా పార్టీ ఆఫీసును కూల్చేయాలని కమిషనర్‌ను ఆదేశించారు. లేదంటే కమిషనర్‌పై కేసు పెట్టి ఎందుకు కూల్చడం లేదో విచారించి జైలుకు పంపించాలని అడిషనల్ కలెక్టర్‌ను ఆదేశించారు. కమిషనర్ ఈ విషయంలో స్పందించకపోతే దగ్గరుండి బీఆర్ఎస్ ఆఫీసు కూల్చే విధంగా బాధ్యత తీసుకోవాలని మున్సిపల్ ఛైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డిని మంత్రి సూచించారు.
ప్రభుత్వ భూమిని అక్రమంగా అక్రమించుకున్నారని మంత్రి ఆరోపించారు. బీఆర్ఎస్ ఆఫీసు రేకులను విప్పి పార్టీ అధ్యక్షుడి ఇంటి దగ్గర పెట్టేసి వెంటనే కూల్చేయాలని అధికారులను ఆదేశించారు. అక్కడ సమీప కాలనీలకు మంచినీటి సరఫరా నిమిత్తం 20 లక్షల సామర్థ్యం కలిగిన వాటర్ ట్యాంక్ నిర్మాణానికి నివేదిక సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అధికారులను సూచించారు. అదేవిధంగా స్త్రీ నిధి భవనం సైతం అక్కడ నిర్మించి పూర్తిస్థాయిలో ప్రభుత్వ కార్యాలయాలు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ను ఆదేశించారు.

# సహాయం చేయండి

## బండి సంజయ్‌కు తెలుగు యాత్రికుల మెసేజ్



**న్యూఢిల్లీ,నేటిధాత్రి:**
ఉత్తరాఖండ్‌లో భారీ వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నారు. కేదార్‌నాథ్ ప్రాంతంలో అయితే కుండపోతగా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో కేదార్‌నాథ్‌కు వెళ్లిన అనేక మంది యాత్రికులు వర్షాలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్న పరిస్థితి. అలాగే పలువురు తెలుగు యాత్రికులు కూడా కేదార్‌నాథ్ వద్ద వరదల్లో చిక్కుకున్నట్లు తెలుస్తోంది. క్లౌడ్ బరస్ట్, భారీ వర్షాల కారణంగా నడక మార్గం దెబ్బతిన్నది. గౌరీకుండ్ - కేదార్‌నాథ్ మధ్య 13 చోట్ల మార్గం విధ్వంసమైంది. దీంతో పలువురు యాత్రికులు ఎక్కడికక్కడ చిక్కుకుపోయారు.
బండి సంజయ్‌కు మెసేజ్ కాగా.. కేదార్‌నాథ్ స్వర్గ రోహిణి కాటేజిలో పలువురు తెలుగు యాత్రికులు సహాయం కోరుతూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కు మెసేజ్ చేశారు. ఆహారం, నీరు దొరక్క ఇబ్బందులు పడుతున్నామని తమకు సహాయం అందించాల్సిందిగా కేంద్రమంత్రిని తెలుగు యాత్రికులు కోరారు. వెంటనే స్పందించిన బండి సంజయ్.. ఉత్తరాఖండ్ అధికార యంత్రాంగంతో మాట్లాడారు. వారిని సురక్షితంగా బయటకి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు.

# ఉద్యమాన్ని దెబ్బతీసే కుట్రలు జరిగాయి



**న్యూఢిల్లీ,నేటిధాత్రి:**
మాజీ సీజేఐ ఎన్వీ రమణతో ఎమ్మార్పీఎస్ చీఫ్ మందకృష్ణ మాదిగ శనివారం భేటీ అయ్యారు. ఎన్వీ రమణ సీజేఐగా ఉన్నప్పుడు సుప్రీంలో ఎస్సీ వర్గీకరణ కేసు విచారణ జరిగింది. పంజాబ్ ప్రభుత్వం దాఖలు చేసిన కేసును విచారణకు అనుమతించి సీజేఐగా ఐదుగురు సభ్యుల ధర్మాసనానికి ఎన్వీ రమణ పంపించారు. ఎస్సీ వర్గీకరణ కేసును సుప్రీంకోర్టులో అనుమతించినందుకు మాజీ సీజేఐను కలిసి మందకృష్ణ మాదిగ కృతజ్ఞతలు తెలిపారు. ఎస్సీ వర్గీకరణ కోసం ఉద్యమించిన మంద కృష్ణ మాదిగ బృందాన్ని ఈ సందర్భంగా మాజీ సీజేఐ ఎన్వీ రమణ అభినందించారు.

### సుప్రీం కీలక తీర్పు..

కాగా... ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల వర్గీకరణపై ఆగస్టు 1న సుప్రీం కోర్టు కీలక తీర్పును వెలువరించింది. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల ఉప వర్గీకరణను రాష్ట్రాలు చేయొచ్చని తెలిపింది. విద్యాసంస్థల్లో ప్రవేశాలు, ప్రభుత్వ ఉద్యోగాల్లో ఎస్సీ, ఎస్టీలకు కేటాయించిన రిజర్వేషన్లను ఉప వర్గీకరణ చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉంటుందని ఉన్నతన్యాయస్థానం స్పష్టంచేసింది. 2004లో ఐదుగురు సభ్యులు ఇచ్చిన తీర్పును ఈ సందర్భంగా రాజ్యాంగ ధర్మాసనం కొట్టివేసింది. 6:1తో సీజేఐ జస్టిస్ డి.వై. చంద్రచూడ్ నేతృత్వంలోని ఏడుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం తీర్పును వెలువరించారు.

### తీర్పుపై మందకృష్ణ ఏమన్నారంటే..

సుప్రీం తీర్పుపై స్పందించిన మందకృష్ణ మాదిగ ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ భావోద్వేగానికి గురయ్యారు. గతంలో చంద్రబాబు నాయుడు సీఎంగా ఉన్నప్పుడు చేసిన ఎస్సీ వర్గీకరణపై ఇప్పుడు సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో ఇప్పుడు అది ఏపీలో అమలు అవుతుందన్నారు. చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ అమలు జరుగుతుందన్న నమ్మకం తమకు ఉందని తెలిపారు. నాటి సందర్భంలో సీఎంగా ఎస్సీ వర్గీకరణను చంద్రబాబు నాయుడు అమలు చేశారని గుర్తుచేశారు.
సుప్రీంకోర్టు న్యాయం వైపు తీర్పు చెప్పిందని.. ధర్మమే గెలిచిందన్నారు. అధర్మం తాత్కాలికంగా గెలిచినా ఎప్పటికైనా ధర్మమే గెలుస్తుందని ఆనాడు కన్నీళ్లతో ఇక్కడి నుంచి వెళ్లిపోయామని అన్నారు. ఈ విజయం కోసం 30 ఏళ్లు తపనతో కూడిన పోరాటం చేసామన్నారు. ఈ 30 ఏళ్ల పోరాటంలో అమరులయిన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి బిడ్డలకు ఈ విజయం అంకితం చేస్తున్నామన్నారు. ఉద్యమాన్ని దెబ్బతీసే కుట్రలు జరిగాయని.. కొంతమంది వెన్నుపోటు పొడిచారన్నారు. సమాజం యావత్తు మాదిగల వైపు నిలబడిందన్నారు. ఎన్నో రాజకీయ పార్టీలు, వ్యక్తులు తమ వైపు నిలబడ్డారన్నారు. న్యాయాన్ని, ధర్మాన్ని బతికించడం కోసం తమ వైపు నిలబడ్డ అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. సమాజంలో పెద్దలు, మీడియాకు కృతజ్ఞతలు తెలిపారు.
అణగారిన వర్గాల వైపు, పేద వర్గాలవైపు న్యాయం నిలబడిందన్నారు. ప్రధాన న్యాయమూర్తులతో పాటు, ఇతర న్యాయమూర్తులకు కృతజ్ఞతలు తెలిపారు. తమకు అండగా నిలబడ్డ ప్రధాని మోడీ, అమిత్ షా, భుజాన వేసుకుని తమవైపు ఉన్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిలకు ధన్యవాదాలు చెప్పారు. సుప్రీంకోర్టు తాజా తీర్పును తెలుగు రాష్ట్రాల్లో విద్యా, ఉద్యోగ నియామకాల్లో అమలు చేయాలన్నారు. ప్రభుత్వాల దగ్గర ఎస్సీ, ఎస్టీ జనాభా లెక్కలు ఉన్నాయి కాబట్టి ప్రస్తుతం ఉన్న ఉద్యోగ నియామకాల్లో కూడా అమలు చెయ్యాలని కోరారు. వర్గీకరణకు సంబంధించిన జీవోలు వచ్చిన తర్వాతే ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వాలని... ఉద్యోగ నోటిఫికేషన్లు సరిచేసుకోవాల్సిన అవసరం ఉందని.. రీ-నోటిఫికేషన్లు ఇవ్వాలని మందకృష్ణ మాదిగ కోరారు.

Printed, Published & owned by Katta Raghavender Rao, Printed at S.V. Offset Printers, H.No. 7-1-133/3, Opp.New Bus Stand, Laxmipuram,Hanamkonda, Warangal Urban-506001. Telangana State. & Published from, H.No 7-1-133/3. Opp New Bus Stand, Laxmipuram, Hanamkonda, Warangal Urban-506001. Telangana State.
Editor : Katta Raghavender Rao, RNI No. AP TEL 2005/15537. E-mail : netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999